RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8919586239

కరీంనగర్ | సంపుటి : 17 | సంచిక : 35 | ఎడిటర్ : బి. వెంకటేశం | బుధవారం, మే. 21, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-

## మధ్యప్రదేశ్ మంత్రి విజయ్ షాపై వేటు..!



న్యూఢిల్లీ,మే 20:కర్నల్ సోఫియా ఖురేషీ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మధ్యప్రదేశ్ మంత్రి విజయ్ షాకు వేటు తప్పేలా లేదు. ఆయన్ని ఇంకా పదవి నుంచి ఎందుకు తొలగించట్లేదని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. అయితే, ఈ వ్యవహారంలో మే 28న ప్రభుత్వం నిర్ణయం తీసుకోవచ్చని తెలుస్తోంది. మంత్రిపై నమోదైన ఎఫ్ఐఆర్ దర్యాప్తునకు ముగ్గురు సభ్యులతో ఏర్పాటైన సిట్ ఆ రోజే నివేదిక ఇవ్వనుంది. దాన్ని బట్టే చర్యలు ఉండొచ్చని సంబంధిత వర్గాలు తెలిపాయి.ఆపరేషన్ సిందూర్ పై బ్రీఫింగ్ చేసిన సైనికాధికారిణి కర్నల్ సోఫియా ఖురేషీపై మధ్యప్రదేశ్ గిరిజన సంక్షేమశాఖ మంత్రి విజయ్ షా చేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారితీశాయి. ఆమెను విజయ్ షా 'ఉగ్రవాదుల సోదరి'గా పేర్కొనడంపై దుమారం రేగింది.

## పెంచిన హైదరాబాద్ మెట్రో చార్జీల సవరణ...

**హైదరాబాద్, మే,20, తెలంగాణ పత్రిక:** హైదరాబాద్ మెట్రోలో వెళ్లేవారికి బిగ్ రిలీఫ్ దక్కింది. హైదరాబాద్ మెట్రో ఛార్జీల విషయంలో దిగొచ్చిన ఎల్ అండ్ టి.. పెంచిన మెట్రో చార్జీలను సవరించింది. ఇటీవల పెంచిన హైదరాబాద్ మెట్రో చార్జీలను 10% తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది మెట్రో సంస్థ. ఇక ఈ తగ్గిన చార్జీలు మే 24వ తేదీ నుండి అమలులోకి రానున్నట్లు ప్రకటించిన మెట్రో రైలు సంస్థ.. ఉత్తర్వులు జారీ చేసింది.దీంతో హైదరాబాద్ మెట్రోలో వెళ్లేవారికి బిగ్ రిలీఫ్ దక్కింది. ఇక అంతకు ముందు హైదరాబాద్ మెట్రో చార్జీలు పెంచారు.

## కాళేశ్వరం కమిషన్.. దూకుడు..!

### విచారణలో మరింత వేగం
### కెసిఆర్ తదితరులకు నోటీసులు
### జూన్ 5న విచారణకు రావాలిన ఆదేశం
### 6న హరీష్ రావు, 9న ఈటెలల హాజరుకు నోటీస్లు

హైదరాబాద్, మే,20, తెలంగాణ పత్రిక: కాళేశ్వరం కమిషన్ దూకుడు పెంచింది. ఇంతకాలం అధికారులను విచారించిన కమిషన్...ఇప్పుడు ఇందులో కీలకంగా ఉన్ననేతలను విచారణకు పిలుస్తోంది. ఈ క్రమంలో భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్కు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నోటీసులు ఇచ్చింది. ఆయనతో పాటు-మాజీ మంత్రి హరీశ్రావు, భాజపా ఎంపీ ఈటల రాజేందర్కూ జారీ చేసింది. 15 రోజుల్లో కమిషన్ ఎదుట హాజరుకావాలని పేర్కొంది. కాళేశ్వరం ఎత్తిపోతలలో భాగంగా నిర్మించిన బ్యారేజీలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. కేసీఆర్ సీఎంగా ఉన్న సమయంలో హరీశ్ రావు నీటిపారుదల శాఖ మంత్రి, ఈటల రాజేందర్ ఆర్థిక మంత్రిగా పనిచేశారు. ఈ నేపథ్యంలో వారిద్దరికీ కమిషన్ నోటీసులు జారీ చేసింది. కేసీఆర్ జూన్ 5న, హరీశ్రావు జూన్ 6న, ఈటల రాజేందర్ జూన్ 9న విచారణకు హాజరుకావా లని పేర్కొంది. మేడిగడ్డ బ్యారేజీ కుంగిన నేపథ్యంలో దీంతోపాటు- అన్నారం, సుందిళ్ల బ్యారేజీలపై విచార ణ జరిపేందుకు న్యాయ విచారణ కమిషన్ను రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సంగతి తెలిసిందే. సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో 202మార్చిలో ఏర్పా-టైన ఈ కమిషన్.. నిర్మాణం, నిర్వహణ, డిజైన్, క్వాలి టీ-కంట్రోల్, అండ్ ఎకౌంట్స్, నీటిపారుదల, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధు లు.. ఇలా అందరినీ విచారించింది. ఎప్పటికప్పుడు అవసరానికి తగ్గట్లుగా ప్రభుత్వం 7 సార్లు కమిషన్ గడువును పొడిగించింది. గత నెలాఖరులో ఒక నెల మాత్రమే గడువు పొడిగించింది.



దీనిప్రకారం ఈ నెలాఖరుకు కమిషన్ గడువు పూర్తికావాలి. ఈ నెల21న లేదా 22న జస్టిస్ పీసీ ఘోష్ తుది నివేదికను ప్రభుత్వానికి అందజేస్తారనే ప్రచారం జరిగింది. అయితే విచారణలో.. సీనియర్ ఇంజినీర్లు, అధికారుల్లో ఎక్కువమంది గత ముఖ్యమంత్రి సమక్షంలో నిర్ణయాలు జరిగాయని, ఆయన ఆదేశాల మేరకే పలు నిర్ణయాలను అమలుచేశామని చెప్పిన నేపథ్యంలో.. వీటిపై కేసీఆర్,హరీశ్రావు, ఈ టల రాజేందర్ల అభిప్రాయాలను కూడా తెలుసుకోవాలనే నిర్ణయంతో కమిషన్ ఉన్నట్లు సమాచారం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కాళేశ్వరం నిర్మాణం వ్యవహారం లో నిజాన్ని నిగ్గు తేల్చాల్సిందిగా జస్టిస్ పీసీఘోష్ అధ్యక్షతన కమిషన్ను ఏర్పాటు- చేసింది. దాదాపు ఏడాదిన్నరగా కమిషన్ విచారణ కొనసాగుతోంది. కమిషన్ విచారణ గడువు ఈ నెలాఖరితో ముగియనుంది. అయితే కమిషన్ గడువును ప్రభుత్వం మరో రెండు నెలలపాటు అంటే జూలై 31వరకు పొడిగిచింది. కమిషన్ విచారణలో భాగంగా బ్యారేజీ నిర్మాణంలో పనిచేసిన ఏఈలు, డీఈలు, ఎస్ఈలతో పాటు- రాష్ట్ర స్థాయి అధికారులందరినీ కమిషన్ విచారించింది. వారి నుంచి అఫిడవిట్లరూపంలోవాంగ్మూలాన్ని స్వీకరించి..వాటిని క్రాస్ ఎగ్జామిన్ చేయడంతో పాటు- బహిరంగంగా విచారించింది. ప్రాజెక్టులను నిర్మించిన కంపెనీల ప్ర తిధులను కూడా విచారించింది. అలాగే ప్రాజెక్ట్ డిజైన్లు చేసిన కంపెనీప్రతినిధులనుకూడా కమిషన్ విచారణ చేసింది. ఈ ఏడాది పాటు- సుదీర్ఘంగా జరిపిన ఈ విచారణలో దాదాపఅందరూ కూడా కేసీఆర్ పేరేచెప్పినట్లు తెలుస్తోంది. బ్యారేజీకి సంబంధించిన స్థలాల ఎంపికను ఎవరు చేశారని ప్రశ్నించగా.. ప్రధానంగా అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పేరునే ప్రస్తావించినట్లు- సమాచారం. స్థలాలఎంపిక,బ్యారేజీలకు సంబంధించి కీలక నిర్ణయాలు, చెల్లింపుల నిర్ణయాల్లో కూడా కేసీఆర్,అప్పటి ఆర్థిక మంత్రి ఈటెల రాజేందర్ ప్రమేయంతో జరిగినట్లు- ప్రాథమిక నిర్ధారణకు జస్టిస్పీసీ ఘోష్ కమిషన్ వచ్చినట్లు-తెలుస్తోంది.కాళేశ్వరం కమిషన్ విచారణ దాదాపు తుది దశకు చేరుకుంది. ఇప్పటి వరకు వచ్చిన వివరాలతో ఓనివేదికను కూడా సిద్ధం చేసింది.

## సీఎం రేవంత్ రెడ్డితో రష్యా కాన్సుల్ జనరల్ భేటీ..




**హైదరాబాద్, మే,20, తెలంగాణ పత్రిక:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో రష్యా కాన్సుల్ జనరల్ భేటీ అయ్యారు. చెన్నైలోని రష్యా కాన్సుల్ జనరల్ వలెరీ ఖుజ్కవ్ సీఎం రేవంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం జూబ్లీహిల్స్లోని ముఖ్యమంత్రి నివాసంలో జరిగిన ఈ సమావేశంలో హైదరాబాద్ ప్రాంతీయ పాస్పోర్టు అధికారి జొన్నలగడ్డ స్నేహజ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రష్యా కాన్సుల్ జనరల్కు శాలువ కప్పి సత్కరించారు. అనంతరం కీలక అంశాలపై వారు చర్చించినట్లు తెలుస్తోంది.

## విరిగిపడిన కొండచరియలు..

**న్యూఢిల్లీ,మే20:** ఉత్తరాఖండ్రాష్ట్రంలోని పిథోర్గఢ్ జిల్లాలోమంగళవారం భారీగా కొండ చరియలు విరిగిపడ్డాయి. ఈ ఘటన కైలాస్ మానస సరోవరం యాత్ర ప్రధాన మార్గంలో చోటుచేసుకోవటంతో వందలాది మంది యాత్రికులు అక్కడ చిక్కుకుపోయారు. కొండచరియలు ఒక్కసారిగా విరిగిపడటంతో భారీ శబ్దం వచ్చినట్లు స్థానికులు తెలిపారు. సమాచారం అందుకున్న అధికారులు, పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. అయితే పర్వత ప్రాంతం కావడంతో సహాయం అందించడంలో సాంకేతికంగా కొన్ని అవాంతరాలు ఎదురవు తున్నట్లు తెలుస్తోంది.

## హిందూ-ముస్లిం రాజకీయాలే.. అన్ని సమస్యలకు మూల కారణం: కెజ్రీవాల్



**న్యూఢిల్లీ,మే 20:** గత 75 సంవత్సరాలుగా ప్రధాన పొలిటికల్ పార్టీలు ఆచరిస్తున్న హిందూ-ముస్లిం రాజకీయాలే దేశంలోని అన్ని సమస్యలకు మూల కారణమని ఢిల్లీ మాజీ సిఎం, ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. మంగళవారం పార్టీ విద్యార్థి విభాగం- అసోసియేషన్ ఆఫ్ స్టూడెంట్స్ ఫర్ ఆల్టర్నేటివ్ పాలిటిక్స్ ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడుతూ.. "మన దేశం చాలా సమస్యలతో సతమతమవుతోంది. ప్రజలకు ఆహారం, విద్య అందుబాటులో లేదు. ఇలా ఎందుకు జరుగు తోంది?.. ఎందుకంటే బిజెపి,కాంగ్రెస్, ఇతర పార్టీలు గత 75 సంవత్స రాలుగా రాజకీయాల్లో మాత్రమే మునిగిపోయాయి" అని విమర్శించారు. "ఈ పార్టీలు మన పాఠశాల పిల్లలకు హిందూ-ముస్లిం గురించి మాత్రమే బోధిస్తున్నాయి. మన దేశంలో సమస్యలకు ఇదే మూల కారణం" అని ఆయన అన్నారు.

## పాక్ లైవ్ షెల్.. ధ్వంసం చేసిన ఇండియన్ ఆర్మీ

**శ్రీనగర్,మే20:** జమ్మూ కాశ్మీర్ సరిహద్దు గ్రామంలో పాక్ ప్రయోగించిన ఓ లైవ్ షెల్ బయటపడింది. స్థానికుల భద్రతను దృష్టిలో ఉంచుకోని దాన్ని విజయవంతంగా ఇండియన్ ఆర్మీ నిర్వీర్యం చేసింది. ఆపరేషన్ సిందూర్లో మిషన్తో ఇటీవల పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకగా భారత సైన్యం పాకిస్తాన్, పీవోకేలోని ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసిన విషయం తెలిసిందే. దీంతో పాకిస్తాన్ తన వక్రబుద్ధిని ప్రదర్శిస్తూ భారత సరిహద్దు గ్రామాల్లో ప్రజలు, ఆర్మీపై దాడులకు పాల్పడింది. ముఖ్యంగా జమ్మూ కాశ్మీర్ సరిహద్దు ప్రాంతాల్లో డ్రోన్స్, బాంబ్ షెల్స్ ప్రయోగించింది.వాటిని భారత సైన్యం సమర్ధవంతంగా తిప్పికొట్టింది. ఉద్రిక్తతల నేపథ్యంలో అధికారులు సరిహద్దు గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. తాజాగా కాల్పుల విరమణ నేపథ్యంలో ప్రజలు తిరిగి గ్రామాలకు చేరుకున్నారు. ఈ క్రమంలోనే పాకిస్తాన్ ప్రయోగించిన ఓ లైవ్ షెల్ పూంచ్లో రోడ్డు పక్కన ఉండటాన్ని మంగళవారం స్థానికులు గుర్తించారు.ఈ విషయాన్ని వెంటనే ఇండియన్ ఆర్మీ, లోకల్ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే రంగంలోకి దిగిన భద్రతా బలగాలు షెల్ను పేల్చేశాయి. దీంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు. కాగా, ఇటీవల సంఘర్షణల మధ్య జమ్మూ కాశ్మీర్లోని సరిహద్దు ప్రాంతాలు పాకిస్తాన్ భారీ షెల్లింగ్ దాడులకు పాల్పడింది.



## పెద్దల చట్టం ధరణి,పేదల చట్టం భూ భారతి

### - మంత్రి పొంగులేటి



**హైదరాబాద్,మే 20, తెలంగాణ పత్రిక:** గత ప్రభుత్వం అమలు చేసిన ధరణి పెద్దల చట్టంగా పని చేసిందని.. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక భూ భారతీ ద్వారా పేదల చట్టం తెచ్చి దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద పైలట్ ప్రాజెక్టులో భాగంగా భూ భారతి చట్టం- 2025పై నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు మంత్రి పొంగులేటి రాష్ట్ర ఐటి పరిశ్రమలు శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ గత ప్రభుత్వ పెద్దలు స్వార్థ పూరితంగా నాలుగు గోడల మధ్య ఎవరి అభిప్రాయాలు తెలుసుకోకుండా ధరణి చట్టం తయారు చేశారన్నారు. ప్రజా ప్రభుత్వం దేశంలోనే 18 రాష్ట్రాల్లోనే 20 చట్టాలను క్షుణ్ణంగా పరిశీలించి వేల మంది ప్రజల అభిప్రాయాలు తెలుసుకొని వారి కోరిక మేరకు భూ భారతి చట్టం తయారు చేశామన్నారు. రాష్ట్రంలోనే ప్రతి రైతుకు భరోసా భద్రత కల్పించాలని ఎన్నో రాత్రులు శ్రమించి, మేధావులతో చర్చించి, ఒక్క రోజు ఆలస్యం జరిగిన పేదలకు మంచి జరగాలనే తపనతో భూ భారతి చట్టాన్ని తయారు చేశామని తెలిపారు. భవిష్యత్తులోఏ రాష్ట్రంలో రెవెన్యూ చట్టం తయారు చేయాలన్న ఆదర్శంగా ఉండేలా భూ భారతి చట్టం ప్రజా ప్రభుత్వం తయారు చేసిందని, దేశానికి ఆదర్శంగా భూ భారతి చట్టం నిలుస్తుందన్నారు గత ప్రభుత్వం ధరణి చట్టం తెచ్చి మూడేళు గడిచినా రూల్స్ తీసుకుని రాలేదని, తమ ప్రభుత్వం భూ భారతి చట్టం రూల్స్ ప్రవేశపెట్టిందని, ఈ నిబంధనల ప్రకారం సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం అవుతాయన్నారు. పెండింగ్ ఉన్న సాధా బైనామా చట్టం సమస్యలకు భూ భారతి ద్వారా పరిష్కారం లభిస్తుందన్నారు. గత ప్రభుత్వం సాదా బైనమా దరఖాస్తులు స్వీకరించినప్పటికే ధరణి చట్టంలో సాదా బైనమా గురించి అసలు పెట్టలేదన్నారు. గత ప్రభుత్వం రెవెన్యూ వ్యవస్థను, వీఆర్ఏ, వీఆర్ఓ వ్యవస్థను పూర్తిగా కుప్పకూల్చారని, ప్రజా ప్రభుత్వంలో గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని జూన్ 2 నాటికి నియమిస్తామని తెలిపారు. భూ సరిహద్దులతోపాటు- భూమి కొలతలు పూర్తిగా ఉండేలా రిజిస్ట్రేషన్ వ్యవస్థలో మార్పులు తీసుకొని వచ్చామన్నారు.

## ఓల్డ్ సిటీలో మరో భారీ అగ్ని ప్రమాదం...



హైదరాబాద్, మే,20, తెలంగాణ పత్రిక: హైదరాబాద్ లోని గుల్జార్ హౌస్ లో జరిగిన భారీ అగ్నిప్రమాద విషాదం మరవక ముందే.. మరోసారి ఓల్డ్ సిటీలో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. పాతబస్తీలోని ఛత్రినాక పరిధిలోని బోయగూడలో ఓ భవనంలో రెండవ అంతస్తులో అగ్ని ప్రమాదం జరిగింది. దట్టమైన పొగలు, మంటలు వేగంగా వ్యాపించడంతో అప్రమత్తం అయిన భవనంలోని కుటుంబాలు వెంటనే బయటకు వచ్చేశాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడికి చేరుకొని మంటలు ఆర్పే ప్రయత్నం చేస్తున్నారు. అగ్నిప్రమాదం జరిగిన ఫ్లోర్ లో చెప్పుల గోదాం నిర్వహిస్తున్నట్టు పోలీసులు తెలియజేశారు. అదే విధంగా ఎవరికైనా గాయాలు అయ్యాయా.. ఆస్తినష్టానికి సంబంధించిన వివరాలు తెలియాల్సి ఉంది. కాగా మే 18న చార్మినార్ సమీపంలోని గుల్జార్ హౌస్ లో ఏసీ పేలి మంటలు అంటుకున్న ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన 17 మంది మరణించడం తీవ్ర విషాదాన్ని నింపింది.

## మూడేళ్లలో ఎస్ఎల్బీసీ పనుల పూర్తి

### - మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**నల్గొండ, మే,20, తెలంగాణ పత్రిక:** రానున్నమూడేళ్లలో ఎస్ఎల్బీసీ సొరంగం పనులు పూర్తి చేసిన జిల్లాను సస్యశ్యామలం చేస్తామని ఆర్అండ్బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, కనగల్ మండలం, జి .ఎడవెల్లి గ్రామ చెరువు కు సుమారు కోటి రూపాయల వ్యయంతో చేపట్టనున్న మరమ్మతు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా రైతాంగం ప్రతి నీటి చుక్కను సద్వినియోగం చేసుకునే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రాజెక్టులు, రిజర్వాయర్లను పూర్తి చేసేందుకు ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు. ఇందులో భాగంగా జి .యడవల్లి చెరువు తూము ,ఇతర పనుల మరమ్మతుకు గాను కోటి రూపాయలను డి ఎంఎఫ్ టి ద్వారా మంజూరు చేయడమే కాకుండా, బుధవారం నుండి పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.నాలుగువేల కోట్ల రూపాయల వ్యయంతో ఎస్ఎల్ బీసీ సొరంగం పనులు చేపట్టడం జరిగింద,అయితే అటువైపునుండి సొరంగం కూలిపోవడం వల్ల పనులు ఆగిపోయినప్పటికీ తిరిగి పనులను ప్రారం భించి మూడు ఏళ్లలో ఎస్ఎల్బీసీని పూర్తి చేస్తామని చెప్పారు.ఎడవల్లి గ్రామంలో 4కోట్ల రూపాయల వ్యయంతో 80 మందికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు. దీనితొపాటు, 5కోట్ల రూపాయలతో బీటి రోడ్లు, 30 లక్షల తో డ్రైనేజీ మంజూరు చేశామని తెలిపారు. ఎడవల్లి చెరువు మరమ్మతు పనులను నాణ్యతగా చేపట్టాలని, నిర్దేశించిన సమయంలో పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. కనగల్ ఆస్పత్రిలో గ్లూకోమా కంటి పరీక్షలకు అధునాతన యంత్రం ఏర్పాటు చేశామని తెలిపారు.జిల్లా ఆస్పత్రి మాదిరిగా కనగల్ ఆసుపత్రిని తీర్చిదిద్దడం జరిగిందని వెల్లడించా రు. కనగల్ మండల మహిళా సమాఖ్య సభ్యులకు అయిటి పాములలో లాగే సోలార్ విద్యుత్ యూనిట్ను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు.



ఏవైనా సమస్యలు ఉంటే మండల ప్రజలుతన దృష్టికి తీసుకు రావాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## రాజ్నాథ్ను కలిసిన మదర్సా ఎడ్యుకేషనల్ కౌన్సిల్ ప్రెసిడెంట్

**న్యూఢిల్లీ,మే 20:** ఎడ్యుకేషనల్ కౌన్సిల్ ప్రెసిడెంట్ ముఫ్తీ షామూన్ ఖాస్మి మంగళవారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. విద్యావేత్తలు, మేధావులు, సూఫీల ప్రతినిధి బృందం కలిసింది.రక్షణ మంత్రి రాజ్నాథ్సిం గ్ను ఉత్తరాఖండ్ మదర్సా ఎడ్యుకేషనల్ కౌన్సిల్ ప్రెసిడెంట్ ముఫ్తీ షామూన్ ఖాస్మి మంగళవారం ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విద్యావేత్తలు, మేధావులు, సూఫీల ప్రతినిధి బృందం కలిసింది. ఆపరేషన్ సిందూర్ విజయవంతం చేసినందుకు రక్షణ మంత్రిని అభినందించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ నాయకత్వంలో భారత దళాలు పాకిస్తాన్ ఉగ్రవాద సంస్థలను భారీ దెబ్బకొట్టాయన్నారు. ఈ సాహసోపేతమైన చర్యతో భారతదేశ వ్యూహం, భద్రతా విధానాన్ని అంతర్జాతీయ స్థాయిలో ప్రశంసిస్తున్నారన్నారు.

## వేములవాడ నుండి ముంబాయి వెళ్ళే ఏసీ బస్సులను ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.





వేములవాడ, మే, 20, తెలంగాణ పత్రిక:ప్రజల అభీష్టం మేరకు ముంబై కి లహరి స్లీపర్ బస్సు సర్వీసు ఏర్పాటు చేసినట్లు రాష్ట్ర బీసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. మంగళవారం వేములవాడ చెరువు కట్ట గుడి ప్రాంగణం వద్ద వేములవాడ నుంచి ముంబై వరకు వెళ్లే రెండు ఏసీ బస్సులను రాష్ట్ర బీసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి పూజ చేసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. ప్రజల అభీష్టం మేరకు మే 20 నుంచి వేములవాడ నుండి ముంబై వెళ్ళేందుకు ఏసీ స్లీపర్ బస్సు లహరి సర్వీసులను ప్రారంభిస్తున్నామని అన్నారు. 2 లహరి సర్వీస్ ఏసీ బస్సులను ముంబై సర్వీస్ నిమిత్తం కేటాయించడం జరిగిందని మంత్రి తెలిపారు.ప్రతి రోజు మధ్యాహ్నం 12.30 గంటలకు వేములవాడ నుండి బయలు దేరి తెల్లారి ఉదయం 4.45 గంటలకు ముంబై కు చేరుకుంటుందని, అదే రోజు మధ్యాహ్నం ఒంటి గంటకు ముంబై నుంచి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 5 గంటలకు వేములవాడ చేరుకుంటుందని తెలిపారు. ప్రతిరోజు ముంబై నగరానికి అప్ అండ్ డౌన్ సర్వీస్ నడుస్తుందని అన్నారు. లహరి బస్సు సర్వీస్ లో 22 సీట్స్, 20 స్లిపర్ బెర్త్ లు ఉన్నాయని, ప్రతి సీటుకు చార్జింగ్ పాయింట్, ఏసి అడ్జెస్ట్ మెంట్ సౌకర్యం ఉందని, వైఫై సౌకర్యం బస్సులో కల్పించామని, సిసి కేమేరాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. వేములవాడ నుంచి ముంబైకు పెద్దలకు స్లీపర్ బెర్త్ కు 2 వేల రూపాయలు, సీటు 1500 రూపాయలకు, పిల్లలకు బెర్త్ 1600, సీట్ 1230 రూపాయలకు టికెట్ ఉంటుందని , పట్టణ వాసులు ఈ సర్వీసు ను వినియోగించుకోవాలని మంత్రి కోరారు. ముంబై లో ఉన్న తెలంగాణ బిడ్డల ప్రయాణంకి ఇబ్బంది కలగవద్దని అక్కడి ప్రయాణికుల విజ్ఞప్తి మేరకు బస్సు ప్రారంభం చేసుకున్నామనీ,ఈ బస్సు నిర్ణయాన్ని ముఖ్యమంత్రి గారు ప్రశంసించారనీ రాబోయే కాలంలో జిల్లా కేంద్రం నుండి హైదరాబాద్ కి ప్రతి పుణ్యక్షేత్రం నుండి బస్సులు వేసే ప్రయత్నాలు కొనసాగుతున్నాయనీ మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజా పాలన ప్రభుత్వం లో మహిళలకు మహా లక్ష్మి పథకం కింద ఉచిత ప్రయాణం తో పాటు ఈపథకం విజయవంతం కావడానికి కష్టపడుతున్న ఆర్టీసీ డ్రైవర్ లు ,కండక్టర్ కు ,సిబ్బంది సంక్షేమానికి కట్టుబడుతూనే సంస్థ అభివృద్ధి దిశగా పని చేస్తున్నామని,ఆర్టీసీ లో కొత్త నియామకాలు ,కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. బస్సు ప్రారంభించిన అనంతరం ఆలయ ప్రాంగణం నుండి వేములవాడ తిప్పాపూర్ బస్టాండ్ వరకు అదే బస్సులో ప్రయాణించీ ముంబై వెళ్ళే ప్రయాణికులకు, పట్టణ ప్రజలకు స్థానిక ప్రజలకు ముంబై లో ఉన్న తెలుగు వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పి మహేష్ బి.గీతే, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, ప్రజా ప్రతినిధులు , ఆర్టీసీ రీజనల్ మేనేజర్లు డిపో మేనేజర్లు,ప్రజలు, ప్రయాణికులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి, రాజన్న సిరిసిల్ల చే జారీ చేయనైనది.

## పట్టణ సీఐకి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు



హుజురాబాద్ మే 20 (తెలంగాణ పత్రిక):జమ్మికుంట పట్టణానికి నూతనంగా వచ్చిన సీఐ రామకృష్ణ గౌడ్ ను బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట పట్టణ బిజెపి మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్ ఆధ్వర్యంలో బీజేపీ శ్రేణులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాకప్పి, పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సంపత్ రావు మాట్లాడుతూ.. లా అండ్ ఆర్డర్ కాపాడే విషయంలో బిజెపి కార్యకర్తలు పోలీసులకు చేదోడు వాదోడుగా ఉంటారని తెలిపారు. గతంలో పనిచేసిన అధికారుల కంటే కూడా ఇప్పుడు వచ్చిన సిఐ రామకృష్ణ గౌడ్ ప్రజల సమస్యలు పరిష్కరించటంలో ముందుంటారని, జమ్మికుంటకు మంచి పేరు తీసుకువచ్చే విధంగా పనిచేస్తాడనే ఆశాబావం వ్యక్తం చేశారు. సీఐ ని కలిసిన వారిలో ఎర్రబెల్లి, సంపత్ రావు,జీడి మల్లేష్ ,కోరే రవీందర్, పల్లపు రవి, దొంతుల రాజకుమార్, అప్పం మధు యాదవ్, కొమ్ము అశోక్, మేక సుధాకర్ రెడ్డి, ఇటిక్యాల స్వరూప, తోడి రవిచంద్ర రెడ్డి, ఎద్దుల పురం పత్తి జనార్దన్ రెడ్డి, అశోక్, రావుల శ్రీనివాస్, గిరవేణి విజేందర్, ఠాగూర్ రాకేష్, మోడె%శీ% రాజు, బల్సుకురి రాజేష్, కొండ్లె నాగేష్, బూరుగుపల్లి రామ్, గర్రెపల్లి నిరుపా రాణి, ఉడుగుల మహేందర్, అప్పల రవీందర్, ముకుందం సుధాకర్, శ్రీవర్తి అఖిల, పోలు వెంకటేష్, మంచాల రాంబాబు, మురికి మహేష్, ఎర్ర వెంకటేష్, పోడేటి అనిల్, సిరియాల విజయ్,తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ పంట సాగుపై అవగాహన సదస్సు

### - మొదటి గెలలను కోసి, కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే





నిర్మల్ జిల్లా లోకేశ్వరం మే 20 (తెలంగాణ పత్రిక): మండలంలోని పంచగుడి గ్రామంలో మంగళవారం ప్రీ యూనిక్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ (ఉద్యాన మరియు పట్టు పరిశ్రమ శాఖ -నిర్మల్ జిల్లా)వారి ఆధ్వర్యంలో పామ్ ఆయిల్ మొదటి గెలల కోత సేకరణ, రైతుల అవగాహన సదస్సు కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే రామారావు పటేల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆయిల్ ఫామ్ మొదటి గెలలను కోసి, కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగుపై రైతులు దృష్టి సారించాలని పంట సాగుకై ప్రభుత్వం అన్ని విధాలుగా సబ్సిడీలు అందిస్తుందని అన్నారు. ఆయిల్ పామ్ సాగును లాభసాటిగా చేసి కొత్త రైతులను ప్రోత్సహించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం అధికారులు ఆయిల్ ఫామ్ పంటల సాగు మరియు ప్రభుత్వ సబ్సిడీలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనందరావు పాటిల్, పీఏసిఎస్ చైర్మన్ రత్నాకర్ రావు, జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమశాఖ. బి.వి రమణ, మరియు ప్రీ యూనిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ డీజీఎం మల్లేశ్వరరావు, ఉద్యాన శాఖ అధికారి జావిద్ పాషా, బాబు మాజీ ఏఎంసీ చైర్మన్ రాజేష్ బాబు,ఆయిల్ పామ్ భైంసా ఏరియా మేనేజర్ అడేపు శేఖర్, ఆయిల్ ఫామ్ ఆఫీసర్లు మొయిన్,శ్రీనివాస్ ,సంతోష్, ప్రశాంత్, యోగేష్ మరియు మండల మాజీ ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి పరపతి, సంక్షేమ సంఘంల 33వ

# వార్షిక సర్వసభ్య సమావేశపు సభ



నర్సంపేట మే 20 (తెలంగాణ పత్రిక): నర్సంపేట పట్టణం యందు మంగళవారం జున రెడ్డి పరపతి, సంక్షేమ సంఘల కార్యాలయ వేదిక యందు అధ్యక్షులు కంది గోపాల్ రెడ్డి ఎర్ర యాకోబ్ రెడ్డి ల అధ్యక్షతన 33 వ వార్షిక సర్వసభ్య సమావేశం ఏర్పాటు లో ముఖ్య అతిథులుగా గౌరవ అధ్యక్షులు అంద్రు రాజేంద్రప్రసాద్ రెడ్డి, రెడ్డి కుల రాష్ట్ర అధ్యక్షులు గోపు జయపాల్ రెడ్డి లు పాల్గొనగా 100 మంది సభ్యులతో సంఘంలో లావాదేవీలు పొదుపులు అప్పులు సభ్యులు సరిచూసుకోగా ఆనందం వ్యక్తపరచగా అధ్యక్షులు ముఖ్య అతిథులు మాట్లాడుతూ సంఘంలో ప్రతి సభ్యులు పొదుపులో అప్పులు సకాలంలో తీసుకొని సంఘం నియమ నిబంధనలకు పాటుపడి సంఘ అభివృద్ధికి తోడ్పడుతున్న ప్రతి సభ్యులను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు రెడ్డి కుల బాంధవులు సొంత అభివృద్ధితో పాటు సమాజ సేవలో ఎంతో నిస్వార్థంగా ముందుండి పేద కుటుంబాలకు విద్యార్థులకు ఉన్నత సేవలలో ఉన్న వారిని అభినందిస్తూ సంఘ అభివృద్ధికి అభినందించారు ప్రతి రెడ్డి పేద రైతు కుటుంబానికి సంఘం నుండి వ్యవసాయ పనిముట్లు బహుకరించే విధంగా చూడాలన్నారు తదుపరి నూతన ఎన్నిక ఏర్పాటులో అధికారులు మోతే సమ్మిరెడ్డి కొమ్మడి రవీందర్ రెడ్డి లు ఎన్నికల నిర్వహించగా ఏకగ్రీవంగా ప్రశాంతంగా ఎన్నికలు ముగియగా నూతన కమిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కంది గోపాల్ రెడ్డి పరపతి సంఘం అధ్యక్షులు ఎర్ర యాకోబు రెడ్డి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు తొగరు మల్లారెడ్డి పరపతి సంఘం ఉపాధ్యక్షులు కట్కూరి జయపాల్ రెడ్డి, సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి నరసింహారెడ్డి పరపతి సంఘం ప్రధాన కార్యదర్శి బొమ్మనపల్లి కేశవరెడ్డి సహాయ కార్యదర్శిగా రేమిడి శ్రీనివాస్ రెడ్డి మోతే సంపత్ రెడ్డి కోశాధికారిగా మల్లాడి రవీందర్ రెడ్డి కుందూరు వెంకటరెడ్డి కార్యవర్గ సభ్యులుగా పల్లె శ్రీనివాస్ రెడ్డి గాయపు మాధవరెడ్డి బుర్ర మోహన్ రెడ్డి మోతే జయపాల్ రెడ్డి గోగుల ప్రతాపరెడ్డి గురుజాల తిరుపతిరెడ్డి రాయుడు కరుణాకర్ రెడ్డి బత్తుల శ్రీనివాస్ రెడ్డి,కార్యాలయ మేనేజర్ జంగం తిరుపతి రెడ్డి లు పాల్గొన్నారు

## ఇందిర సౌర గిరి జల వికాసం"

# పథకం అమలు కు పకడ్బందీ చర్యలు

### - గిరిజన రైతుల ఆర్థిక అభివృద్ధికి ఇందిర సౌర గిరి జల వికాసం చాల ఉపయోగపడుతుంది-జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ మే 20(తెలంగాణ పత్రిక) :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన "ఇందిర సౌర గిరి జల వికాసం" పథకం అమలుకు జిల్లాలో పకడ్బందీ చర్యలు తీసుకుంటామని,జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్లో ఏటూర్ నాగారం ఐటిడిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిత్రమిశ్రా, డిఎఫ్ఓ విశాల్, సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ ఇందిర సౌర గిరి జల వికాసం పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హత కలిగిన ఆర్ఓఎఫ్ఆర్ పట్టేదారు లను మండల స్థాయి కమిటీ ద్వారా గుర్తించి భూగర్భ జల సర్వేలను నిర్వహించి, బోరు బావులు నిర్మించి, సోలార్ సిస్టం ద్వారా మోటార్స్ వినియోగంలోకి తీసుకువచ్చి డ్రిప్ ఇరిగేషన్ ద్వారా ఆర్టికల్చర్, వ్యవసాయం, సాగులోకి తీసుకువచ్చి రైతు యొక్క సమగ్ర ఆర్థిక అభివృద్ధికి దోహదపడేలా చేయడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రభుత్వ సూచనలు ప్రకారం క్షేత్రస్థాయిలో ట్రైబల్ వెల్ఫేర్, అటవీ శాఖ, గ్రౌండ్ వాటర్, హార్టికల్చర్, అగ్రికల్చర్, గ్రామీణ అభివృద్ధి, పంచాయితీ రాజ్, విద్యుత్, రెడ్కో, ఐటీడీఏ, రెవెన్యూ, సంబంధిత అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేసి పథకంలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా క్షేత్రస్థాయిలో ప్రణాళికలు రూపొందించి ముందుకు సాగాలని, అటవీ భూముల పరిరక్షణ కృషి చేస్తూ అందరూ పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించి ఆసక్తి కలిగిన ట్రైబల్ రైతులకు ఈ పథకం ఆవశ్యకతల గురించి వివరించాలన్నారు. ఐటిడిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ ప్రభుత్వ జీవో ప్రకారం ట్రైబల్ రైతులను గుర్తించి వారి అభ్యున్నతికి ఆర్థిక అభివృద్ధికి ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని మహబూబాబాద్ జిల్లా పరిధిలోని బయ్యారం, గంగారం, గార్ల, గూడూరు, కేసముద్రం, కొత్తగూడ, కురవి, మహబూబాబాద్, నెల్లికుదురు, మండలాలలో ప్రత్యేక సభల ద్వారా ఆసక్తి కలిగిన లబ్ధిదారులను గుర్తించాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, జడ్పీ సీఈవో పురుషోత్తం, డిడి ట్రైబల్ వెల్ఫేర్ దేసిరామ్, డిడి గ్రౌండ్ వాటర్ వేముల సురేష్, ఎన్పీడీసీఎల్ ఎస్ఈ నరేష్, హార్టికల్చర్ మరియాన్న, ఐటిడిఏ అధికారులు రాజ్ కుమార్, వెంకన్న, వీరభద్రం, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## జహీరాబాద్ నియోజకవర్గంలో

# సీఎం పర్యటన చరిత్రాత్మకం కావాలి

### - మంత్రి దామోదర రాజనర్సింహ- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి- జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్



జహీరాబాద్ ప్రతినిధి మే 20 (తెలంగాణ పత్రిక): జహీరాబాద్ నియోజకవర్గం లో సీఎం పర్యటన చరిత్రత్మకం కావాలి సీఎం పర్యటనతో అభివృద్ధిలో జిల్లా రూపురేఖలు మారాలి ప్రభుత్వ శాఖల సమన్వయంతో సీఎం పర్యటన విజయవంతం చేయాలి రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఈనెల 23వ తారీఖున జహీరాబాద్ లో ముఖ్యమంత్రి పర్యటనపై కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కర్ నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఎస్పీ పరితోష్ పంకజ్ అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు జిల్లా అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారుఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ ఈ నెల 23వ తారీకున సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్ నియోజకవర్గం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన తెలంగాణ రాష్ట్రంలో చారిత్రాత్మకం కావాలన్నారు సీఎం రేవంత్ రెడ్డి పర్యటనతో సంగారెడ్డి జిల్లా అభివృద్ధిలో రూపురేఖలు మారుతాయన్నారు అన్ని శాఖల అధికారుల సమన్వయంతో సీఎం పర్యటన విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు అధికారులు సీఎం పర్యటన కోసం రూట్ మ్యాప్ ప్రణాళిక సెక్యూరిటీ బందోబస్తు బారికేడ్లు ట్రాఫిక్ నియంత్రణ త్రాగునీరు హెలిప్యాడ్ హెల్త్ క్యాంప్ లు పకడ్బందీగా ఏర్పాటు చేయాలన్నారు ముఖ్యమంత్రి పర్యటనలో బసవేశ్వర విగ్రహావిష్కరణ కేంద్రీయ విద్యాలయ నూతన భవనం ప్రారంభోత్సవం మహిళా పెట్రోల్ బంకు జిల్లా అభివృద్ధికి కావలసిన కొన్ని కార్యక్రమాలను శంకుస్థాపనలు చేసి వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాల పై ఏర్పాటు చేసిన స్టాల్ లను పరిశీలించి సభ లో పాల్గొంటారని తెలిపారు జహీరాబాద్ ఎంపీ సురేష్ శేఖర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జిల్లాకు రావడం చాలా సంతోషమని జిల్లా అభివృద్ధిలో మరిన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభోత్సవం చేసుకుందామన్నారు గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం జహీరాబాద్ నియోజకవర్గానికి ఎన్నో పరిశ్రమలను తీసుకువచ్చి ప్రజలందరికీ ఉపాధి కల్పించిందని గుర్తు చేశారు నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ప్రజలకు ఇబ్బందులు లేకుండా ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాటు చేయాలని పక్కా ప్రణాళికతో సీఎం పర్యటన ఏర్పాట్లు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం

# ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

### జిల్లా ఉపాధ్యక్షులు మంచర్ల నాగేశ్వరరావు మండల కార్యదర్శి బట్ట నాగేందర్



వెంకటాపురం( తెలంగాణ పత్రిక) మే 20 : తండ్రిని కోల్పోయిన కుటుంబాన్ని పరామర్శించి దిశ దిన కర్మల నిమత్తం 8000 రూపాయలు. 50 కేజీలా బియ్యం అందజేసి మానవత్వం చాటుకున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచెర్ల నాగేశ్వరరావు వెంకటాపురం మండల జాతీయ బిసి సంక్షేమ సంగం కార్యదర్శి బట్ట నాగేందర్ అధ్యర్యంలో రోడ్డు ప్రమాదం లో ప్రాణాలు కోల్పోయిన రానిబోయి న ప్రభాకర్, 35 సంవత్సరాలు గత ఐదు రోజుల క్రితం జరిగిన ప్రమాదం లో చనిపోవడం జరిగింది. అతనికి భార్య శిరీష. కుమార్తెలు ప్రణీత శ్రీ 8.సంవత్సరాలు జస్విత శ్రీ 6 సంవత్సరాలు ఉన్నారు. ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని వీరభద్రవరం గ్రామంలో ఐదు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో రాని బోయిన ప్రభాకర్,కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేయాలని విషయం తెలుసుకొన్నా గ్రామంలోనీ జాతీయ బిసి సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపా అధ్యక్షులు మంచర్ల నాగేశ్వరరావు,బట్ట నాగేందర్ తమ వంతు సాయం కింద కుటుంబ సభ్యులకు 8000 రూపాయలు. 50 కేజీల రైస్ బ్యాగ్ అనాధనైన పిల్లలకు అండగా నిలవాలని కోరుకున్నారు. గ్రామస్తులు యూత్ సభ్యులు సోలం సుధాకర్, కొక్కురి రాజు, మంచర్ల నాగరాజు,బట్ట వెంకటేశ్వర్లు, సోలం సతీష్, బంద రాములు, పొనగంటి కృష్ణారావు, కుంట రఘుబాబు, పొనగంటి ప్రసాద్, బట్ట మోహన్ రావు, గుండారపు కృష్ణ, మంచర్ల సాంబం, కుంట సందీప్, కుంట సంపత్,ఎక్కిబోయిన సాయికిరణ్, దర్రాజు కృష్ణమూర్తి, మంచర్ల రమేష్, బట్ట పురుషోత్తం, కుంట రఘుబాబు. బండ సాంబం. బంద శ్రీకాంత్. కాసుల చారి. మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని అభినందించారు.

## హజరత్ షేర్ అలీ బాబా దర్గా అభివృద్ధికి కృషి చేస్తా దర్గా కమిటీ బాధ్యులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి హామీ



కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 20: తీగల వంతెన సమీపంలోని హజరత్ షేర్ అలీ బాబా దర్గా అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో తనకు కలిసేందుకు వచ్చిన దర్గా కమిటీ బాధ్యలకు ఈ మేరకు ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ దర్గా అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించేందుకు కృషి చేస్తానన్నారు. దర్గా నుండి కేబుల్ బ్రిడ్జి రోడ్డుకు స్ట్రీట్ లైట్లు ఏర్పాటు చేస్తానని, దర్గా ఆవరణలో మినీ హైమాస్ట్ లైట్లు మంజూరు చేయిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అంతేకాకుండా మిగతా అభివృద్ధి పనులను గుర్తించి వాటిని సైతం మంజూరు చేయించి పూర్తి చేసే విధంగా అధికారులను ఆదేశిస్తానని ఆయన చెప్పారు. అంతకు ముందు ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు పుష్పగుచ్చం అందించి, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు దర్గా కమిటీ ద్వారా ఇప్పటి వరకు చేసిన అభివృద్ధి పనుల గురించి ఎమ్మెల్యే వివరించడమే కాకుండా దర్గా అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో అజరత్ షేర్ అలీ బాబా దర్గా కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ వాజిద్ అలీ, ప్రధాన కార్యదర్శి నదీముద్దీన్, ఉపాధ్యక్షుడు ఎండి. ఇర్ఫాన్ మొహియుద్దీన్, ఆయూబ్ ఖాన్,సభ్యులు ఫహీం, మూసా తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## పెట్టుబడిదారీ వ్యవస్థకు ట్రంప్ చికిత్స!

ట్రంప్ రెండవసారి అమెరికా అధ్యక్ష పదవి చేపట్టాక, అమెరికా నాయకత్వంలో నడుస్తున్న ప్రపంచ పెట్టుబడిదారీ విధానం మొత్తంగా వ్యవస్థీకృత మార్పులకు లోనవుతోంది. దీనికి చోదకశక్తి అంతర్గతంగానే పని చేస్తోంది. గతంలో రెండవ ప్రపంచ యుద్ధానికి ముందు 'మహా మాంద్యం' ఏర్పడినప్పుడు 'న్యూ డీల్'ను ప్రకటించారు. 1970 దశకంలో ద్రవ్యోల్బణం అదుపు తప్పినప్పుడు నయా ఉదారవాద విధానాలను ప్రకటించారు. ఇప్పుడు మళ్ళీ పెట్టుబడిదారీ వ్యవస్థ మరో తీవ్ర సంక్షోభంలో చిక్కుకుంది. దానికి స్పందనగా ట్రంప్ నాయకత్వంలో ఈ మార్పులు జరుగుతున్నాయి. ఆర్థిక రంగంలో ట్రంప్ ప్రభుత్వం ప్రధానంగా ప్రవేశ పెడుతున్న మార్పులు అయిదు విధాలుగా ఉన్నాయి. వాటిలో మొదటిది: అధిక దిగుమతి సుంకాలను విధించడం. బైటకు తరలిపోయిన పరిశ్రమలను తిరిగి అమెరికాకు రప్పించడానికి, తద్వారా అక్కడ ఉత్పత్తిని, ఉపాధి అవకాశాలను పెంచడానికి ఈ సుంకాల పెంపు చేపట్టినట్టు చెప్పి సమర్థించుకుంటున్నారు. దేశ భద్రతకు సైతం ఈ విధానం అవసరం అంటూ చెప్తున్నారు. అయితే, ఈ విషయంలో లోతుగా, ముందుచూపుతో వ్యవహరిస్తున్నట్టు తోచదు. ఈ విధానం అమలు విషయంలో ఊగిసలాటలు కూడా కనిపిస్తున్నాయి. చౌకగా కార్మికుల శ్రమను కొల్లగొట్టగల దేశాలకు తరలిపోయిన సరుకుల ఉత్పత్తి పరిశ్రమలు ఏ మేరకు వెనక్కి వస్తాయన్నది ప్రశ్నార్థకమే. కెనడా, మెక్సికో దేశాలపై 25 శాతం దిగుమతి సుంకం విధించారు. తర్వాత వెనక్కి తగ్గారు. కొంత జాగు తర్వాత తిరిగి సుంకం విధించారు. చైనాపై విధించే సుంకాలను పెంచారు. కార్లు, ఇతర వాహనాలు, స్టీల్, అల్యూమినియం తదితర ఉత్పత్తుల మీద కూడా సుంకాలను ప్రకటించారు. దానికి ప్రతిస్పందనగా అమెరికాతో వాణిజ్యం నడిపే దేశాలు కూడా అమెరికా దిగుమతులపై సుంకాలను ప్రకటిస్తున్నాయి. రెండవ మార్పు: బడా పెట్టుబడిదారులు అమెరికన్ రాజ్య వ్యవస్థను స్వాధీనం చేసుకోవడం. ఇంతవరకూ సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ కమిషన్, ఫెడరల్ ట్రేడ్ కమిషన్ వంటి నియంత్రణ సంస్థలు స్వతంత్ర సంస్థలుగా ఉన్నాయి. గతంలో ఎస్ఇసి క్రిప్టో కరెన్సీ లావాదేవీలకు పగ్గాలు వేయడానికి ప్రయత్నించింది. అమెజాన్, మెటా వంటి గుత్త సోషల్ మీడియా ప్లాట్‌ఫాం సంస్థలను అదుపు చేయడానికి ఎఫ్‌టిసి ప్రయత్నించింది. ఇప్పుడు ఈ స్వతంత్ర సంస్థలను అమెరికన్ అధ్యక్షుడి శ్వేతసౌధానికి జవాబుదారీగా వ్యవహరించేలా వాటి ప్రతిపత్తిని మార్చివేశారు. బడా పెట్టుబడులు యథేచ్ఛగా దోచుకోడానికి అవకాశం కల్పించారు. ఇప్పుడు అమెరికా లోని అగ్రశ్రేణి బడా వ్యాపారవేత్తలందరూ ట్రంప్ వెనుక మోహరించి వున్నారు. ట్రంప్ కు చెందిన విధాన రూపకల్పన వేదికలలో సైతం వారు ప్రవేశించారు. వారందరిలోకీ చెప్పుకోదగ్గవాడు ఎలన్ మస్క్. ఎక్స్ అనే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌కు, టెస్లా అనే వాహన తయారీ సంస్థకు అతడు అధిపతి. ఇప్పుడు ఎలన్ మస్క్ నేతృత్వంలో ప్రభుత్వ సామర్థ్యాన్ని పెంచే ఒక శాఖను ఏర్పరిచాడు ట్రంప్. అదే డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ. దీనికి 50 బిలియన్ల డాలర్లు కేటాయించాడు. ప్రభుత్వానికి చెందిన ఏ విభాగమైనా ఈ డిఒజిఇ కి జవాబుదారీగా ఉండాలని ఆదేశించారు. మూడవ మార్పు: అమెరికాతో వాణిజ్య పరంగా, దౌత్య పరంగా సంబంధాలు నెరపే దేశాల నుండి తమకు కావలసిన వ్యూహాత్మకమైన భూభాగాలను, సహజ వనరులను, ఇతర సదుపాయాలను ట్రంప్ డిమాండ్ చేస్తున్నాడు. గ్రీన్‌లాండ్, పనామా కాలువ, గాజా భూభాగం తనకే స్వంతం అని ప్రకటించాడు. అదే సమయంలో ఆ యా మిత్ర దేశాలకు అందిస్తూ వచ్చిన ఆర్థిక, సైనిక సహాయాలకు కోత పెడుతున్నాడు. నాలుగవది: ఉక్రెయిన్‌లో గాని, గ్రీన్‌లాండ్‌లో గాని, ఇతర దేశాలలో గాని ఉన్న కీలకమైన ఖనిజాలను తమకు కేటాయించాలని బెదిరిస్తున్నాడు. తర్వాత అవసరమైతే బలప్రయోగానికి కూడా వెనుకాడేలా లేడు. ఐదవది: ప్రపంచ రాజకీయాలన్నీ అమెరికా చుట్టూ మాత్రమే తిరిగేలా చేయడానికి రష్యాతో మళ్ళీ సత్సంబంధాలను నెలకొల్పుకోడానికి ప్రయత్నిస్తున్నాడు. యూరప్ దేశాలతో సంబంధాలలో కూడా మార్పులు చేస్తున్నాడు. రష్యాతో సంబంధాలు మెరుగుపడితే ఆ దేశంలో లభించే ముడిసరుకులను అమెరికా పొందగలుగుతుంది. అమెరికాతో యూరప్ దేశాలు వ్యాపార సంబంధాలను కొనసాగిస్తాయి కాని వాటి రక్షణ బాధ్యత నుండి అమెరికా వైదొలగుతుంది. %–% ఇదీ ట్రంప్ విధానం. ట్రంప్ ఎత్తుగడల లక్ష్యం ఏమిటి? ట్రంప్‌ను పెద్ద మెజారిటీతో గెలిపించిన శ్వేత కార్మికులకు ఏదో ఒరగబోతోందన్న అభిప్రాయాన్ని కలిగించడం. అమెరికాకు మళ్ళీ పరిశ్రమలు తిరిగి వచ్చేస్తే వాటిలో తమకు ఉపాధి లభిస్తుందన్న ఆశలు వారిలో కలిగించడం. ముఖ్యంగా అత్యంత సంపన్నుల ప్రయోజనాల కన్నా ట్రంప్ తమ ప్రయోజనాలను కాపాడేందుకే అధిక ప్రాధాన్యతనిస్తున్నాడన్న భ్రమలు వారిలో కలిగించడం ఒక లక్ష్యం. బలహీనపడుతున్న అమెరికన్ ఆధిపత్యాన్ని తిరిగి బలంగా నెలకొల్పాలన్నది మరో లక్ష్యం. అయితే ఈ లక్ష్యాలు ఏమేరకు నెరవేరతాయి? 1970 దశకం తర్వాత అమలు చేసిన నయా ఉదారవాద విధానాలు ద్రవ్య పెట్టుబడిపై నియంత్రణలను ఎత్తివేశాయి. రుణాల మీద ఆధారపడిన ఆర్థిక వృద్ధి వైపు అడుగులు పడ్డాయి. ఈ క్రమంలో ప్రభుత్వం పాత్ర మారిపోయింది. అట్టడుగు తరగతుల సంక్షేమం కోసం నిలబడి, అందుకోసం సంపన్నులను నియంత్రించే విధానాలకు బదులు దానికి రివర్స్‌గా దిగువ తరగతుల నుండి సంపదను కొల్లగొట్టి సంపన్నుల వద్ద సంపద మరింతగా కేంద్రీకరించబడేలా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. అయితే ఈ విధంగా సంపదను నిరవధికంగా కేంద్రీకరించడం అనేది ఎంతోకాలం పాటు కొనసాగించడం అసాధ్యం. ఈ విషయాన్ని 2008లో బద్దలైన సంక్షోభం తేటతెల్లం చేసింది. 1960 దశకం నుండి రెండు దశాబ్దాలపాటు పెట్టుబడిదారీ విధానానికి 'స్వర్ణయుగం' నడిచింది. ఆర్థిక వృద్ధి, కనీస స్థాయిలో ద్రవ్యోల్బణం, ఎక్కువ మోతాదులో ఉపాధి కల్పన, సంక్షేమ రాజ్యం అన్నీ ఆ కాలంలో సాధ్యపడ్డాయి. కాని నయా ఉదారవాద విధానాల అమలు ఫలితంగా అవన్నీ అదృశ్యమయ్యాయి. అందుచేత పెట్టుబడిదారీ దోపిడీ విధానాలను సమర్థించుకోవడం రాజకీయంగా పాత పద్ధతులలో సాధ్యపడడం లేదు. 'అమెరికాను మళ్ళీ గొప్ప దేశంగా చేద్దాం' (మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్) అని ట్రంప్ ఇచ్చిన నినాదం అతగాడి వెనుక ఉన్న అమెరికన్ పెట్టుబడిదారుల కోసమే. అగ్రస్థానంలో నిలపాలన్నదే ఆ నినాదం లక్ష్యం. అందుకోసమే ట్రంప్, అతని సహచరులు అమెరికన్ రాజ్య వ్యవస్థను చేజిక్కించుకుని అతి కొద్దిగా ఉన్న 'సూపర్ రిచ'కి మరింత సంపదను కట్టబెట్టే పనిలో ఉన్నారు. తక్కిన ప్రపంచం నుండి వనరులను చేజిక్కించుకుని తద్వారా అతి కొద్దిమంది సూపర్ రిచ్ వద్ద సంపదలను మరింతగా కేంద్రీకరించి, ఈ క్రమంలో అమెరికాలో ఉన్న కార్మిక వర్గానికి కొంత వరకూ విదిలిస్తే సరిపోతుందన్న దృష్టితో వాళ్ళు ఉన్నారు. ఈ పరిస్థితి సామ్రాజ్యవాద దేశాల మధ్య నెలకొన్న సంబంధాలలో మార్పుకు దారితీస్తోంది. గతంలో రెండు సార్లు ప్రపంచయుద్ధాలకు దారి తీసిన విధంగా సామ్రాజ్యవాదుల మధ్య వైరుధ్యాలు ఈ సారి పరిణమించకపోవచ్చు. ఆ సామ్రాజ్యవాద దేశాలలో ఒక ఆధిపత్య దేశం తన స్వార్థం కోసం తక్కిన సామ్రాజ్యవాద మిత్రులను సైతం తొక్కిపెట్టడానికి తయారౌతోంది. అందుకోసం తన మాజీ శత్రువులతో సైతం చేతులు కలిపేందుకు సిద్ధపడుతోంది.

# మాదకద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

## యువత, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడకుండా చూడాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ తెలంగాణ పత్రిక మే 20: మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, యువత, విద్యార్థులు మత్తుపదార్థాల బారిన పడకుండా చూడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో పని చేస్తూ కరీంనగర్ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని అన్నారు. డ్రగ్స్ మూలాలను పెకిలించి వేయాలని పేర్కొన్నారు. కళాశాలలు, వివిధ వసతి గృహాలను సందర్శించాలని, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి పెడదోవ పట్టకుండా చూడాలని ఆదేశించారు. విద్యార్థులు డ్రగ్స్ బారిన పడిన పడకుండా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులపై కూడా ఉందన్నారు. మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను బలోపేతం చేయాలని తెలిపారు. రానున్న రోజుల్లో మాధకద్రవ్యాల నియంత్రణకు మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. డ్రగ్స్ నిర్ధారణ కిట్లను తెప్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ అధికారులు మాదకద్రవ్యాల నిర్మూలనకు తీసుకున్న చర్యలను గురించి వివరించారు. 252 డ్రగ్స్ అవగాహన కార్యక్రమాల ద్వారా 20 వేల 912 మందికి అవగాహన కల్పించామని అన్నారు. 2022 నుండి ఇప్పటివరకు 122 కేసులు నమోదు చేశామని, 115 మందిని బైండోవర్ చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేశ్వరరావు, ఏసిపి మాధవి, డి.డబ్ల్యు.ఓ సరస్వతి, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, సిఐలు రాము, బాబా, పుల్లయ్య పాల్గొన్నారు.

# డెంగ్యూ ప్రబలకుండా ముందస్తు అవగాహన సదస్సు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 20 :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ముందస్తుగా డెంగ్యూ నియంత్రణ తీసుకోవాల్సిన చర్యలపై అవగా హన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి మాట్లాడుతూ రాబోయే వాన కాలంలో డెంగ్యూ రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడానికి సన్నదం కావాలని అన్నారు ప్రతి గ్రామపంచాయతీ వార్డులలో నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి వాటి నియంత్రణ చర్యలు తీసుకోవాలని సూచించారు జ్వరాలు వచ్చాక ఇబ్బంది పడే కన్నా ముందుగా నియంత్రణ చర్యలు చేపట్టాలని తెలిపారు ఇళ్లలో ఉన్న నీటి నిలవలను గుర్తించి మాఫింగ్ చేయాలని అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని ప్రతి మంగళవారం మంగళ శుక్రవారం డ్రైడే కార్యక్రమం చేపట్టాలని పేర్కొన్నారు. అధికారులు తమ పరిధిలోని వార్డుల్లో ప్రజలకు ఆరోగ్యం పరిశుభ్రత దోమల నివారణకు తీసుకోవలసిన చర్యలపై వార్డు సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించాలని పేర్కొన్నారు ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్య స్థితిగతులు తెలుసుకొని వైద్య సేవ అందించాలని రక్త నమోనాల సేకరించి పరీక్ష నిమిత్తం పంపించాలని అన్నారు . డ్రై డే కార్యక్రమం కింద విలువ ఉన్న నీరు తొలగించాలని ఇంటిలో నీరు నిలువ ఉంచుకోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి వేణుగోపాల్ రెడ్డి ఎంపీడీవో రాజేందర్ ఎంపీ ఓ రాజేశ్వర్ గౌడ్ సిహెచ్ఓ రమేష్ వివిధ గ్రామాల పంచాయతీ సెక్రెటరీ లు ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# వనపర్తి జిల్లా కేంద్రంలో ఒక్కే దేశంలో ఒక్కే ఎన్నిక పై సమావేశం

## - ముఖ్యఅతిథిగా కొంపల్లి మాధవిలత,బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ



వనపర్తి జిల్లా ప్రతినిధి మే 20 తెలంగాణ పత్రిక: వనపర్తి బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ ఆధ్వర్యంలో లక్ష్మి కృష్ణ గార్డెన్ బంకెట్ హాలులో జిల్లా స్థాయి వన్ నేషన్ వన్ ఎలక్షన్ సమావేశం నిర్వహించడం జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన హైదరాబాద్ పార్లమెంట్ కాంటెస్ట్ ఎంపీ కొంపల్లి మాధవి లత మాట్లాడుతూ 29 రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలలో పార్లమెంటు శాసనసభ స్థానిక ఎన్నికలు విడివిడిగా నిర్వహించడం వల్ల అత్యధిక కాలం ఎన్నికల కోడ్ అమలులో ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలుకు తీవ్ర విఘాతం ఏర్పడుతుందని ఏటా లక్షలాది కోట్ల ప్రజాధనం వృధా ఖర్చవుతుందని ఈ ఆటంకాలను అధిగమించడానికి ప్రధానమంత్రి నరేంద్రమోడీ వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఒకే దేశంలో ఒకే ఎన్నిక చట్టం తీసుకొచ్చాడని తెలియజేశారు. స్వాతంత్రం వచ్చిన తొలినాళ్లలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో జమిలి ఎన్నికలు జరిగాయని అదే ఎన్నికలను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమలు చేస్తానంటే కాంగ్రెస్ పార్టీ అడ్డు పడుతుందని దేశం అభివృద్ధిలో పయనించడం కాంగ్రెస్ కు ఏమాత్రం ఇష్టం లేదని దేశంలో ప్రతి ఓటరుకు ఎలక్షన్ కమిషన్ 1475 రూపాయలు ఖర్చు పెడుతున్నారని పార్లమెంటు ఎన్నికలకు ఆరు లక్షల కోట్లు శాసనసభ ఎన్నికలకు మూడు లక్షల కోట్లు ఖర్చవుతుందని ఇవి కాకుండా శాసనమండలి జిల్లా పరిషత్ మండల పరిషత్ మున్సిపల్ సర్పంచ్ సింగిల్ విండో ఎన్నికలకు నిర్వహణకు లెక్కలేనంత వ్యయమవుతుందని దేశంలో శాసనసభ పార్లమెంటు ఎన్నికలు ఏకకాలంలో స్థానిక సంస్థల ఎన్నికలు ఏకకాలంలో నిర్వహిస్తే లక్షల కోట్ల ప్రజాధనం పేదల సంక్షేమ పథకాలకు రక్షణ వ్యవస్థలకు వినియోగించుకొని దేశాన్ని అభివృద్ధి పథంల ప్రపంచ దేశాల సరసన నిలబెట్టే అవకాశం ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. బిజెపి జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ కార్యక్రమ జిల్లా ఇన్చార్జి అహన్య రాజు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబిరెడ్డి వెంకటరెడ్డి అయ్యగారు ప్రభాకర్ రెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్ ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు బి శ్రీశైలం రామన్ గౌడ్ జ్యోతి రమణ సుమిత్రమ్మ కుమారస్వామి సీతారాములు పెద్దిరాజు మనివర్ధన్ బోయల రాము రాజశేఖర్ గౌడ్ అశ్విని రాధ రాఘువేందర్ గౌడ్ వారణాసి కల్పన ఎండి ఖలీల్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఒకరి జాబ్ కార్డు పై వేరొకరు పనులు చేయరాదు

## - డీఆర్డీఓ శ్రీనివాస్ రావు



నార్సింగి మే 20 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం 4వ విడత సామాజిక తనిఖీ ఎంపిడిఓ ఆనంద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శ్రీనివాస్ రావు ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించారు. ఈ సందర్భంగా డీఆర్డీఓ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ మండలంలోని మొత్తం 9 గ్రామ పంచాయితీలకు సంబంధించిన ఉపాధి హామీ పనులకు సంబంధించి లెక్కలు చూసామని తెలిపారు. సంవత్సర కాలానికి 3,75,47,382 రూ పనులు జరిగాయని అందులో కూలీలకు 3,37,19657 రూ కూలీలకు పొగా 4,25,728 రూ పనులకు సంబంధించిన వస్తువులకు ఖర్చు అయ్యిందని అన్నారు. తనిఖీ లో పలు విషయాలు దృష్టికి వచ్చాయని, ముఖ్యంగా కొన్ని చోట్ల జాబ్ కార్డులు డబల్ వచ్చాయని వాటిని వెంటనే తీసివేయాలని సూచించారు. ఒకరి కార్డు పై వేరొకరు పనులు చేస్తున్నారని, అలా జరగకుండా చూడాలని అన్నారు. మండలంలో దాదాపు 80 శాతం చెట్ల పరిరక్షణ జరిగిందని, రాబోయేది వర్షా కాలం కాబట్టి ఎండిన చెట్ల వద్ద కొత్త చెట్లను నాటి 100 శాతం పూర్తి చేయాలని అన్నారు. ఉపాధి హామీ రోజువారీ కూలీ 307 రూ ఉందని, మన జిల్లా లో సగటున 235 రూపాయి లే వస్తుందని, చేస్తున్న పనులను నిర్దేశించిన కొలతల ప్రకారం లోతు ,ఎత్తు, పొడువు సరిగ్గా చేస్తే కూలీ పెరుగుతుందని, కూలి కనీసం 300 రూ రాబట్టుకోవాలని అన్నారు. కొన్ని తప్పిదాల వల్ల 21,913 రూ రికవరీ, 20 వేలు జరిమానా విధించడం జరిగిందని, సిబ్బందికి షో కాజ్ నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. మరో విడత సామాజిక తనిఖీ వరకు తప్పులను సరిదిద్దు కోవాలని అన్నారు. ఈ కార్యక్రములో మండల ప్రత్యేక అధికారి దామోదర్, డీపీఓ శ్రీహరి గౌడ్, జేక్యూసీఓ అరుణ, హెచ్ఆర్ రాజేందర్ రెడ్డి, ఎస్.ఆర్.పీ తిరుపతి, అన్ని గ్రామ పంచాయితీ ల కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం...

## - పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం...



మల్యాల 20 మే (తెలంగాణ పత్రిక) :మండలంలో లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, చెక్కులను ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మంగళవారం పలు గ్రామాలకు చెందిన 38 మంది లబ్ధిదారులకు రూ" 3,804,408/- ల విలువ గల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పేద ప్రజలకు అండగా ఉంటూ ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మునీందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరిశ్రీనివాస్ గౌడ్, ముత్యం శంకర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి, దారం ఆదిరెడ్డి, వెల్మ లక్ష్మారెడ్డి, మ్యాక లక్ష్మణ్, ముత్యాల రామలింగారెడ్డి, తోట్ల చంద్రశేఖర్ శనిగారపు తిరుపతి, కంచర్ల లక్ష్మణాచారి, విరబత్తినీ ప్రసాద్, జంగిలి హన్మంతు, నక్క అనిల్, ప్రకాష్ రెడ్డి, కనకట్ల జలంధర్, నేరెళ్ళ సతీష్ రెడ్డి, బండి రవి, గుర్రం శ్రీకాంత్, దూడం రామాంజనేయులు కటకం వినయ్, మ్యాక సాయి, కోరేపు వెంకటేష్, కిషన్ రెడ్డి, కంటే అరుణ్, మర్రి లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

# మండల తహాశీల్దార్ గా హరిక్రిష్ణ




గుండాల, తెలంగాణ పత్రిక::తహాశీల్దార్ ల బదిలీలలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గుండాల మండలం నూతన తహాశీ ల్దార్ గా శివకోటి. హరిక్రిష్ణ మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇన్చార్జి తహాశీల్దారుగా ఉన్న శేషగిరిరావు బాధ్యతలను అప్పజెప్పారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ హరిక్రిష్ణ మాట్లాడుతూగతంలో చౌటుప్పల్ మండల తహాశీల్ధారుగా పనిచేసి బదిలీపై ఇక్కడికి వచ్చానని అన్నారు. మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని యధావిధిగా రెవె న్యూ సేవలు కొనసాగుతాయని తెలిపారు.

# ఉపాధ్యాయులు విద్యార్థులను ఉన్నతగా తీర్చిదిద్దాలి - ఎంఈఓ గంగాబాయి

నార్సింగి మే 20 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐదు రోజుల పాటు శిక్షణ కార్యక్రమన్ని ఎంఈఓ గంగాబాయి,నోడల్ ఆఫీసర్ రామకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎంఈఓ మాట్లాడుతూ శిక్షణ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకొని వృత్తివిద్య సామర్థ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఈ శిక్షణ కార్యక్రమంలో శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులతో లబ్ధి చేకూరుతుందని ఆశ భావం వ్యక్తం చేశారు. విద్యార్థుల వెనుకబాటుకు కారణాలను అన్వేషిస్తూ వాటిని అధిగమించడానికి ఈ శిక్షణ కార్యక్రమంలో వ్యూహాలు ఎంతగానో దోహదపడతాయి అన్నారు. ఐదు రోజులపాటు ఉపాధ్యాయులకు నిర్వహించే శిక్షణ కార్యక్రమంలో అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు వాసు,కిష్టయ్య, శ్రీనివాస్,రాజు,లావణ్య, భవాని,గీత, విజయలక్ష్మి,నవీన,సాయి పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు ప్రారంభమైన శిక్షణ కార్యక్రమం



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– మే 20. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల లో విద్యాశాఖ ఆధ్వర్యంలో, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణా కార్యక్రమం. ఈరోజు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రారంభం అయింది. ఈ సందర్భంగా ఎంఈఓ. జె. రవి కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించిందని, ఈ శిక్షణలో నేర్చుకున్న అంశాలను విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో ఉపయోగపడుతుందని, పేర్కొన్నారు. ఈ శిక్షణ హాజరు మొత్తం కూడా ఆన్లైన్లో నమోదు చేయడం జరుగుతుందని, ఉపాధ్యాయులందరూ శిక్షణలో నేర్పించే అంశాలను తరగతి గదుల్లో అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సెకండరీ గ్రేడ్ టీచర్లు, ఎమ్మార్పీలు, సిఆర్పిలు, ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని వినతి



సంగారెడ్డి మే 20 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..... సంగారెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని కోరుతూ కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ని కలిసి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మంగళవారం వినతిపత్రం సమర్పించారు. కంది విలేజ్లో సిద్దాపూర్ మైనారిటీ గురుకుల పాఠశాల భవనాల పెండింగ్ బిల్లులు చెల్లిస్తే నెల రోజుల్లో వినియోగంలోకి వస్తాయని ఎమ్మెల్యే తెలిపారు. సదాశివపేట ఎంపీపీ భవనానికి రూ. 8 లక్షల నిధులు కేటాయించాలని కోరారు. ప్రభుత్వం మారినంత మాత్రాన నిధులు కేటాయించడంలో ఆలస్యం చేయవద్దని ఆయన కలెక్టర్ ను కోరారు. ఎక్కడ కేటాయించవలసిన నిధులు అక్కడ కేటాయించి పేదలను ఆదుకోవాలని ఎమ్మెల్యేగా ఆయన తెలిపారు. అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ అదేవిధంగా నిధులు మంజూరు చేసేందుకు ప్రయత్నం చేస్తామని ఎమ్మెల్యే కుతెలిపారు.

# మరణించిన ఈఎంటి కుటుంబానికి రూ. 5 లక్షల సాయం

సంగారెడ్డి మే 20 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..... 108 అంబులెన్స్ లో ఈఎంటిగా పనిచేస్తూ ఇటీవల మరణించిన నవీన్ కుటుంబానికి 5లక్షల రూపాయలు సహాయాన్ని హెచ్ఆర్ స్టేట్ ఎడ్ కిరణ్ కిషోర్ చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు సంగారెడ్డిలో మంగళవారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణ ఎవరైనా మరణిస్తే ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీస్ సంస్థ నుంచి సహాయం అందుతుందని తెలిపారు. 108 అంబులెన్స్లో పనిచేస్తున్న ప్రతివారికి ఇన్సూరెన్స్ ఉండాలని ఆయన తెలిపారు. ఇన్సూరెన్స్ పాలసీలు ఉంటే కుటుంబానికి ఎంతో కొంత మేలు జరుగుతుందని ఆయన వివరించారు.



# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్"ని రద్దు చేయాలి

## - ఎనిమిది గంటల పని దినాన్ని కాపాడుకుందాం పెబ్బేర్ సీఐటీయూ



వనపర్తి జిల్లా మే 20 తెలంగాణ పత్రిక: పెబ్బేర్'లో సీఐటీయూ ఆధ్వర్యంలో జూన్ 9న జరుగు సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి పెబ్బేరు మండల కేంద్రంలో కేంద్రంలోని సుభాష్ చౌక్ లో నిరసన చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు మాట్లాడుతూ ఎనిమిది గంటల పని దినాన్ని కార్మికులు పోరాటం నిర్వహించి తెచ్చుకుంటే, నరేంద్ర మోడీ ప్రభుత్వం 12 గంటలు పని చేయాలని నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావడం కార్మిక లోకాన్నికి తీవ్ర అన్యాయం చేసినట్లేనని విమర్శించారు. కార్మికులకి కనీస అవసరాలని కల్పించకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి జీవితాలతో చెలగాటమాడుతున్నాయని, అంగన్వాడి, ఆశ, మున్సిపల్, గ్రామపంచాయతీ, ఆర్పీలు, ఉద్యోగ భద్రత కల్పించాలని స్వతంత్రం వచ్చి 77 ఏళ్లు గడిచిన నేటికీ పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం లేకపోవడం కనీస వేతనాలు అమలు కాకపోవడం చాలా విడ్డూరంగా ఉందని ఇది నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని అభివృద్ధికి నిదర్శనం అని అన్నారు.
అసంఘటితరంగా కార్మికులకు నేటికీ ఫుట్ బోర్డులు ఏర్పాటు చేయకపోవడం దుర్మార్గమైన చర్య అని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ఎద్దేవ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు
వెల్ఫేర్ బోర్డు ఉందని హమాలీ, ఆటో కార్మికులకు బోర్డుహాహాఏర్పాటు చేయకపోవడం సరైనది కాదని అన్నారు. వెంటనే వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని వ్యవసాయ కార్మిక కూలీలకి కేరళ రాష్ట్రంలో రోజువారి కూలీ 800 రూపాయలు ఇస్తున్న దేశంలో ఎక్కడ కూడా ఏ రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలు అమలు చేయడంలో విఫలమైనాయి. వ్యవసాయ కూలీలకి కనీస వేతనాలు అమలు చేయాలని ఉపాధి కూలీలకి 200 పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు దేవమ్మ, చెన్నమ్మ, సువర్ణ గోవిందమ్మ, అంగన్వాడి యూనియన్ నాయకులు రాజేశ్వరి, నిర్మల, అలివేల, అల్లిరాణి సీఐటీయూ నాయకులు మన్యం, మున్సిపల్ యూనియన్ నాయకులు రాజు, గంగన్న, రంజిత్ గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు హుస్సేన్, రాజేందర్, మంగమ్మ, కాశన్న, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడిపిన

# 05 గురికి జైలు శిక్ష,16 మందికి జరిమాన

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 20: నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య, ఐ.పి.యస్.,ఆదేశానుసారంగా నిజామాబాద్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో వాహనాదారులు మద్యం త్రాగి వాహనాలునడుపడం వలన 21 మందికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా తేది: 20.05.2025 నాడు నిజామాబాద్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ పరిధిలలో పలు పోలీస్ స్టేషన్ల వారిగా పట్టుబడిన వారికి సంబంధింత పోలీస్ స్టేషన్ అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించి, వారిని నేడు తేది 20మే2025 నాడు జిల్లా మార్నింగ్ కోర్టులో హజరు పర్చగా వారికి స్పెషల్ జుడిషియల్ 2వ క్లాస్ మెజిస్ట్రేటు నూర్జహన్ బేగం ఈ దిగువ విధంగా శిక్షలు విధించడం జరిగిందని ఎల్.రాజ వెంకట్ రెడ్డి
అసిస్టెంటు కమీషనర్ ఆఫ్ పోలీస్ వెల్లడించారు. 2 రోజులు జైలు శిక్ష నలుగురికి 3 రోజులు జైలు శిక్ష ఒక్కరికి శిక్షలు విధించడం జరిగిందని ,టౌన్-1 పి.యస్ పరిధిలోని బంటు చిన్న, స్వస్థలం: దుర్గా నగర్ తండా కు 2 రోజులు జైలు శిక్ష,టౌన్-5 పి.యస్ పరిధిలోని ఉల్లెంగాల సాయిలు, స్వస్థలం: నాగారం కు 2 రోజులు జైలు శిక్ష, నవీపేట్ పి.యస్ పరిధిలోని



భూమింగ్ అంకేష్, స్వస్థలం: ముల్లంగి కు 2 రోజులు జైలు శిక్ష,మాక్లూర్ పి.యస్ పరిధిలోని డబ్బాగుట్ట మలయాద్రి, స్వస్థలం: దీకంపల్లీ కు 2 రోజులు జైలు శిక్ష,ముగ్పాల్ పి.యస్ పరిధిలోని మునిపల్లి సాయిలు, స్వస్థలం: న్యాలకల్ కు 3 రోజులు జైలు శిక్ష విధించారు అని అసిస్టెంట్ కమీషనర్ తెలిపారు. ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాదు, వాహనదారులు తమ వాహనాలకు సంబంధించి పత్రాలను సక్రమముగా ఉంచుకోవలెను అని అసిస్టెంట్ కమీషనర్ తెలిపారు.

# అందరికీ మౌలిక భాష,గణిత

# సామర్థ్యాలు రావాలి : ఎంఈఓ చందా రమేష్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 20 ( తెలంగాణ పత్రిక ) ప్రాథమిక విద్య పూర్తయ్య సరికి ప్రతి ఒక్క విద్యార్థికి మౌలిక భాష, గణిత సామర్థ్యాలు తప్పకుండా రావాలని ఎంఈఓ చందా రమేష్ అన్నారు.నాణ్యమైన విద్యా సాధనకు ఉపాధ్యాయులే కీలక పాత్ర వహించాలని రాజాపేట మండల విద్యాధికారి పిలుపునిచ్చారు.మంగళవారం రాజాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల ఉపాధ్యాయులకు 5 రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. ఈ శిక్షణ కోర్సు డైరెక్టర్ గా విద్యాధికారి చందా రమేష్ హాజరై ఉపాధ్యాయులనుద్దేశించి మాట్లాడారు.ఉపాధ్యాయులే జాతి నిర్మాతలని కొనియాడారు. ప్రాథమిక విద్య పూర్తయ్యే సరికి విద్యార్థులందరు మౌలిక భాషా గణిత సామర్థ్య ములు రావాలన్నారు.అక్షరలక్ష్యం సాధనకు ప్రతి ఉపాధ్యాయు డు బాధ్యత తో భోధనభ్యసన ప్రక్రియలతో పిల్లలకు మెరుగైన విద్య అందించాలని కోరారు.ఈ శిక్షణ లో తెలుగు గణితం ఆంగ్లం తో పాటు పరిసరాల విజ్ఞానా లలో విషయవిజ్ఞాన ఆటలు పాటలతో ఉంటుం



దని అన్నారు.రాజాపేట రఘునాథపురం ప్రధానో పాధ్యాయులు రవీందర్ రెడ్డి, మనోజ్ కుమార్, ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు.రిసోర్స్ పర్సన్లు గా నమిల భరత్ కుమార్,కరుణాకర్, మహేందర్, భాస్కర్,నరేష్,సరిత, శ్రీధర్,రాజేశ్వరి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రెడ్డి పరపతి, సంక్షేమ సంఘంల

# 33వ వార్షిక సర్వసభ్య సమావేశపు సభ

నర్సంపేట మే 20 (తెలంగాణ పత్రిక): నర్సంపేట పట్టణం యందు మంగళవారం జున రెడ్డి పరపతి, సంక్షేమ సంఘల కార్యాలయ వేదిక యందు అధ్యక్షులు కంది గోపాల్ రెడ్డి ఎర్ర యాకోబ్ రెడ్డి ల అధ్యక్షతన 33 వ వార్షిక సర్వసభ్య సమావేశం ఏర్పాటు లో ముఖ్య అతిథులుగా గౌరవ అధ్యక్షులు అంద్రు రాజేంద్రప్రసాద్ రెడ్డి, రెడ్డి కుల రాష్ట్ర అధ్యక్షులు గోపు జయపాల్ రెడ్డి లు పాల్గొనగా 100 మంది సభ్యులతో సంఘంలో లావాదేవీలు పొదుపులు అప్పులు సభ్యులు సరిచూసుకోగా ఆనందం వ్యక్తపరచగా అధ్యక్షులు ముఖ్య అతిథులు మాట్లాడుతూ సంఘంలో ప్రతి సభ్యులు పొదుపులో అప్పులు సకాలంలో తీసుకొని సంఘం నియమ నిబంధనలకు పాటుపడి సంఘ అభివృద్ధికి తోడ్పడుతున్న ప్రతి సభ్యులను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు రెడ్డి కుల బాంధవులు సొంత అభివృద్ధితో పాటు సమాజ సేవలో ఎంతో నిస్వార్థంగా ముందుండి పేద కుటుంబాలకు విద్యార్థులకు ఉన్నత సేవలలో ఉన్న వారిని అభినందిస్తూ సంఘ అభివృద్ధికి అభినందించారు ప్రతి రెడ్డి పేద రైతు కుటుంబానికి సంఘం నుండి వ్యవసాయ పనిముట్లు బహుకరించే విధంగా చూడాలన్నారు తదుపరి నూతన ఎన్నిక ఏర్పాటులో అధికారులు మోతే సమ్మిరెడ్డి కొమ్మడి రవీందర్ రెడ్డి లు ఎన్నికల నిర్వహించగా ఏకగ్రీవంగా ప్రశాంతంగా ఎన్నికలు ముగియగా నూతన కమిటీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కంది గోపాల్ రెడ్డి పరపతి సంఘం



అధ్యక్షులు ఎర్ర యాకోబు రెడ్డి సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు తొగరు మల్లారెడ్డి పరపతి సంఘం ఉపాధ్యక్షులు కట్కూరి జయపాల్ రెడ్డి, సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి బొద్దిరెడ్డి నరసింహారెడ్డి పరపతి సంఘం ప్రధాన కార్యదర్శి బొమ్మనపల్లి కేశవరెడ్డి సహాయ కార్యదర్శిగా రేమిడి శ్రీనివాస్ రెడ్డి మోతే సంపత్ రెడ్డి కోశాధికారిగా మల్లాడి రవీందర్ రెడ్డి కుందూరు వెంకటరెడ్డి కార్యవర్గ సభ్యులుగా పల్లె శ్రీనివాస్ రెడ్డి గాయపు మాధవరెడ్డి బుర్ర మోహన్ రెడ్డి మోతే జయపాల్ రెడ్డి గోగుల ప్రతాపరెడ్డి గురుజాల తిరుపతిరెడ్డి రాయుడు కరుణాకర్ రెడ్డి బత్తుల శ్రీనివాస్ రెడ్డి,కార్యాలయ మేనేజర్ జంగం తిరుపతి రెడ్డి లు పాల్గొన్నారు

# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో

# నల్ల రిబ్బన్లతో కార్మిక సంఘాలు నిరసన




కల్లూరు మే 20 (తెలంగాణ పత్రిక):మండల పరిధిలోని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పలు సంఘాలు నల్ల రిబ్బన్లతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టాయి. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద ఆసుపత్రి కార్మికులు ఐకెపి కార్యాలయం వద్ద వివోఏలు ,ఎంపీడీవో కార్యాలయం వద్ద గ్రామపంచాయతీ వర్కర్లు, మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద మధ్యాహ్న భోజన కార్మికులు ,స్వీపర్లు, ఆర్డీవో కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు .ఈ సందర్భంగా జిల్లా ఎఐటియుసి ఉపాధ్యక్షులు వేము రాంబాబు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక వర్గం సంవత్సరాలు తరబడి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు కోడు లుగా విభజించి కార్పొరేట్ కంపెనీ యజమానులకు కట్టబెట్టి కార్మికుల శ్రమను దోచిపెట్టడానికి బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆ విధంగా కార్మికులపై చట్టం పేరుతో దాడి చేస్తుందని ప్రతి కార్మికునికి కార్మిక కనీస వేతన చట్టం ప్రకారం 26,000 ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మండల నాయకులు దామాల దయాకర్ రావు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ డివిజన్ నాయకులు రాజశేఖర్, మండల నాయకులు మల్లేష్, ఆసుపత్రి కార్మికులు కృష్ణ నాగమణి సరోజినీ ఐకెపి వివో ఎ ల సంఘం జిల్లా కన్వీనర్ వేము నాగమణి ,మండల జొన్నలగడ్డ కుమారి మధ్యాహ్న భోజనం కార్మికులు లతోపాటు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని నిరసన కార్యక్రమాన్ని తెలిపారు.

# జిల్లా ప్రధాన ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన

# కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్



మహబూబాబాద్ మే 20(తెలంగాణ పత్రిక):మంగళవారం జిల్లా కలెక్టర్ మహబూబాబాద్ పట్టణంలోని ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఆస్పత్రిలోని ఆరోగ్యశ్రీ బ్లాక్, యూరాలజీ బ్లాక్, జనరల్ వార్డ్, పరిసరాలను, హాస్పటల్ ఇన్ పేషెంట్, ఔట్ పేషంట్, డాక్టర్స్ సిబ్బంది హాజరు పట్టికలను పరిశీలించారు.ఆస్పత్రికి వస్తున్న పేషెంట్లకు అందిస్తున్న సేవల వివరాలు సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్ ఆర్ఎంఓ డాక్టర్ జగదీష్ లను అడిగి తెలుసుకున్నారు.ఆస్పత్రిలో వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం సేవలు అందించాలని, హాస్పిటల్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.సదరం క్యాంపుల నిర్వహణ (వైద్య పరీక్షల) కోసం ఆస్పత్రిలో అనువైన ప్రదేశంలో వారి కి సేవలు అందించడానికి యుఐడి (బ్లాక్) నిర్మాణ ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించారు.స్పెషలైజేషన్ మానసిక, కంటి, చెవి, ముక్కు, దంతాల, విభాగం తదితర వినికిడి లోపం ఉన్న వారిని పరీక్షల కోసం తగిన ఏర్పాట్లను చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆసుపత్రికి వచ్చే పేషెంట్,లకు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ద్వారా స్వచ్ఛమైన పదార్థాలను అందించాల న్నారు.ఆస్పత్రిలో పార్కింగ్, వైద్య విభాగాలు , సానిటేషన్ నిర్వహణ తదితరాంశాలపై కలెక్టర్ తగు సూచనలు చేశారు.కలెక్టర్ వెంట డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిఈ, ఏఈ, శంకర్, సంబంధిత విభాగాల సిబ్బంది ఉన్నారు.

# జాతీయ స్థాయిలో సత్తా చాటాలి

## జాతీయ పోటీలకు ఎంపికైన గీతా హర్షిణి ని అభినందించిన నాగా సీతారాములు



కొత్తగూడెం ఆర్ సి మే 20 (తెలంగాణ పత్రిక ):కొత్తగూడెం ( ) చండీఘర్ లో ఈ నెల 25 నుండి 3 రోజుల పాటు జరిగే జాతీయస్థాయి రెజ్లింగ్ ఛాంపి యన్షిప్ పోటీలకు జిల్లాకు చెందిన ఆర్ గీత హర్షిణి ఎంపికయ్యారు. ఇటీవల హైదరాబాదులో జరిగిన రాష్ట్రస్థాయి రెజ్లింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో 65 కేజీల బాలికల ఫ్రీ స్టైల్ విభాగంలో జాతీయస్థాయి క్రీడాకారులతో తలపడి అత్యంత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని గెలుపొంది జాతీయ పోటీలకు అర్హత సాధించిన గీతాహర్షిణి గతంలో కూడా పలు రాష్ట్ర, జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలలో అనేక పతకాలు బహుమతులు గెలుపొందారు. గీత హర్షిణి జాతీయస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికైన సందర్భంగా జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 3 ఇంక్లైన్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న టీపీసీసీ సభ్యులు, జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ చీఫ్ పాట్రన్ నాగ సీతారాములు గీతాహర్షిణి ని అభినందించి సాలువ తో సత్కరించారు గీత హర్షిణి కి పోటీలలో పాల్గొనందుకు కావలసిన క్రీడా సామాగ్రి, ఆర్థిక సహాయాన్ని కూడా అందజేయడం జరిగింది. జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ సభ్యుడు త్రీ ఇంక్లైన్ కాంగ్రెస్ కార్యకర్త గాంధీ కూడా తన వంతు ఆర్థిక సహాయాన్ని గీత హర్షిణి కి అందించారు ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతూ గీత హర్షిణి రాష్ట్రస్థాయి పోటీలలో సత్తా చాటినట్టుగా చండీఘర్ లోజరగబోయే జాతీయ రెజ్లింగ్ పోటీలలో తన సత్తా చాటి బంగారు పతకాన్ని గెలుపొంది జిల్లా స్థాయికి కూడా ఎంపిక కావాలని ఆయన సూచించారు. రెజ్లింగ్ లో ప్రతిభ కనపరిచే క్రీడాకారులకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ప్రతి ఒక్కరూ చదువుతోపాటు క్రీడలలో రాణించి ప్రభుత్వం కల్పిస్తున్న క్రీడా రిజర్వేషన్ ద్వారా మంచి భవిష్యత్తు ఏర్పాటు చేసుకోవాలని నాగా సీతారాములు సూచించారు. రెజ్లింగ్ సీనియర్ క్రీడాకారిని పి నిహారిక అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కోశాధికారి పి కాశీహుస్సేన్, జిల్లా ఇండియన్ స్టైల్ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బరిగెల భూపేష్. జిల్లా కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఇంద్రాల శ్రీధర్, జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జి. కృష్ణ, ఫిజికల్ డైరెక్టర్ రవి,కాంగ్రెస్ నాయకులు దొమ్మేటి.రవికాంత్ మరియు పలువు సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



## ఉగ్రవాదుల చర్యలను

# పసిగట్టడంలో కేంద్రం విఫలం

## - మతోన్మాద విధానాలతో లౌకికత్వానికి ప్రమాదం- ఎంసిపిఐ(యు)

## జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్ ఓంకార్




నర్సంపేట మే 20 (తెలంగాణ పత్రిక): దేశంలో ఉగ్రవాదుల పన్నాగాలను పసిగట్టడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం చెందిందని ఈ క్రమంలోనే పహెల్గాంలో పర్యటకులపై ఉగ్రవాదుల పైశాచిక దాడి జరిగిందని ఎంసిపిఐ(యు) జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మద్దికాయల అశోక్ ఓంకార్ అన్నారు. ఈరోజు భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)-ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సమావేశం కామ్రేడ్ షేక్ నజీర్ అధ్యక్షతన వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కామ్రేడ్ మద్ది కాయల అశోక్ ఓంకార్ మాట్లాడుతూ దేశంలో మోడీ ప్రభుత్వ విధానాల వల్ల కార్మికులు కర్షకులు ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆదాని అంబానీ లాంటి పెట్టుబడుదారులు ఎదేచ్ఛగా దేశ సంపదను అనుభవిస్తున్నారని శ్రమజీవులకు ఎలాంటి కనీస సౌకర్యాలు తగిన విధంగా అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు మరోవైపు భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసి దేశ లౌకికత్వాన్ని సమగ్రతను దెబ్బతీసేందుకు మతపరమైన విధానాలకు చర్యలు చేపట్టడం ఆందోళన కలిగిస్తున్నదని ఎస్సీ ఎస్టీ బీసీ సామాజిక తరగతులకు తీరని నష్టం జరుగుతున్నదని అలాగే దేశాన్ని రక్షించాల్సిన కీలక బాధ్యతను నిర్వర్తించాల్సిన పాలకులు అది విస్మరించి తగిన విధంగా భద్రతను ఏర్పాటు చేయకుండా, నియామకాలు చేపట్టకుండా, ఉగ్రవాదులు పర్యాటకుల ప్రాణాలు బలి కొనడానికి కారణమయ్యారని ఆరోపించారు ఏ లక్ష్యం లేకుండానే పాకిస్తాన్ పై యుద్ధం ప్రకటించి ఎంతో సాధించామని ప్రకటించుకోవడం సిగ్గుచేటు అన్నారు ఏ రకమైన మతోన్మాదం అయినా ప్రజలకు తీవ్రమైన హాని కలిగిస్తుందని అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వామపక్ష సామాజిక ప్రజా సంఘాలు రాజకీయాలకతీతంగా ప్రజలను సమీకరించి ఉద్యమాలను చేపట్టేందుకు శ్రీకారం చుట్టాలని అందులో ఎంసిపిఐ(యు) కార్యకర్తలు ముందు ఉండాలని పిలుపునిచ్చారు. సమావేశానికి ముందు ఉగ్రవాదుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన పర్యటకుల మృతికి రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపం తెలియజేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి వనం సుధాకర్ కుంభం సుకన్య వసుకుల మట్టయ్య వరికుప్పల వెంకన్న గోనె కుమారస్వామి పెద్దారపు రమేష్ ఎన్ రెడ్డి హంసారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ దుకాణాలలో సివిల్ సప్లై అధికారులు ఆకస్మిక తనిఖీలు



కల్లూరు మే 20 (తెలంగాణ పత్రిక): మండల పరిధిలోని పలు గ్రామాలలో ఉన్న 33 రేషన్ దుకాణాలలో సివిల్ సప్లై అధికారులు మూడు బృందాలుగా వెళ్లి సన్న బియ్యం లావు బియ్యం నిల్వలను పూర్తి వివరాలను రికార్డులను తనిఖీలు నిర్వహించారు. కల్లూరు, చెన్నూరు, ముచ్చారం ,పేరువంచ , చిన్న కోరుకొండి, మర్లపాడు, తాళ్లూరు వెంకటాపురం, బత్తులపల్లి, తదితర గ్రామాలలో రేషన్ దుకాణాలలో ఉన్న నిల్వలను రికార్డులను తనిఖీలు నిర్వహించి తదుపరి సమాచారాన్ని జిల్లా అధికారులకు అందించారు .ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఆదేశాల మేరకు సివిల్ సప్లై అధికారులు సత్యనారాయణ నాగలక్ష్మి వెంకటేశ్వర్లు కిరణ్ కుమార్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా హనుమాన్ చాలీసా పూజలు



కల్లూరు మే 20 (తెలంగాణ పత్రిక):మండల పరిధిలోని పలు హనుమాన్ దేవాలయాల్లో హనుమాన్ చాలీసా ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని భక్తులు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు హనుమాన్ చాలీసా ప్రత్యేక పూజా కార్యక్రమాలను పెద్ద కోరుకొండి ,చిన్న కోరుకొండి చెన్నూరు, లింగాల, బోడి మల్లె, కల్లూరు తదితర గ్రామాలలో ఉన్న దేవాలయాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో అర్చకులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని నిర్వహించారు.

## ఉపకార వేతనాల దరఖాస్తులకు ఈ నెల 31వ తేదీ ఆఖరు

సిరిసిల్ల, మే 20,(తెలంగాణ పత్రిక):రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లోహాొచదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ, మైనార్టీ విద్యార్థులు 2024-25వ విద్యా సంవత్సరమునకు ఆన్లైన్ స్కాలర్ షిప్ దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 31వ తేదీ ఆఖరు అని జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి రాజ మనోహర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని విద్యార్థిని/విద్యార్థులకు తెలియజేయాలని సూచించారు. 2024-25 వ విద్యా సంవత్సరములో కళాశాల స్థాయిలో పెండింగ్ ఆన్ లైన్ లో సంబంధిత డిస్ట్రిక్ట్ ఆఫీస్ కి ఫార్వార్డ్ చేయాలని, బ్యాంకు అకౌంట్స్కి ఆదార్ సీడింగ్ చేసుకోమని తెలియజేసి ఆదార్ సీడింగ్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకొనే విద్యార్థులు ఈ పాస్ వెబ్సైట్ ద్వారా (http: telanganaepass.cgg.gov.in) నందు ఆన్లైన్ స్కాలర్ షిప్ లకై దరఖాస్తులు చేసుకోవాలని, సదవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి రాజ మనోహర్ రావు పేర్కొన్నారు.

## వర్షాలు పడినప్పుడు విపత్తుల నుండి కాపాడుకోవాలి



కామారెడ్డి, మే 20 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) వర్షాకాలంలో ప్రకృతి వైపరీత్యాల వలన వరదలు సంభవించినపుడు వెంటనే సహాయ పునరావాస కార్యక్రమాలు నిర్వహించాలని రాజస్వ మండలాధికారిని వీణ అన్నారు. మంగళవారం కామారెడ్డి పట్టణంలోని గురు రాఘవేంద్ర కాలనీలో జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం బృందం వారిచే అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అధిక వర్షాల వలన గురు రాఘవేంద్ర కాలనీ వాసులు ఇబ్బందులకు గురైన కారణంగా ఈ సంవత్సరం కాలనీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు అవగాహన కార్యక్రమాలను స్థానిక ప్రజలకు వివరించారని తెలిపారు. వరదలు సంభవించినపుడు ఆయా ప్రజలను ముందస్తు చర్యలతో పాటు సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫైర్ అధికారి సుధాకర్, తహసీల్దార్ జనార్ధన్, మున్సిపల్ కమీషనర్ రాజేందర్ రెడ్డి, మున్సిపల్, ఫైర్, ఇరిగేషన్ సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## శంషాబాద్ లో ఎస్ జి టి,ఎల్ ఎఫ్ ఎల్ ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం

శంషాబాద్ ప్రతినిధి, మే 20, తెలంగాణ పత్రిక.. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఎస్జీటీ, ఎల్ ఎఫ్ ఎల్ ఉపాధ్యాయులకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 9:30 గంటలకు వందేమాతరం తో ప్రారంభమై శిక్షణలో తెలుగు ఆంగ్లము గణితము పరిసరాల విజ్ఞానం సబ్జెక్టులకు సంబంధించిన అంశాలపై శిక్షణ నిర్వహిస్తున్నామని తెలిపారు. 8 మంది ఆర్పీలు నాలుగు గ్రూపులుగా విభజించి శిక్షణ ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సాయంత్రం ఐదు గంటలకు జాతీయ గీతాలపనతో శిక్షణ కార్యక్రమం ముగిస్తున్నట్లు తెలియజేశారు.




## కార్మిక వ్యతిరేక విధానాలకు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన కార్మికులు

కొండపాక, మే 20,(తెలంగాణ పత్రిక):మే 20న జరగాల్సిన సార్వత్రిక వాయిదా పగడంతో మంగళవారం కొండపాక మండలంలో కార్మికుల పని ప్రదేశాలలో కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్మికులు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య మాట్లాడుతూ దేశం ఇంత తీవ్రమైన పరిస్థితిని ఎదుర్కొంటుందని ఈ సమయంలో సమ్మెకు పోవడం సరైనది కాదని కేంద్ర కార్మిక సంఘాలు ఫెడరేషన్ లు అసోసియేషన్ నిర్ణయించాయన్నారు. కేంద్ర ప్రభుత్వం 4 లేబర్ కోడ్ ల అమలును దూకుడుగా ముందుకు తీసుకెళ్తుందని విమర్శించారు. పని గంటను పెంచుతుందని కార్మిక సంఘాల హక్కులను కాల రాస్తున్నారని విమర్శించారు. ప్రజల్లో సమ్మె ప్రచారాలను కొనసాగించాలని పేర్కొన్నారు. కార్మికులు, ఉద్యోగులు తీసుకున్న ఆలోచన ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా కార్మిక, కర్షక ఉద్యోగుల గురించి ఆలోచన చేయాలి కోరారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోర్టులను రద్దుచేసి ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటుకరణను ఉపసంహరించుకోవాలన్నారు.ని త్యవసర



ధరలను తగ్గించి చౌక ధరల ద్వారా 14 రకాల నిత్యవసర వస్తువు సరఫరా చేయాలనీ కనీస వేతనాలు 26,000 స్కీం వర్కర్లకు పని భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. జూలై 9 జరిగే సమ్మె కోసం ముందస్తు సమీకరణ చేసుకోవా లని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా నాయకులు వర్మ కొమురయ్య, శ్రీనివాస్, నర్సింలు, లచ్చవ్వ, మల్లవ్వ, బాలవ్వ తదితరులు పాల్గొన్నారు.

## తాడ్వాయి నూతన తాసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన మంజుల



ఏటూరునాగారం(ములుగు) మే20 తెలంగాణ పత్రిక తాడ్వాయి ప్రతినిధి. ములుగు జిల్లా తాడ్వాయి మండలం నూతన తాసిల్దారుగా పి. మంజుల శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో వెంకటాపూర్(రామప్ప) మండలం లో తాసిల్దారుగా మూడు సంవత్సరాలు విధులు నిర్వహించి, వరంగల్ కలెక్టరేట్లో సూపర్డెంట్ గా విధులు నిర్వహించారు. అక్కడినుండి బదిలీపై తాడ్వాయి నూతన తాసిల్దారుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతన తాసిల్దార్ పి మంజుల మాట్లాడుతూ మండలంలోని రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కులం ఆదాయ ధ్రువపత్రాల అర్హులైన ప్రతి ఒక్కరికి చేరువచేసి మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానన్నారు. అనంతరం రెవిన్యూ సిబ్బందితో సమావేశమయ్యారు. అందరూ తమ విధులు పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరించాలన్నారు.

## విద్యాప్రమాణాలు మెరుగు పరుచుడంలో ప్రధానోపాధ్యాయులదే కీలక పాత్ర

### కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి ,మే 20,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :ప్రభుత్వ పాఠశాలలలో విద్యా ప్రమాణాలు మెరుగుపరచడం లో ప్రధానోపాధ్యా యులు కీలక పాత్ర వహించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐదు రోజులపాటు నిర్వహించనున్న జిల్లాస్థాయి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల కెపాసిటీ బిల్డింగ్ ట్రైనింగ్ శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ప్రధానోపాధ్యాయులు ఎప్పటికప్పుడు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుంటూ నూతన బోధనా పద్ధతులను మెరుగుపరుచుకుంటూ ఉపాధ్యాయులను దిశ నిర్దేశం చేయాలని సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో కూడిన విద్యాబోధన విద్యార్థులకు అందజేయాలని ఆయన సూచించారు. ఇప్పటికే మొదటి దశ శిక్షణ పూర్తయిందని, రెండవ దశలో 800 మందికి మారుతున్న కాలానికి అనుగుణంగా శిక్షణ అందించడం జరుగుతున్నదని తెలిపారు. ప్రతి ప్రధానోపాధ్యాయులు సకాలంలో



తల్లిదండులతో టీచర్స్ సమావేశాలు నిర్వహించాలని అన్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నాటికే పాఠ్య పుస్తకాలు, యూనిఫారం సిద్ధంగా ఉంచుకోవాలి అని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ రాజు, అకాడమిక్ మానిటరింగ్ అధికారి వేణుగోపాల్ ట్రైనింగ్ సెంటర్ ఇంచార్జి గంగా కిషన్, ఏ సీ జీ ఈ బలరాం, పరీక్షల కార్యదర్శి లింగం తదితరులు పాల్గొన్నారు.

## ట్రైనింగ్ ఎస్సై గాయపరిచిన బత్తుల మహేందర్‌ను పరామర్శించిన తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండె సుధాకర్



భీమదేవరపల్లి మండల ప్రతినిధి: మే 20 (తెలంగాణ పత్రిక) :ఈరోజు సైదాపూర్ మండలం గొల్లగూడెం గ్రామం దళిత కుటుం బానికి చెందిన బత్తుల మహేందర్ ను వారి ఇంటి వద్ద పరామర్శించి తనకు తగిలిన గాయాలను చూసి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధైర్యాన్ని కల్పించి ధైర్యం చెప్పడం జరిగింది ఇట్టి దాస్టికానికి కారకుడైనటువంటి సైదాపూర్ ట్రైనింగ్ ఎస్సై భార్గవ్ గారిని విధుల నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసినారు తనపై వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేస్తూ తను పోలీస్ ట్రైనింగ్ లోపటనే ఇంతటి దారుణానికి ఒడిగడితే ఆయనకు పూర్తిస్థాయి ఎస్సై అర్హతలు ఇస్తే ఇంకా దూకుడు ప్రవర్తన వ్యవహరిస్తాడని ఈ కార్యక్రమంతో తేలిపోయింది కాబట్టి ఆయన మునుముందు కూడా పోలీసు శాఖకు అనాహురుడిగా గుర్తించి సంబంధిత సిట్టింగ్ జడ్జిజే న్యాయ విచారణ చేపట్టి తనపై చట్టపరమైనటువంటి చర్యలు తీసుకోవాలని చెప్పేసి తెలంగాణ అంబేద్కర్ సంఘం పక్షాన డిమాండ్ చేస్తున్నాం, తను గాయపరచిన సదురు మహేందర్ కుటుంబ పోషణలో భాగంగా శీతల పానీయాలు అమ్ముకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు తనకు ఒక కొడుకు బిడ్డ చిన్న పిల్లలు తన తల్లిదండ్రులకు ఒక్కడే కుమారుడు ఎస్సీ మాదిగ వర్గానికి చెందిన మహేందర్ సదర్ ఎస్సై చితికా బాదడం వల్ల మహేందర్ కు రెండు చెవుల కర్ణభేరీలు చితికిపోయి తక్షణమే సర్జరీ చేయాలని సదరు డాక్టర్లు సూచించారు తను ప్రస్తుతం వినికిడిని కోల్పోయారు కానిస్టేబుల్ కొట్టిన గాయాలతో అయినా క్షీణించి అనారోగ్యానికి గురయ్యాడు తన కుటుంబం రోడ్డు పాలు అయింది అది చూసి తన తల్లిదండ్రులు ద్విగ్భాంతికి గురవుతున్నారు. కావున తక్షణమే ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం అదేవిధంగా తను ఆర్థికంగా ఆరోగ్యంగా నష్టపోయిన పూర్తి నష్టపరిహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో తన కుటుంబానికి కట్టించుకుంటూ సదరు ఎస్ఐపై కఠినమైన చర్యలు తీసుకొని అట్రాసిటీ కేసు నమోదు చేసి విధుల నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాం తెలంగాణ అంబేద్కర్ సంఘం పక్షాన ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ అంబేద్కర్ సంఘం సిద్ధిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి మేక రమేష్ గారు,, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా నాయకులు పొన్నాల వినోద్ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## కాళేశ్వరం పుష్కరాలకు వెళ్లే భక్తులు అన్న ప్రసాదాలను సద్వినియోగం చేసుకోవాలి

### - ఏం ఎల్ ఏ గండ్ర సత్యనారాయణ రావు

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మే,19 (తెలంగాణ పత్రిక): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతీ పుష్కరాలకు వెళ్లే భక్తులు తప్పకుండా కమలాపురం క్రాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన ఉచిత అన్న ప్రసాదాలను సద్వినియోగం చేసుకోవాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సూచించారు. గత ఆరు రోజుల నుండి వివిధ స్వచ్ఛంద సంస్థలు, దాతల సహకారంతో నిర్వహిస్తున్న ఉచిత అన్నదాన ప్రసాదాలను ఈరోజు మంగళవారం మధ్యాహ్నం భక్తులకు ఎమ్మెల్యే వడ్డించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. సోలీస్ ఐకేర్ హాస్పిటల్ హైదరాబాద్ మరియు దాతల సహకారంతో ఉచిత అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసిన అభినందనీయమన్నారు. గత ఆరు రోజుల నుండి ఉచిత అన్న ప్రసాదాలను ప్రతిరోజు సుమారు రెండు వేల మందికి అందిస్తున్నట్లు



తెలిపారు. ఈ ఉచిత అన్న ప్రసాదాలను 26వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలకు వచ్చిపోయే భక్తులు కమలాపూర్ క్రాస్ రోడ్డు దగ్గర ఆగి భోజనం చేయాలని ఏం ఎల్ ఏ సూచించారు. అనంతరం అక్కడున్న అధికారులు, భక్తులతో కలిసి ఎమ్మెల్యే భోజనం చేశారు.

## బొడ్రాయి దుర్గమ్మ పండుగ కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట మే 20 (తెలంగాణ పత్రిక):నర్సంపేట మండలం సీతారాం తండా గ్రామానికి చెందిన యువకుల ఆహ్వానం మేరకు విచ్చేసి వారికి వారి కుటుంబ సభ్యులకు బొడ్రాయి దుర్గమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి ,జిల్లా కౌన్సిల్ మెంబర్ గంగిడి మహేందర్ రెడ్డి ,దాసరి ప్రతాప్ రెడ్డి ,సుంకరి రవి ,దుగ్గొండి మండల నాయకులు బానోత్ రమేష్ ,నర్సంపేట నియోజకవర్గ బీజేవైఎం కన్వీనర్ ఆముదాల రమేష్ , బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొంకిస విష్ణువ్ , బీజేవైఎం నియోజవర్గ నాయకులు జూలూరి మనీష్ ,బీజేవైఎం జిల్లా కార్యవర్గ సభ్యులు చిలువేరు అన్వేష్ ,గ్రామ పెద్దలు ,యువకులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఉపాధ్యాయు లకు శిక్షణ తరగతులు




డోర్నకల్ మే 20 (తెలంగాణ పత్రిక)మరిపెడ మండల కేంద్రంలోని టీఎస్ ఎంఎస్ మోడల్ స్కూల్ లో ఐదు రోజుల టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రాం నిర్వహించడం జరుగుతుంది.మండల కేంద్రంలోని ఉపాధ్యాయులకు ఐదు రోజుల పాటు నైపుణ్య శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ అనీ తాదేవి మంగళవారం తెలిపారు. 20 నుంచి 24వ తేదీ వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తామన్నారు. ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయులకు శిక్షణ శిక్షణ ఉంటుందన్నారు. తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్ ద్వారా ఉపాధ్యాయుల హాజరు ఇన్ టైం అవుట్ టైం మార్క్ చేయడం ప్రీ టెస్ట్ పోస్ట్ టెస్టు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు మరియు ఆర్పీలు లింగాల మహేష్, యాదగిరి ,లింగయ్య వెంకన్న, సిఆర్పీలు జానకి రాముడు, సత్య శ్రీనివాస్, రమేష్, సృజన, నరేష్ ,ఆర్పీలు ,సిఆర్పీలు, మండలంలోని అన్ని పాఠశాల ప్రాథమిక ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల సమస్యల పై స్పందించిన కలెక్టర్ జితేష్ వి.పాటిల్



కొత్తగూడెం ఆర్ సి మే 20 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గల తెలంగాణ గురుకుల పాఠశాలను మంగళవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ పరిశీలించారు. ప్రధానంగా మంచినీటితో పాటు పలు సమస్యలను గుర్తించి వాటి పరిష్కార దిశగా సంబంధిత శాఖ అధికారులకు పలు సూచనలు చేశారు. గురుకుల చుట్టు ప్రక్కల మునగ మొక్కలతో పాటు పలు మొక్కలు నాటాలి అని ఆదేశించారు. ఇంకుడుగుంతలను పరిశీలించి పలు ఇంకుడు గుంతలు నిర్మించాలి అని సూచించారు. సోలార్ లైటింగ్ ఏర్పాటు చేసి,ప్రహరీ గోడల నిర్మాణం చేపట్టి విద్యార్థులకు భద్రత్ర పెంచాలి అని సూచించారు.పలు నిర్మాణాల కట్టాడాలు చేయాలి అని పాఠశాలల ప్రారంభ సమయానికి పనులు పూర్తి కావాలని ఐటీసీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు,వారి సిబ్బంది గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం జిల్లా కేంద్రంలో రాజ్యాంగ పరిరక్షణ సదస్సు కరపత్ర ఆవిష్కరణ

కొత్తగూడెం ఆర్ సి మే 20 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.ఈనెల 25 న ఆదివారం నాడు జాతీయ మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో.ప్రజా సంఘాలు, పలు కుల సంఘాలు, తెలంగాణ ఉద్యమకారులు కలిసి ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాచలం. పట్టణంలోని కేకే ఫంక్షన్( ఏసి )హాలులో నిర్వహించనున్న రాజ్యాంగ పరిరక్షణ సదస్సు కు ముఖ్య అతిథిగా, ముఖ్య వక్తగా విచ్చేయుచున్న గౌరవ ఎమ్మెల్సీ దాక్టర్ అద్దంకి దయాకర్ గారు విచ్చేయుచున్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎమ్మెల్సీగా ప్రమాణం.స్వీకారం చేసిన ఆయనకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించబడును. దానికి సంబంధించిన కరపత్రాలను జాతీయ మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు తోటమల్ల రమణమూర్తి ఆధ్వర్యంలో మంగళవారం నాడు కరపత్రా లను.ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జెట్టి మోహన్, మాజీ ఎంపీటీసీ కేదాం రామా, ఎన్.వి రమణ, పందగాని రాజేశ్వరరావు, జంజర్ల కృష్ణమూర్తి (జెకె) బట్టు వాసు, శ్రీనివాస్,బట్టు రాము,మెల్లం పురుషోత్తం, రామకృష్ణ,స్థానిక మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.



# గాంధీనగర్ ఆలయంలో సీనియర్ సివిల్ జడ్జ్ పూజలు

సిరిసిల్ల టౌన్ మే 20 (తెలంగాణ పత్రిక)సిరిసిల్ల గాంధీ నగర్ భక్తాంజనేయ, రుక్మిణి విఠలేశ్వర, కాలభైరవ స్వామి ఆలయంలో మంగళవారం బహుళ అష్టమి సందర్భంగా జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రెటరీ రాధిక జైస్వాల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారి గోషికొండ సత్తయ్య పంతులు జడ్జికి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక వార్డ్ మాజీ కౌన్సిలర్ గుండ్లపల్లి పూర్ణచందర్, ఆలయ కార్యదర్శి కుడిక్యాల శంకర్ జిల్లా జడ్జిని శాలువాతో సత్కరించారు. ఇందులో ఆలయ కమిటీ సభ్యులు పంతం రవి, శ్రీపతి పరశురాం, చిలకాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# కోటగిరి మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

**- ప్రిన్సిపాల్ డాక్టర్ మహమ్మద్ ముబీన్.**




కోటగిరి తెలంగాణ పత్రిక మే 20. కోటగిరి మండల కేంద్రంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల బాలుర నందు 2025 26 విద్యా సంవత్సరానికి అడ్మిషన్ల ప్రక్రియ కొనసాగుతుందని సద్వినియోగం చేసుకోవాలని మైనార్టీ, మైనార్టీయేతర వర్గాల తల్లిదండ్రులకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహమ్మద్ ముబీన్ కోరారు. కళాశాల నందు ఎంపీసీ,బైపీసీ ఇంగ్లీష్ మీడియం గ్రూపులలో అడ్మిషన్స్ పొందగలరని సూచించారు. చివరి గడువు జూన్ నెల 30వ తేదీ వరకు అడ్మిషన్ల గడువు ఉందన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు కళాశాలకు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4:30 గంటల మధ్య కలశాలను సందర్శించి అడ్మిషన్ ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహమ్మద్ ముబీన్ విద్యార్థుల తల్లిదండ్రులకు కోరారు. మరిన్ని వివరాల కొరకు ఈ కింది నంబర్లకు 9493040786, 9154365020 సంప్రదించాలని కోరారు.

# మండల సెస్,ఏ ఈ,కి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత...

**- మండల కేంద్రంలో వీధిలైట్ల వ్యవస్థను మెరుగుపరచండి.**
**- సెంట్రింగ్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయండి.**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మే,20)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో వీధిలైట్ల వ్యవస్థ పూర్తిగా అధ్వాన స్థితిలో ఉంది. పేరుకే మండల కేంద్రం సాయంత్రం వేళ పూర్తిగా మండల కేంద్రంలో రాత్రిల్లో కారు చీకట్లు కమ్ముకుంటున్నాయి. మండల కేంద్ర ప్రజలు సాయంత్రం వేళ చీకటి తో చాలా ఇబ్బందులు పడుతున్నారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు పాలించిన మండల కేంద్రంలో వీధిలైట్ల వ్యవస్థను మెరుగుపరచలేదు. మరి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం, రావాలి మార్పు రావాలని నినాదంతో అధికారంలోకి వచ్చి 15 నెలలు పూర్తికావస్తున్న కూడా మరి మండల కేంద్రంపై పాలకవర్గాలు మరియు సెస్ డైరెక్టర్,మరియు ఏ, ఏ,ఈ . దృష్టి కరించి వీధిలైట్ల వ్యవస్థను మరింత మెరుగుపరిచి మండల



కేంద్రంలో పూర్తిస్థాయిలో హైమాక్స్ లైట్లు ఏర్పాటు చేయాలని మండల కేంద్ర ప్రజల తరపున పత్రిక ముఖంగా సిపిఎం పార్టీ మండల కన్వీనర్ గురజాల శ్రీధర్ డిమాండ్ చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో స్థానికులు బొజ్జ శీను, గుంటి జలంధర్, బొజ్జ తిరుపతి, మునీందర్, బొజ్జ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వీణవంక లో ఘనంగా సాగిన హనుమాన్ శోభాయాత్ర...

వీణవంక ప్రతినిధి, మే20( తెలంగాణ పత్రిక) వీణవంక మండల కేంద్రంలో హనుమాన్ శోభాయాత్ర సోమవారం రాత్రి బిజెపి సీనియర్ నాయకులు మోటం చిన్న వెంకటేష్ ఆధ్వర్యంలో బీరన్న కుటీరం హనుమాన్ స్వాముల సహకారంతో ఘనంగా నిర్వహించారు. బీరన్న కుటీరంలో ఉన్న 35 మంది హనుమాన్ స్వాములందరూ భక్తిశ్రద్ధలతో 21 రోజుల హనుమాన్ మాల దీక్షలో ఉంటూ, నిత్యం శ్రీరామ నామాన్ని జపిస్తూ, హనుమాన్ ని ఆరాధిస్తూ, ఉదయం సాయంత్రం జపాన్ని ఆచరిస్తూ, మధ్యాహ్న సమయంలో బిక్ష స్వీకరిస్తూ, కఠిన నియమాలు పాటిస్తూ, దేవాలయాలను దర్శిస్తూ,సోమవారం సాయంత్రం హనుమాన్ చిత్రపటాన్ని అంగరంగ వైభవంగా పూల దండలతో అలంకరించి, చందనంతో తిలకం పెట్టి, కన్నె స్వాములు అలంకరణతో, గురు స్వాముల సూచనలతో, బీరన్న దేవాలయం నుండి 9 గంటలకు మొదలైన శోభాయాత్ర బస్టాండ్ మీదుగా, గ్రామ పురవీధుల గుండా వెళ్తూ, గ్రామ మహిళలు హారతులు పడుతూ, టెంకాయ కొడుతూ, భక్తులు రామున్ని స్మరిస్తూ, హనుమాన్ ను స్మరిస్తూ,నృత్యాలు చేస్తూ ఆనందంగా గడుపుతూ, వెంకటేశ్వర స్వామి, హనుమాన్ ఆలయం వరకు హనుమాన్ శోభాయాత్రను, హనుమాన్ స్వాములు, భక్తులు కన్నుల పండుగగా రాత్రి 12 గంటల వరకు సంతోషంగా జరుపుకున్నారు. ఈ శోభాయాత్రలో గురు స్వాములు ముష్క





శ్రీనివాస్, ముద్దేర శ్రీనివాస్, మల్లెత్తుల సదానందం,స్వాములు మహేష్, తిరుపతి, నరేష్, మల్లేష్, రంజిత్, పరమేశ్వర్, రాజు,రంజిత్,కన్నె స్వాములు సింహ శివ విక్రాంత్ యాదవ్,రాజు, సాత్విక్, అఖిల్, పవన్, శివకుమార్, వెంకట్, సాయి చరణ్, అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో సంగారెడ్డిలో నిరసన ర్యాలీ

సంగారెడ్డి మే 20 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి.... కేంద్ర ప్రభుత్వము 4 లేబర్ చట్టాలను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో సంగారెడ్డి లోని సుందరయ్య భవన్ నుంచి కొత్త బస్టాండ్ వరకు మంగళవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని విమర్శించారు. ప్రభుత్వాలు కార్మికులకు కర్షకులకు వ్యవసాయదారులకు అనుకూలంగా ఉండాలి గాని, పెత్తందారీ వ్యవస్థకు కాపు కాస్తున్నటువంటి ఈ యొక్క కేంద్ర ప్రభుత్వాన్ని ఏమి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి ఫ్యాక్టరీలోనూ కార్మికులకు భద్రత లేకుండా పోయిందని ఇలాంటి చట్టాలు తేవడం వల్ల ఫ్యాక్టరీలు కూడా నడిచే పరిస్థితులు ఉండవని మంచి ఆలోచనతో ఈ యొక్క నాలుగు చట్టాలను వెంటనే రద్దు చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో ఆయన డిమాండ్ చేశారు. సమయానికి పర్మనెంట్ కూడా చేయరు కొన్ని ఫ్యాక్టరీలలో సమయానికి డ్రెస్సులు ఇవ్వరు, సమయానికి షూస్ కూడా ఇవ్వరు ఇలాంటి ఫ్యాక్టరీలలో వేతనం కాంట్రాక్టు పద్ధతి చేసి 11 12000 జీతాలు ఇస్తుంటే కార్మికులు ఎలా బ్రతకగలుగుతారు అని ప్రశ్నించారు. ఇక వ్యవసాయదారుల చూసినట్టుంది ఎండభూషినా వారి ధాన్యాలు మొత్తం వర్షంలో తడిసిపోతుంటే కొన్ని నాథుడే లేడని ఆయన విమర్శించారు. వ్యవసాయదారుడు వారకాలం




కష్టపడి పండించిన పంటను వర్షంలో తడిపించుకుని కొనుక్కోమ్మంటే ప్రభుత్వం లారీలు లేవు బస్తాలు లేవు అంటూ సాకు వార్తలు చెబుతున్నాయని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వాలు మాత్రం చట్టసభల్లో మంచి ప్రకటనలు చేస్తున్నారు వికాసం అనే పేరుతో ఎవరికి ఇచ్చింది లేదు సచ్చింది లేదు కానీ నిరుద్యోగులను పచ్చి మోసం చేస్తున్నారని ఆయన డిమాండ్ చేశారు. ఏది ఏమైనా కార్మికులను మోసం చేస్తే ప్రభుత్వాలు కూలిపోతాయని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, జిల్లా అధ్యక్షుడు మల్లేశం. కార్యదర్శి సాయిలు, కార్మిక సంఘాల నాయకులు కార్మికులు కూడా పాల్గొన్నారు అని భారీ ఎత్తున ర్యాలీ జరగడం జరిగినది.

# తెలంగాణ పత్రిక ఎఫెక్ట్....

**- అటవీ శాఖ ఆధీనంలో టాటా హిటాచి**
**- అటవీ భూమిలో అక్రమ కల్టివేట్..**
**- వాహనాన్ని సీజ్ చేసిన అధికారులు..**

మఠంపల్లి, మే 20(తెలంగాణ పత్రిక)గత రెండు రోజుల క్రితం అటవీ భూముల ఆక్రమణ పై తెలంగాణ పత్రిక లో వచ్చిన కథనం ఫారెస్ట్ అధికారులు స్పందించారు. ఎట్టి కేలకు ఫారెస్ట్ భూమిని చదును చేస్తున్న వాహనాన్ని అధికారులు పట్టుకున్నారు. సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం గుర్రంపోడు ఆరిఫ్ బ్లాక్ లో ఓ వ్యక్తి టాటా హిటాచి వెహికల్ తో అటవీ భూమిని అక్రమంగా సేద్యం చేస్తున్నాడని పక్కా సమాచారంతో ఘటన స్థలానికి చేరుకున్న అటవీ శాఖ సిబ్బంది.వాహనాన్ని అదుపులోకి తీసుకున్నారు. డిఎఫ్ఓ సతీష్ కుమార్ ఆదేశాలతో వాహనాన్ని సీజ్ చేసిన హుజూర్ నగర్ రేంజర్ ఆనంద్ రెడ్డి స్థానిక ఇండస్ట్రియల్ నాగార్జున సిమెంట్ ఫ్యాక్టరీలో సీజ్ చేసిన వాహనాన్ని ఉంచినట్లు డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మహేష్




వెల్లడించారు.ఎవరైనా అటవీ భూముల ఆక్రమణలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని అటవీశాఖ అధికారులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సెక్షన్ ఆఫీసర్ గోవర్ధన్, బీట్ ఆఫీసర్స్ నరసింహ,ప్రదీప్ రెడ్డి,అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల రద్దీ



**- అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్న భక్తులు.**



వేములవాడ, మే,20, తెలంగాణ పత్రిక.వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుబంధ దేవాలయమైన బద్ది పోచమ్మ ఆలయంలో మంగళవారం భక్తులతో రద్దీ మొదలైంది. ఆనవాయితీ ప్రకారం సోమవారం తమ ఇష్ట దైవమైన శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకుని. మంగళవారం తెల్లవారుజామున స్నానాలు ఆచరించి భక్తి శ్రద్ధలతో నైవేద్యం వండి నెత్తిన బోనాలతో డప్పు చప్పుళ్ల మధ్య నృత్యాలు చేస్తూ బద్ది పోచమ్మ ఆలయానికి చేరుకున్నారు. ముందుగా పోచమ్మ అమ్మవారి కి బోనాలు సమర్పించి. అమ్మవారిని దర్శనం చేసుకుని. అమ్మవారు అందర్నీ చల్లంగా చూడు తల్లి అని భక్తులు వేడుకున్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి నిత్యకళ్యాణం

మఠంపల్లి, మే 20(తెలంగాణ పత్రిక) సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం మట్టపల్లి మహాక్షేత్రం నందు మంగళవారం శ్రీ స్వామి వారికి నిత్య కళ్యాణం దేవాలయ అర్చకులు తూమాటి శ్రీనివాసాచార్యులు , పద్మనాభా చార్యులు, లక్ష్మీనరసింహ మూర్తి వార్లచే శాస్త్రోతముగా నిర్వహించబడినది. ఇట్టి కళ్యాణం లో పాల్గొన్న దంపతులు కుక్కడపు కాంతారావు దంపతులు, నిఖిల్ రెడ్డి దంపతులు వారలు పాల్గొన్నారు.



# జువ్వడి నర్సింగారావు చొరవతో బోరుబావి మంజూరు

మల్లాపూర్ మే 20 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలం రత్నపూర్ గ్రామంలో శుక్రవారం దేవుడు వద్ద బోర్ బావిని ప్రారంభించడం జరిగింది. కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు సహకారంతో జిల్లా పరిషత్ నిధుల ద్వారా బోరుబావి వేయించడం జరిగింది. దీనిలో స్థానిక కాంగ్రెస్ నాయకులు కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి మాజీ ఎంపీపీ నల్ల రాజన్న ఎంపీటీసీ మరిపెల్లి మల్లయ్య కోటగిరి ఆనంద్ గౌడ్ నూతిపెల్లి రాజన్ బండారి రమేష్ ఎడ్ల సురేష్ కోమటి మహేందర్ రత్నాపూర్ గ్రామవాసులు పాల్గొనడం జరిగింది.



# బీరన్న దేవాలయం ముస్తాబుకై 4,500 రూపాయల ఆర్థిక సహాయం అందించిన హనుమాన్ స్వాములు..

వీణవంక ప్రతినిధి, మే20( తెలంగాణ పత్రిక) వీణవంక మండలం కేంద్రంలో అంగరంగ వైభవంగా మే21-మే 28 వరకు జరగనున్న బీరన్న ఉత్సవాల్లో భాగంగా,బీరన్నదేవాలయాలంకరణ కోసం, రంగుల నిమిత్తం 4 వేల 500ల రూపాయల ఆర్థిక సహాయాన్ని, గొల్ల, కురుమ కుల పెద్దలకు హనుమాన్ స్వాములు అందజేశారు. హనుమాన్ స్వాములు మాట్లాడుతూ.. గొల్ల, కురుమల కుల దైవమైన బీరన్న ఉత్సవాలకు మా వంతు సహాయంగా 4500 రూపాయలను అందించడం జరిగిందన్నారు. అనంతరం కుల పెద్దలు మాట్లాడుతూ.. హనుమాన్ స్వాములపై బీరన్న ఆశీర్వాదం ఎల్లప్పుడు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు నీల మొండయ్య, నీల కుమార్, మర్రి రవీందర్, ముష్కఐలయ్య, తొట్ల మల్లయ్య,నీల లాలయ్య, గురు స్వాములు ముష్క శ్రీనివాస్,ముద్దెర శ్రీనివాస్, మల్లెత్తుల సదానందం, స్వాములు మహేష్, అజయ్,



అఖిల్, సాత్విక్,కన్నె స్వాములు సింహ శివ విక్రాంత్ యాదవ్, రోహిత్, రమేష్, వెంకట్, నాగ సాయి బీరన్న కుటీరంలోని 35 మంది స్వాములు అందరు కలిసి ఆర్థిక సహాయం అందజేశారు.

# గూడూరు సిహెచ్‌సిలో నల్ల బ్యాడ్జితో నిరసన

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మే 20. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గత సంవత్సరము తమ న్యాయమైన డిమాండ్ల కోసం, ఆరోగ్య మిత్రాలు సమ్మె కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆనాడు సమ్మె నిర్వహించిన సమయంలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఆరోగ్య మిత్రులకు డాటా ఎంట్రీ ఆఫీసర్ క్యాడర్ ఇస్తామని హామీ ఇచ్చారు. ఇదే విషయమై ఉన్నతాధికారులకు తక్షణమే ఆరోగ్య మిత్రాల సమస్యలను పరిష్కరించాలని, పలుమార్లు శాఖ పరంగా ఆదేశాలు ఇచ్చిన, అధికారులు కాలయాపన




చేస్తున్నందున, రాష్ట్రంలోని ఆరోగ్యామిత్రలందరూ నల్ల బ్యాడ్జీలతో విధులు నిర్వహిస్తూ.. నిరసన కార్యక్రమాన్ని చేపట్టాలని, ఈ విషయమై ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ కు చేరే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలనే పిలుపుమేరకు, గూడూరు మండల కేంద్రంలోని జిల్లా వైద్య విధాన పరిషత్ సామాజిక ఆరోగ్య కేంద్రం లో, సి ఐ టి యు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, ఆరోగ్యశ్రీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యాదన్న, రాష్ట్ర కార్యదర్శి కుమార్ ల పిలుపు మేరకు, సామాజిక ఆరోగ్య కేంద్రం గూడూరులో, నల్లా బ్యాడ్జితో ఆరోగ్యశ్రీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాసాల శ్రీనివాస్ నిరసన కార్యక్రమం చేపట్టారు.

# మెదక్ జిల్లా కేంద్రంలో తక్షణమే అంబేద్కర్ భవనం నిర్మించాలి

**- దళిత సంఘాల ఆధ్వర్యంలో కలెక్టర్ కి వినతి పత్రం**



మే 20 ( తెలంగాణ పత్రిక) మెదక్ డివిజన్ మంగళవారం నాడు మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు జిల్లా హెడ్ క్వార్టర్ లో అంబేద్కర్ భవన నిర్మాణం చేపట్టాలని నాలుగు దళిత సంఘాలకు చెందిన నాయకులు కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం అంబేద్కర్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించి క్యాన్సల్ చేయడం అన్యాయం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రత్యేక చోరువ తీసుకొని అంబేద్కర్ భవన నిర్మాణం చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం దళిత సంఘ నాయకులు మల్లేశం, మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మా ణం చేపడతామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ,కమిటీ దళిత సంఘ నాయకులు పాతూరి రాజు,మాట్లాడుతూ దళిత సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. కలెక్టర్ ఇట్టి విషయంపై సానుకూలంగా స్పందించి అంబేద్కర్ భవన నిర్మాణానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. దాంతోపాటు మెదక్ పట్టణంలో ఒకటి నుండి రెండు ఎకరాల వరకు అంబేద్కర్ భవన నిర్మాణం కొరకు కాళీ స్థలాన్ని కేటాయించి అందులో అంబేద్కర్ భవనం నిర్మించి ఇవ్వాలని వారు కోరారు

# నేటి నుండి ప్రారంభం కానున్న బీరన్న ఉత్సవాలు..

**- ఉత్సవాలకు ముస్తాబైన దేవాలయ ప్రాంగణం...**



వీణవంక ప్రతినిధి,మే 20( తెలంగాణ పత్రిక)వీణవంక మండల కేంద్రంలోని బీరన్న దేవాలయంలో బీరన్న ఉత్సవాలు వారం రోజులపాటు అంగరంగ వైభవంగాజరగనున్నాయి. ఉత్సవాలు నేటితో ప్రారంభమై,మే 21బుధవారం -పాలు, నెయ్యి పోయడం,మే 22గురువారం -జోగు అడగడం, మే 23శుక్రవారం ఉదయం పోచమ్మబోనం,సాయంత్రం- మైల బోనం,మే 24 శనివారం మధ్యాహ్నం గంగ బోనం,సాయంత్రం లింగాలు తీయుట,మే25 ఆదివారం ఉదయం రగు బోనం,సాయంత్రం లగ్గ బోనాలు,మే 26 సోమవారం ఉదయం గావు పట్టుట,మే 27 మంగళ వారం - ఉదయం సందు బోనంసాయంత్రం నాగవెల్లి బోనం,ఇందుబోనం,మే29గురువారం ఎట్టి ముల్లెలు మోయించుట పూజా కార్యక్రమాలు జరగనున్నాయని ఒగ్గు పూజారులు తెలియజేశారు.ఈ ఉత్సవాలలో వీణవంక గ్రామ గొల్ల, కురుమ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొననున్నారు.

# ఒకవైపు ఉద్యమాలు మరోవైపు చేరికలు

**- సుజాతనగర్ సిపిఎం మండల కమిటీ**



సుజాతనగర్ మండలం మే 20( తెలంగాణ పత్రికసుజాతనగర్ మండలం సుందరయ్య నగర్ లో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య గారి 40వ వర్ధంతి సందర్భంగా సభ సిరిగిరి మురళి అధ్యక్షతన సిపిఎం జెండా పతాకాన్ని ఎగరవేసినటువంటి సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు సుందరయ్య చిత్రపటానికి పూలదండ వేసి నివాళులర్పించిన సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య సభను ఉద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజా నాయకుడు దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతల్లో అగ్ర గన్యులు సిపిఎం పార్టీ మాజీ జాతీయ కార్యదర్శి పుచ్చలపల్లి సుందరయ్య ది సంపన్న కుటుంబం అయినప్పటికీ రెడ్డి సామాజిక వర్గం నుండి వచ్చిన సరే ఎప్పుడు కూడా ఎక్కడ కూడా ఆ ఛాయలు కనపడకుండా ఒక సామాన్య జీవితాన్ని గడపడమే కాదు ఈ దేశంలో దోపిడికి గురవుతున్న వ్యవసాయ కూలీలు రైతులు కార్మికుల పక్షాన ఎర్రజెండా చేతపట్టి ఎన్నో పోరాటాలకి నాయకత్వం వహించిన గొప్ప వ్యక్తి పోరాటయోధుడు సుందరయ్య ని అన్నారు దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని బలోపేతం చేయడమే కాదు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట నికి నాయకత్వం సుందరయ్య వహించారని మంచి పార్లమెంటు సభ్యుడిగా ఎమ్మెల్యేగా చట్టసభల్లో గుర్తింపు పొందారని సుందరయ్య జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకమని ఆయన అడుగుజాడల్లో మనమందరం నడవాలని పిలుపునిచ్చారు సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా పలు కుటుంబాలు సిపిఎం పార్టీ లో చేరిన వారికి సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య మద్దెల పున్నమ్మ మంచాల శ్రీనివాస్ బండి కళావతి ఎస్.కెమదార్ సాహెబ్ %ంఎ% అన్వర్ ఖాజామియా బండి పోట్టయ్య వారికి ఎర్ర కండవ కప్పిన పార్టీలోకి ఆహ్వానించారుఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ మండల కార్యదర్శి వీర్ల రమేష్ మండల కార్యదర్శి వర్గ సభ్యులు నర్రా శివరామకృష్ణ కాట్రాల తిరుపతిరావు గండమాల భాస్కర్ కొండ కృష్ణ బచ్చలకూర శ్రీనివాస్ గూని నాగచందర్ నల్లగొపు పుల్లయ్య వీర్ల సత్యం ఉడుగుల శ్రీకాంత్ బాలు వెంకటేశ్వర్లు బాణోత్ జ్యోధిరామ్ మద్దెల శ్రీలక్ష్మి మద్దెల ప్రసాద్ కొరుబోయిన నాగేశ్వరావు చింతల శ్రీను చింతలపూడి సాయి కొమరె రెడ్డి కొలహలం శ్రీధర్ రాజు చేతుల సుందర్ నల్లగొర్ల వేణు సిరిగిరి భాస్కర్ బాలు భద్రమ్మ కొండపల్లి సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

# మూడు సమాచార కమిషనర్ల పోస్టులు బీసీలకే కేటాయించాలి

**-లేదంటే ప్రభుత్వంపై యుద్ధభేరి : వేముల మహేందర్ గౌడ్ హెచ్చరిక**



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మే,19,(తెలంగాణ పత్రిక): రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల సమాచార శాఖ కమిషన్ కు నియమించిన ఆరుగురు కమిషనర్ల పోస్టుల్లో ఒక్కరు కూడా బీసీలు లేరని, మిగిలిన మూడు కమిషనర్ల పోస్టులను బీసీలకే కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కమిషనర్ పదవుల నియామకాల్లో బీసీలకు చేసిన అన్యాయంపై ప్రభుత్వం సమీక్ష చేసుకొని, చేసిన తప్పును సరిదిద్దుకొని, 48 గంటల్లోగా ఆ మూడు కమిషనర్ పోస్టులను బీసీలకే కేటాయించి న్యాయం చేయాలని కోరారు. లేదా రాష్ట్రంలో ప్రభుత్వంపై బీసీల యుద్ధభేరి మోగిస్తామన్నారు. బీసీలు నిప్పులాంటి వారిని..సద్వినియోగం చేసుకుంటే ఉపయోగపడతారని, లేకపోతే ఇంటికొకరు నిప్పులా మండుతారని హెచ్చరించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించినప్పుడు..రాష్ట్ర ప్రభుత్వం జనాభా దామాషా ప్రకారం నామినేటెడ్ పదవుల్లో మా వాటా మాకెందుకు ఇవ్వరని ప్రశ్నించారు. బీసీలకు అన్యాయం జరుగుతుంటే కాంగ్రెస్ పార్టీలోని బీసీలు ఎందుకు స్పందించారని నిరదీశారు.

# లోకేశ్వరం మండల నూతన తహసీల్దారుగా సర్ఫరాజ్ బాధ్యతల స్వీకరణ...



నిర్మల్ జిల్లా లోకేశ్వరం మే 20 (తెలంగాణ పత్రిక): లోకేశ్వరం మండల నూతన తహసీల్దార్ గా ఎం.డి.సర్ఫరాజ్ అహ్మద్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకూ ఇక్కడ విధులు నిర్వహించిన మోతీరాం నిర్మల్ కు బదిలీ కాగా దస్తురాబాద్ లో విధులు నిర్వహిస్తున్న సర్ఫరాజ్ బదిలీపై లోకేశ్వరానికి వచ్చారు. ముందుగా కార్యాల సిబ్బంది ఆయనను ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలవాసుల సమస్యల పరిష్కారానికి తనవంతుగా ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రమోద్ కుమార్,సర్వేయర్ మల్లికార్జున్, జూనియర్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాయితీపై పచ్చిరొట్ట విత్తనాలు



గార్ల మే 21 (తెలంగాణ పత్రిక): భూసారాన్ని పెంపొందించే పచ్చి రొట్ట పైరైన జీలుగ విత్తనాలు రాయితీ పై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఆగ్రోస్ సొసైటీ లలో అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పచ్చి రొట్ట జీలుగా విత్తనాలు 30 కేజీలకు రాయితీ పోను 2137 .రూపాయల 50 పైసలు జనుములు 40 కేజీలకు 2510 రూపాయలు పిల్లి పెసర విత్తనాలు 20 కేజీలు 2055 రూపాయలని కావల్సిన రైతులు పట్టాదారు పాస్ బుక్ ఆధార్ జిరాక్స్ తో వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి పర్మిట్ ను తీసుకొని రైతు వాటా చెల్లించి విత్తనాలు పొంది ప్రభుత్వం అందిస్తున్న రాయితీని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు పచ్చిరొట్టల వాడకం ద్వారా భూసారం పెరుగుతుందని రసాయన ఎరువుల అవసరం గణనీయంగా తగ్గుతుందని నేల నీటి నిలువ సామర్థ్యం పెరిగి ఎక్కువ రోజులు తేమ ఉండి మొక్క ఏపుగా పెరగడంతో పాటుగా చీడపీడల ఉధృతి తక్కువగా ఉంటుందన్నారు రసాయన ఎరువులు ఎక్కువగా వాడటం వలన చౌడు బారిన పడిన నేలలకు చౌడు నుంచి ఉపశమనం కలిగి మిత్ర పురుగులతో సంరక్షణ కలగడమే కాకుండా పంట దిగుబడులు పెరుగుతాయన్నారు.

# ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణి



వెల్గటూర్ మే 20( తెలంగాణ పత్రిక)వెల్గటూర్ మండలం స్తంభంపల్లి గ్రామంలో సుమారు 8 మంది లబ్ధిదారులకీ 2 లక్షల 40 వేల రూపాయలు విలువ గల ముఖ్య మంత్రి సహాయనిది చెక్కులను ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శైలందర్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ శాఖ అధ్యక్షులు కాశ శ్రీధర్ ఆధ్వర్యంలో చెక్కులను పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాగండ్ల గంగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు చంబార్తి కొమురయ్య, యూత్ నాయకులు హరి ప్రశాంత్, అవ్వ సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కొండా గట్టుకు బయదేరిన హనుమాన్ స్వాములు



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మే 20. (తెలంగాణ పత్రిక ప్రతినిధి): మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండలం, నలభై ఒక్క రోజులు నిష్ఠ నియామలతో అనునిత్యం శ్రీరామ నామాన్ని స్మరిస్తూ.. ప్రతి రోజూ ఒక్క పొద్దు దీక్షలతో, అంగరంగ వైభవంగా పూజలు నిర్వహిస్తు, ఆంజనేయ స్వామి కృపాకు పాత్రులై, భక్తి శ్రద్ధలతో పూజించి గుండెంగ గ్రామ శివారు ఆంజనేయ తండాలో, పురాతన ఆంజనేయ స్వామి దేవాలయం లో గురుస్వామి శ్రీనివాస్ చారి ఆద్వర్యంలో, ఇరుముడిని కట్టుకొని, దాదాపు నూట యాభై మంది స్వాములు పవిత్ర పుణ్యక్షేత్రమైన కొండగట్టు కు కొంత మంది. అదేవిధంగా భద్రాచలం, విజయవాడ కనకదుర్గమ్మ, తిరుపతి మొదలగు దేవాలయాలకు ఇరుముడులు సమర్పించుటకు బయలుదేరారు. పురాతన ఆంజనేయ స్వామి దేవాలయంలో ఎద్దైనా మొక్కలు కోరుకుంటే అక్కడ కొలువుదీరిన హనుమాన్ తక్షణమే కోర్కెలను నేరవేరుస్తాడు. అనే నమ్మకంతో గుండెంగ గ్రామస్తులు ఆ స్వామినీ కోలుస్తు, ఆధిక సంఖ్యలో మాల ధారణ వేయడానికి స్థానికులు సిద్ధపడతారు. గుండెంగ గ్రామంలో ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, అదేవిధంగా తమ పాడి పంటలు సంవృద్ధిగ పండాలని, సిరులు కురిపించే విధంగా దీవించాలిన హనుమాన్ స్వాములు పవిత్ర పుణ్యక్షేత్రలకు బయలు దేరారు.

# గుడిపహాడ్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా గంగాధర్ రాజు





జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మే,20 (తెలంగాణ పత్రిక)జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండలంలోని గుడి పహాడ్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కటంగూరి రవీందర్ రెడ్డి ప్రకటించారు. భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అయిత ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు గుడి పహాడ్ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గంగాధర్ రాజు, ఉపాధ్యక్షులుగా మచ్చిక రమేష్, ప్రధాన కార్యదర్శిగా పాశం పర్వతాలు, కోశాధికారిగా బుర్ర సమ్మయ్య, ప్రచార కార్యదర్శిగా సమ్మోజ్ కొమురయ్య, కార్యదర్శిగా పాశం కిరణ్, సహాయ కార్యదర్శిగా ములుకోజు సదానందం, కార్యవర్గ సభ్యులుగా బుర్ర మొగిలి, కోడారి సంపత్, జనప నర్సయ్య, బుర్ర కుమారస్వామి, వీరగోని రాజీరు, గంగాధర్ సాంబయ్య, కుమ్మరి కోటి, పాశం ఓదేలు, నకీర్త కుమారస్వామి, వీరగోని పద్మ, గోపు స్వప్న, ములుకోజు రాజమౌళి, బండారి సమ్మయ్య, పాశం రాజలింగు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రవీందర్ రెడ్డి తెలిపారు. అనంతరం నూతన అధ్యక్షులుగా నియమితులైన గంగాధర్ రాజు మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందేలా కృషి చేస్తానని, భూపాలపల్లి అభివృద్ధి ప్రదాత గండ్ర సత్యనారాయణ రావు చేస్తున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పని చేస్తానన్నారు. తనపై నమ్మకం ఉంచి తనను కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులుగా నియమించిన అధిష్టానం నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, అలాగే కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఏలాంటి ఆదేశాలిచ్చిన అందరికీ అందుబాటులో ఉండి ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు. తనపై నమ్మకం ఉంచి తనను కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# విత్తనాల ధరలు తగ్గించాలంటూ రైతుల ధర్నా





రాయికల్,మే 20(తెలంగాణ ప్రతిక):జిలుగు, జనుము విత్తనాల ధరలు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో, విత్తనాల ధరలను తగ్గించాలని కోరుతూ జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున రైతులు ధర్నా చేపట్టారు.వర్షాకాల సాగు ప్రారంభానికి సమయం సమీపిస్తున్నా,విత్తనాల ధరలు భారంగా మారాయంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రైతు నాయకుడు తురగ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ "వర్షాకాలం సాగుకు తగిన విత్తనాలు కొనుగోలు చేయడం తప్పనిసరని,కానీ మార్కెట్లో ధరలు భారీగా పెరిగిపోవడం వల్ల మేము నష్టాల్లోకి వెళు న్నామని,ప్రభుత్వం తక్షణమే స్పందించి ధరలు తగ్గించేలా చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు.ధర్నాలో పాల్గొన్న రైతులు రోడ్డుపై కూర్చొని నినాదాలు చేశారు.దీంతో కొంతసేపు రాకపోకలు నిలిచిపోయాయి.అనంతరం రైతులు మాట్లాడుతూ, "జిలుగు,జనుము విత్తనాల ధరలు మరీ ఎక్కువగా ఉన్నాయని,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి, రైతులను ఆదుకోవాలి"అని కోరారు.సంఘటన స్థలానికి వచ్చిన రాయికల్ ఎస్సై సుధీర్ రావు, ఏవో ముక్తేశ్వర్ రైతులతో చర్చించి,ధర్నాను విరమింపజేశారు. అనంతరం రైతులు వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు ఏనుగు మల్లారెడ్డి కి,ఏవో కి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో రైతులు కుర్మ మల్లారెడ్డి,సుతారి తిరుపతి,నరేందర్ రెడ్డి,భూమేష్,సంజీవ్,రాజు,మహేందర్, ప్రేమ్ రెడ్డి,రైతులు పాల్గొన్నారు.

# అనాధ బాలికలకు పాలిటెక్నిక్ డిప్లమా కోర్స్ ల ప్రవేశాల కొరకు దరఖాస్తుల ఆహ్వానం

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి మే 20 (తెలంగాణ పత్రిక)అనాధ, పాక్షిక అనాధ, నిరుపేద, తల్లిదండ్రుల నిర్లక్ష్యానికి గురైన, అక్రమ రవాణాకు గురైన బాధిత బాలికల కొరకు ఎటువంటి అర్హత పరీక్ష లేకుండా నేరుగా 2025 -26 సంవత్సరంనకు హైదరాబాదులోని దుర్గాబాయి దేశముఖ్ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో అడ్మిషన్లకై దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి కె. నరసింహారావు తెలిపారు. 2024- 25 విద్యా సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసిన ఆసక్తిగల బాలికలు తల్లిదండ్రుల మరణ ధ్రువీకరణ పత్రం తోపాటు కులం ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ, స్టడీ సర్టిఫికెట్, బోనఫైడ్ సర్టిఫికెట్ తో రెండు పాస్పోర్ట్ సైజు ఫోటోలతో ఈనెల 24వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరింత సమాచారం కొరకు భువనగిరి జిల్లా లోని బాల రక్షా భవన్, మహిళా శిశు సంక్షేమ శాఖ, ఓల్డ్ మున్సిపల్ కాంప్లెక్స్, ఓల్డ్ బస్టాండ్, సెల్ ఫోన్ నెంబర్లు 9573727033, 9701182 198 లకు సంప్రదించవలెనని కోరారు.

# బోయినపల్లి గ్రామ పంచాయితీ కార్యదర్శిగా పాశం అనిల్



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మే, 20) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శిగా సోమవారం బాధ్యతలు చేపట్టిన పాశం అనిల్. అనంతపల్లి లో గ్రామ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న అనిల్ సోమవారం బోయినిపల్లి గ్రామ కార్యదర్శిగా బదిలీ చేసినట్లు తెలిపారు. బాధ్యతలు తీసుకోన్న ఆయనకు పలువురు శుభా కాంక్షలు తెలిపారు.

# మరికొద్ది సేపట్లో రిసెప్షన్ కరెంట్ షాక్ తో పెళ్ళికొడుకు మృతి



డోర్నకల్ మే 20(తెలంగాణ పత్రిక) కోడిపుంజుల తండాలో మరికొద్ది సేపట్లో రిసెప్షన్ అనగా పెళ్ళికొడుకు విద్యుత్ షాక్ తో మృతి చెందాడు పూర్తి వివరాల్లో కెళ్తే బయ్యారం మండలం కోడిపుంజుల తండా గ్రామానికి చెందిన ఇస్లావత్ బాలు చిన్న కుమారుడు ఇస్లావత్ నరేష్ వివాహం నిన్న విజయవాడలో ఘనంగా జరిగింది. ఈరోజు గోడిపుంజుల తండాలో వరుడు ఇంట్లో మరికొద్ది సేపట్లో రిసెప్షన్ ఉండగా దానికి అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేసుకునే సమయంలో నీళ్ళ కొరకు విద్యుత్ మోటరు పంపు ఆన్ చేస్తుండగా విద్యుదాఘాతానికి గురైన పెళ్ళికొడుకు అక్కడికక్కడే మృతి చెందాడు. పెళ్ళికొడుకు మృతి చెందడంతో అతని తల్లి, తండ్రి బంధువులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. పెళ్లి కొడుకు మరణ వార్త తెలుసుకున్న ఇల్లందు శాసనసభ సభ్యులు కోరం కనకయ్య తీవ్ర దిగ్భ్రాంతులకు గురై ఫోన్ ద్వారా వారి కుటుంబ సభ్యులకు మేము అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బయ్యారం సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి తాడబోయిన ప్రభాకర్, కందుకూరి ప్రదీప్ అక్కడికి వెళ్లి కుటుంబ సభ్యుల పరామర్శించారు. అనంతరం సంఘటన స్థలానికి పోలీస్ అధికారులకు చేరుకొని సంఘటన పూర్తి వివరాలు తెలుసుకొని కేసు నమోదు చేసి పోస్ట్ మార్టం కోసం మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

# మందుబాబుల అడ్డగా మారిన తల్లాడ మంగాపురం రోడ్డు



తల్లాడ:తెలంగాణ పత్రిక మేబి20తల్లాడ మండలంలోని హెచ్ పి పెట్రోల్ బంక్ నారాయణపురం నుండి మంగాపురం వరకు ఉన్న రోడ్డు మందుబాబుల అడ్డాగా మారింది. వారు మందు తాగి ఖాళీ సీసాలను రైతుల పంట పొలాల్లో వేయడం వల్ల అవి పంటల సమయంలో రైతుల కాళ్లకు గుచ్చుకొని రైతులు ఇబ్బంది పడుతున్నారు. అంతేకాకుండా తల్లాడ నుంచి ఇతర గ్రామాలకు ప్రజలకు సాయంత్ర సమయం 7 గంటల నుండి 9 గంటలవరకు రోడ్డుపై వెళ్లే వారికి ఇబ్బందికరంగా మారింది అధికారులు స్పందించి చర్య తీసుకోవాలని ప్రజలు సంబంధిత అధికారులను కోరడం జరిగింది.

# వేములవాడ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ సమావేశం

**- ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్.**

**- సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్.**



వేములవాడ, మే,20, తెలంగాణ పత్రిక. వేములవాడ హరిహర గార్డెన్ లో వేములవాడ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ సమావేశం ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి పొన్నం ప్రభాకర్, సమావేశంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, పీసీసీ పరిశీలకులు పక్రుద్దిన్ ,కృష్ణా రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, మండల ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,మార్కెట్ కమిటీ చైర్మన్లు ,ఇతర ముఖ్య నేతలు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ. తెలంగాణ వ్యాప్తంగా నూతనంగా ఎఐసిసి సెక్రటరీ గతంలో ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షురాలిగా ,పార్లమెంట్ సభ్యులుగా ఇప్పుడు తెలంగాణ ఇన్చార్జి గా మీనాక్షి నటరాజన్ క్షేత్ర స్థాయిలో పార్టీ స్థానిక సంస్థల్లో కూడా విజయం సాధించాలని పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎవరైతే గ్రామ కాంగ్రెస్ పార్టీని నడపగలుగుతారో వారే గ్రామ అధ్యక్షుడు గా ఎన్నుకోండిమండల అధ్యక్షులు గా సమష్టిగా నిర్ణయం తీసుకోండి. మీ అందరి కృషి శ్రమ తో తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందిగతంలో అమలవుతున్న కార్యక్రమాలు తీసేయకుండా కొనసాగిస్తూనే 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్,సన్న వడ్ల కి 500 బోనస్,సన్న బియ్యం పంపిణీ,రైతులకు 2 లక్షల రూపాయలు రుణమాఫీ ,ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతి ఇంటికి తీసుకుపోయి అన్ని ఎన్నికల్లో పార్టీ గెలిచేలా బాధ్యత మీది. గ్రామ,మండల ,జిల్లా కాంగ్రెస్ నేతలు పార్టీ అధికారంలోకి రావడానికి ఎలా కష్టపడ్డారో ఇప్పుడు కూడా క్షేత్ర స్థాయిలో పార్టీ కార్యక్రమాలు తీసుకోవాలి. నీటిపారుదల పథకాలు కలికోట సూరమ్మ, అప్పర్ మానరు పనులు పూర్తి చేస్తున్నాంశ్రీ వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆశీర్వాదంతో ఆలయం అభివృద్ధి చేస్తున్నాం. ఆర్థికంగా చిన్నాభిన్నం చేసిపోయారు. కొంత ఇబ్బంది ఉంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ప్రతి పౌరుడు తెలుసుకునేలా చేయడం జరిగిందిప్రతి పథకం పేదవాడికి అందేలాగా చేస్తున్నాం. నిన్న ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ప్రారంభించాం. సోలార్ ద్వారా మోటార్ సిస్టమ్ అమలు చేస్తున్నాం. నిన్న 12600 కోట్లతో అచ్చంపేట లో ఈ పథకం ప్రారంభించుకున్నాం. రాజీవ్ యువ వికాసం స్వయం ఉపాధి పొందడం కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. నా హుస్నాబాద్ నియోజకవర్గంలో 1200 డబుల్ బెడ్ రూం సంక్షన్ చేస్తే 200 ఇల్లు కూడా నిర్మించలేదు.. 230 ఇల్లు ములకనురు సీఎం దత్తత తీసుకున్న గ్రామం ఉన్నాయి. మేము ఒక సంవత్సరంలోనే 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. పేదలల్లో పేదలకు పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. ప్రతిదీ రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నారు. క్షేత్ర స్థాయిలో పార్టీ బలోపేతం చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించాలి. మన ప్రభుత్వం ఇచ్చిన మాట అమలు చేస్తుంది. వేములవాడ ఆలయ అభివృద్ధి లో శృంగేరి పీఠాధిపతి



చెప్పిన సలహా మేరకే విధంగానే జరుగుతుంది. ఇందులో వ్యక్తిగత రాజకీయ అవకాశాలు లేవు. వేములవాడ ఆలయ అభివృద్ధి లో వ్యాపారాలు ఇబ్బందులు పెట్టాలని మాకు లేదు. పూజ కార్యక్రమాలకు ఇబ్బందులు లేవు. భక్తుల మనోభావాలు మేరకే ఆలయ అభివృద్ధి జరుగుతుంది. దీన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి. మండలాలు గ్రామాల్లో పార్టీ పునఃనిర్మాణం జరగాలి.. అనుబంధ సంఘాలు , యువజన సంఘాలు బలోపేతం కావాలి.

# భూ భారతి అర్జీలపై పక్కాగా క్షేత్రస్థాయి విచారణ జరపాలి

**- కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక ) మే 20: భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతి చట్టం కింద దాఖలైన దరఖాస్తులను నిశితంగా పరిశీలన జరుపుతూ, పక్కాగా క్షేత్రస్థాయి విచారణ చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు రెవెన్యూ బృందాలకు సూచించారు. పైలెట్ ప్రాజెక్టు కింద మెండోరా మండలంలోని అన్ని గ్రామాలలో భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతులు, ప్రజల నుండి భూ సంబంధిత అంశాలపై అర్జీలు స్వీకరించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో వచ్చిన అర్జీలపై రెవెన్యూ అధికారులు, సిబ్బందితో కూడిన బృందాలు క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న విచారణ ప్రక్రియ తీరును కలెక్టర్ మంగళవారం స్వయంగా పరిశీలించారు. మెండోరా మండలంలోని బుస్సాపూర్, దూదిగాంలను సందర్శించి, ఫీల్డ్ ఎంక్వయిరీ జరుపుతున్న విధానాన్ని నిశిత పరిశీలన జరిపారు. క్షేత్రస్థాయి పరిశీలన చేస్తున్న క్రమంలో దరఖాస్తుదారులు స్థానికంగా ఉన్నారా, లేదా అన్నది గమనించారు. అర్జీదారులతో భేటీ అయ్యి వారు ఏ అంశాలపై దరఖాస్తులు చేసుకున్నారు అనే వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. రెవెన్యూ



బృందాలు క్షేత్ర విచారణ సందర్భంగా పరిశీలిస్తున్న అంశాల గురించి వారిని అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలిస్తూ, భూ భారతి చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా ఫీల్డ్ వెరిఫికేషన్ చేయాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మెండోరా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న డెస్క్ వర్క్ ప్రక్రియను కలెక్టర్ తనిఖీ చేశారు. డెస్క్ వర్క్ ద్వారా రెవెన్యూ రికార్డులతో దరఖాస్తులోని వివరాలను



సమగ్రంగా పరిశీలన చేసుకోవాలని, అనంతరం క్షేత్రస్థాయికి వెళ్లి నిబంధనలకు అనుగుణంగా విచారణ జరపాలన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టినందున ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా డెస్క్ వర్క్, ఫీల్డ్ వెరిఫికేషన్ లను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, తహసీల్దార్లు శ్రీకాంత్, మల్లయ్య, కిరణ్మయి, సంతోష్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

# నాలుగు లేబర్ కోడులను రద్దు చేసే వరకు పోరాటం ఆగదు..

**- ఆల్ ట్రేడ్ యూనియన్ ల ఆధ్వర్యంలో నిరసనలి**

నర్సంపేట మే 20 (తెలంగాణ పత్రిక)కార్మిక వర్గం పోరాడే కొన్ని చట్టాలను సాధించుకుంటే ఈ కార్మిక చట్టాలు కూడా నామమాత్రంగా అమలవుతున్నాయి అని కేంద్ర బిజెపి పాలకులు ఈ చట్టాలను సైతం రద్దుచేసి నాలుగు లేబర్ కోడు లను తెచ్చి కార్పొరేట్ శక్తులకు ఉపయోగపడే విధంగా చట్టాలను సవరించడానికి నిరసిస్తూ మంగళవారం రోజు అఖిలపక్ష కార్మిక సంఘాలైన సిఐటియు, బి ఆర్ టి యు, ఏ ఐ టి యు సి, ఏఐఎఫ్టియూ, న్యూ , ఐఎఫ్ టి యు ,ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ వద్ద నిరసన తెలుపడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షుడు మోడం మల్లేశం బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు హనుమకొండ శ్రీధర్, ఏఐటియుసి జిల్లా నాయకులు గుంపెల్లి మునీశ్వర్, ఐ ఎఫ్ టి యు జిల్లా కార్యదర్శి ఎలకంటి రాజేందర్, మాట్లాడుతూ లేబర్ కోడుల రద్దు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ స్కీం వర్కర్ల క్రమబద్ధీకరణ కనీస వేతనాల అమలు నూతన పెన్షన్ విధానం రద్దు ప్రభుత్వ రంగ పరిశ్రమల రక్షణ కోసం దేశవ్యాప్తంగా కార్మిక వర్గం సంఘటితమై సార్వత్రిక సమ్మెకు ఈరోజు పిలుపునిచ్చాయని కానీ దేశంలో జరుగుతున్న యుద్ధ పరిణామాలు దృష్టిలో పెట్టుకొని జూలై 9న సార్వత్రిక సమ్మె చేయాలని వాయిదా వేయడం జరిగిందని అప్పటివరకు కొనసాగింపుగా నిరసన కార్యక్రమాలు కొనసాగుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మీనారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అక్క పెల్లి రమేష్, ఏ ఎఫ్ టు యు నాయకులు పైడి, మంద మల్లయ్య, సిఐటియు పట్టణ కార్యదర్శి రాజు ఏఐటియుసి



నాయకులు ఎడ్ల నాగులు దాడువాయి యూనియన్ జిల్లా నాయకులు నాయిని వేణు చంద్ తదితరులు పాల్గొన్నారు

# ఏఐటియుసి ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపిన కార్మికులు

తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోమంగళవారం నాడు ఏ ఐ టి యు సి ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జిలు ధరించి కార్మికులు నిరసన కార్యక్రమం నిర్వహించినట్లుఏ ఐ టి యు సి జిల్లా అధ్యక్షులు బుర్రెం బాలరాజ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు జరగవలసిన సార్వత్రిక సమ్మెను జులై 9 తేదీన ప్రకటించడం జరిగింది అని, ఏఐటియుసి రాష్ట్ర పిలుపుమేరకు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింధనీఆయన అన్నారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం కేంద్ర ప్రభుత్వం చేపట్టినటువంటి 44 చట్టాలను ఎత్తివేస్తూ 4 కోడ్లు అమలు చేయాలన్న ఆలోచనలో కేంద్ర ప్రభుత్వం ఉన్నది. కాబట్టి ఈ కోడ్ల ద్వారా కార్మికులకు తీరని అన్యాయం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నేడు దేశంలో పెరుగుతున్నటువంటి నిత్యవసరలతో ధరలను దృష్టిలో ఉంచుకొని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి ప్రభుత్వ రంగంలో పని చేస్తున్నటువంటి ప్రతి కార్మికుడికి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని కాంటాక్ట్ అవుట్సోర్సింగ్ లో పనిచేస్తున్న కార్మికులకు పర్మినెంట్ చేయాలని అదేవిధంగా స్కీం వర్కర్స్ కి ఈఎస్ఐ. పిఎఫ్. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని సంఘటిత అసంఘటిత కార్మికులందరికీ నెలకు కనీస పెన్షన్ 9000 రూపాయలు ఇవ్వాలని



వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణ బాలయ్య పీరయ్య శ్రీనివాస్ కుమార్ చిన్ను రాజేష్ పోచమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గూడూరు సి హెచ్ సి లో నల్ల బ్యాడ్జితో నిరసన



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మే 20. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గత సంవత్సరము తమ న్యాయమైన డిమాండ్ల కోసం, ఆరోగ్య మిత్రాలు సమ్మె కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆనాడు సమ్మె నిర్వహించిన సమయంలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, ఆరోగ్య మిత్రులకు డాటా ఎంట్రీ ఆఫీసర్ క్యాడర్ ఇస్తామని హామీ ఇచ్చారు. ఇదే విషయమై ఉన్నతాధికారులకు తక్షణమే ఆరోగ్య మిత్రాల సమస్యలను పరిష్కరించాలని, పలుమార్లు శాఖ పరంగా ఆదేశాలు ఇచ్చిన, అధికారులు కాలయాపన చేస్తున్నందున, రాష్ట్రంలోని ఆరోగ్యామిత్రలందరూ నల్ల బ్యాడ్జీలతో విధులు నిర్వహిస్తూ.. నిరసన కార్యక్రమాన్ని చేపట్టాలని, ఈ విషయమై ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ కు చేరే విధంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలనే పిలుపుమేరకు, గూడూరు మండల కేంద్రంలోని జిల్లా వైద్య విధాన పరిషత్ సామాజిక ఆరోగ్య కేంద్రం లో, సి ఐ టి యు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, ఆరోగ్యశ్రీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యాదన్న, రాష్ట్ర కార్యదర్శి కుమార్ ల పిలుపు మేరకు, సామాజిక ఆరోగ్య కేంద్రం గూడూరులో, నల్లా బ్యాడ్జితో ఆరోగ్యశ్రీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాసాల శ్రీనివాస్ నిరసన కార్యక్రమం చేపట్టారు.

# గోదావరి జలాల తరలింపు రాజ్యాంగ విరుద్ధం



గార్ల మే 20 (తెలంగాణ పత్రిక): గోదావరి పరివాహక ప్రాంతంగా ఉన్న ఏజెన్సీ, ఆదివాసి గిరిజన ప్రాంతాల ప్రజలకు త్రాగు, సాగు నీరు ఇవ్వకుండా ఖమ్మం జిల్లాలోని కృష్ణా బేసిన్ కు సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను తరలించడం రాజ్యాంగ విరుద్ధమని తెలంగాణ స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్, ప్రముఖ న్యాయవాది చలకాని వెంకట్ యాదవ్ అన్నారు. మంగళవారం గార్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో గోదావరి జల సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన గోదావరి జలాల అవగాహన సదస్సులో చలకాని వెంకట్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సీతారామ ప్రాజెక్ట్ రీడిజైన్ జీవో నెంబర్ 72, మున్నేరు నీళ్లను పాలేరుకు తరలించే జీవో నెంబర్ 98 లు అసంబద్ధమైన, రాజ్యాంగ విరుద్ధమైన జీవోలని ఆయన పేర్కొన్నారు. ఈ రెండు జీవోల రద్దు కోరుతూ గోదావరి జల సాధన సమితి తరపున తెలంగాణ హైకోర్టులో ప్రజా ప్రయోజనాల వ్యాజ్యం దాఖలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆదివాసి ప్రాంతాల అభివృద్ధి కోసం కేటాయించిన ప్రాజెక్టులను, నిధులను మైదాన ప్రాంతాలకు లేదా అభివృద్ధి చెందిన ప్రాంతాలకు తరలించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఆదివాసి ప్రాంతాల్లో నెలకొన్న అనేక మౌలిక సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసి గిరిజన ప్రాంతాలకు సాగు త్రాగు నీరు అందించి వ్యవసాయాన్ని అభివృద్ధి పరుస్తూ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించినట్లయితే నక్సలైట్ల సమస్య తగ్గుతుందన్నారు. దీనికి భిన్నంగా ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలు వెచ్చించి సాయుధ బలగాలతో మావోయిస్టులను, ఆదివాసులను అణచివేయడం సమస్యకు పరిష్కారాన్ని చూపదని తెలిపారు. ఆదివాసి ప్రాంతాలకు కేటాయించిన అభివృద్ధి నిధులు దారి మళ్లకుండా ప్రభుత్వమే తగిన చర్య తీసుకుంటూ ఆదివాసి గిరిజన ప్రాంతాల అభివృద్ధికి బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. నీళ్లు, నిధులు, నియామకాల పేరుతో జరిగిన తెలంగాణ ఉద్యమం తెలంగాణ వచ్చిన తర్వాత నీళ్ల కోసం, నిధుల కోసం వివిధ ప్రాంతాలు ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితి రావడం బాధాకరమన్నారు. ఆదివాసి గిరిజన ప్రాంతాల పట్ల ప్రభుత్వాల వివక్ష పూరిత నిర్లక్ష్యానికి సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ ప్రత్యక్ష ఉదాహరణ అని ఆయన అన్నారు. మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఉమ్మడి సరిహద్దుగా ఉన్న ఇల్లందు, మహబూబాబాద్, డోర్నకల్ ఆదివాసి గిరిజన నియోజకవర్గాల అభివృద్ధి పట్ల ప్రభుత్వం, స్థానిక మంత్రులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. 50 సంవత్సరాలుగా మున్నేరు ప్రాజెక్ట్ పెండింగ్లో ఉండగా మున్నేరు ప్రాజెక్టును నిర్మించకుండా, ఈ ప్రాంత ప్రజలకు సాగు త్రాగు నీరు ఇవ్వకుండా మున్నేరు నీటిని నాగార్జున సాగర్ ఆయకట్టుగా ఉన్న పాలేరుకు తరలించడం కుట్రపూరిత చర్యగా అభివర్ణించారు. ఆదివాసి, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి రాజ్యాంగం కట్టుబడి ఉన్నప్పటికీ పాలకులు ఆదివాసి గిరిజన ప్రాంతాల పట్ల సవతి తల్లి ప్రేమను చూపడం సమంజసం కాదన్నారు. గోదావరి జలసాధన సమితి చేస్తున్న న్యాయమైన పోరాటానికి సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో గోదావరి జల సాధన సమితి చైర్మన్ జంపాల విశ్వ నాయకులు, అఖిలపక్ష నేతలు మల్లెల రామనాథం, కట్టెబోయిన శ్రీనివాస్, గుండా వెంకటరెడ్డి, ధనియాకుల రామారావు, గుగులోత్ సక్రు, పానుగంటి రాధాకృష్ణ, వజ్రం నాగేశ్వరరావు, కత్తి సత్యం, గిన్నారపు మురళి తారక రామారావు, భూక్య హరినాయక్, అజ్మీర వెంకన్న, మాలోత్ మాన్య నాయక్, చిలక నరసయ్య, అంకెపాక కిరణ్, మల్లేల బిక్షపతి, చింతల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ పేదల హక్కులను కాలరాస్తున్న పాలకుల విధానాలపై ఉద్యమించాలి



డోర్నకల్ మే 20(తెలంగాణ పత్రిక) ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న కార్మిక కర్షక గ్రామీణ పేదల హక్కులను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా ల ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు ఉద్యమించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బాణాల రాజన్న గుండ గాని మధుసూదన్ సిఐటియు జిల్లా నాయకులు కొండ ఉప్పలయ్య పిలుపునిచ్చారు. మే 20న మంగళవారం రోజున మరిపెడ ఎమ్మార్వో ఆఫీస్ సూపర్డెంట్ కు వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం ప్రజాసంఘాల నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం కేంద్రంలో అధికారంలో వచ్చినప్పటి నుండి పారిశ్రామిక వ్యవసాయ రంగంలో తిరోగమన సంస్కరణలు విధానాలను అమలు చేస్తున్నారని నాలుగు కార్మిక కోడులను రద్దు చేయాలని కనీస వేతనాలను పెంచాలని గ్రామీణ ఉపాధి పనికి నిధులు పెంచాలని ఆహార భద్రత చట్టాన్ని అమలు చేయాలని రాజ్యాంగాన్ని కాపాడాలని కౌలు రైతులకు వడ్డీ లేని రుణాలు అందించాలని అందరికీ భూమి గృహవసతి ఉపాదామి పనిలో కనీస వేతనం రూ 600 ఇవ్వాలని అని దినాలు రెండు వందల రోజులకు పెంచాలని పని ప్రదేశాలలో కనీస సౌకర్యాలు కల్పించాలని పట్టణ ప్రాంతాలలో ఉపాధి పనులు కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కార్మిక కర్షక గ్రామీణ పేదలను సమీకరించి ఆందోళన పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గుండగాని మధుసూదన్, కందాల శ్రీను, గంధసిరి యశ్వంత్ భయ్యా నరేష్ బయ్య పవన్ ఎస్కే సోహెల్,సిఐటియు నాయకులు ఎర్ర ఎంకన్న, కావెళ్ల వెంకన్న, మమత, తదితరులు పాల్గొన్నారు.

# మే 22న జరిగే హిందూ ఏక్త యాత్రను విజయవంతం చేయండి

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

కరీంనగర్ టౌన్,మే20(తెలంగాణ పత్రిక)హనుమాన్ జయంతి రోజున కేంద్ర మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో చేపడుతున్న హిందూ ఏక్తాయాత్ర ఏర్పాట్ల ను మంగళవారం రోజున కరీంనగర్లోని వైశ్య భవన్ వద్ద బిజెపి శ్రేణులతో కలిసి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పర్యవేక్షించారు.ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి నాయకులు కార్యకర్తలకు ఏక్తాయాత్ర పై పలు సూచనలు చేసి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 22న జరగబోయే హిందూ ఏక్తాయాత్రను కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అత్యంత వైభవంగా నిర్వహించడానికి తగిన చర్యలు తీసుకున్నారని తెలిపారు. పార్టీలకతీతంగా , హిందూ బంధువులు అందరూ,యువత మహిళలు హిందూ ఏక్తాయాత్ర కు తరలిరాను న్నారని తెలిపారు.ప్రప్రదమంగా కరీంనగర్లో 13 సంవత్సరాల క్రితం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రారంభమైన హిందూ ఏక్తా యాత్రకు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో గుర్తింపు , ప్రాధాన్యత వచ్చిందని తెలిపారు. ప్రతి ఏటా హనుమాన్ జయంతి రోజున కరీంనగర్ పట్టణంలో అత్యంత వైభవంగా జరుగుతున్న హిందూ ఏక్తాయాత్ర నేడు హిందువుల సంఘటితశక్తి , ఐక్యతకు దిక్సూచిగా మారిందని పేర్కొన్నారు. హిందూ ఏక్తాయాత్రమరింతవైభవంగానిర్వహించడానికి తగిన ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. కరీంనగర్ పట్టణంలోని వైశ్య భవన్ నుండి సాయంత్రం నాలుగు గంటలకు యాత్ర ప్రారంభమై, పట్టణంలోని పలు ప్రాంతాల మీదుగా యాత్ర కొనసాగుతుందని తెలిపారు.రాజకీయాలకతీతంగా ప్రజలు, హిందూ ధర్మం గురించి ఆలోచించే సమాజం, యువత స్వచ్ఛందంగా యాత్రకు హాజరై విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ మేయర్ సునీల్ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిలపు రమేష్ , సీనియర్ నాయకులు కన్నబోయిన ఓదెలు , జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి , పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు , ఉపాధ్యక్షులు కన్న కృష్ణ , బండ రమణారెడ్డి, దండు



కొమరయ్య, మాజీ కార్పొరేటర్లు పెద్దపల్లి జితేందర్, వంగల పవన్, సతీష్ ,దుర్శెట్టి అనూప్ , మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయ శ్రీ , అసెంబ్లీ కన్వీనర్ దూబల శ్రీనివాస్, లడ్డు ముందాడా,చిట్టి కరుణాకర్,అడిచెర్ల రాజు, తనకు సాయి,అవదుర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పహెల్గావ్,'ఆపరేషన్ సింధూర్'లో దాగివున్న అసలు నిజాలను బహిర్గతం చేయాలి

మహబూబాబాద్ మే 20(తెలంగాణ పత్రిక) పహల్గామ్ లో ప్రధానంగా పర్యాటకులను మతం ఆధారంగా దారుణంగా చంపడం కాశ్మీరీలతో సహా సమాజమంతా విస్తృతంగా ఖండించిందని, లోయలో పర్యాటకులను లక్ష్యంగా చేసుకుని జరిగిన ఈ ఉగ్రవాద దాడిని ఖండిస్తూనే, భద్రతా లోపాలతో సహా సంఘటనకు సంబంధించిన వివిధ ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య,ఏఐకేఎంఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న డిమాండ్ చేశారు. పహల్గామ్ హత్యలపై సమగ్రమైన ఉన్నత స్థాయి దర్యాప్తును చేపట్టి, నిందితులను చట్టం ముందుకు తీసుకురావాలనే ఆయన డిమాండ్ చేశారు. పార్టీ కేంద్ర కమిటీ పిలుపు మేరకు నెల్లికుదురు అంబేద్కర్ సెంటర్లో ఈరోజు జరిగిన ధర్నాలో వారు ప్రసంగిస్తూ ఈ దాడికి పాల్పడింది పాకిస్తానేనని మోదీ నేతృత్వంలోని ఆరెస్సెస్-బిజెపి ప్రభుత్వం మే 7వ తేదీ అర్ధరాత్రి తర్వాత పాకిస్తాన్ పాలిత కాశ్మీర్, పంజాబ్ (పాకిస్తాన్)లోని అనేక కేంద్రాలపై క్షిపణి దాడులను ప్రారంభించిందని,దీని తరువాత భారతదేశం, పాకిస్తాన్ రెండూ తీవ్రమైన సరిహద్దు దాడులను ప్రారంభించాయని, ఈ దాడులు భారతదేశం, పాకిస్తాన్ ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా లేని పూర్తి స్థాయి యుద్ధంగా మారే ప్రమాదంగా మారిందనివారు అన్నారు. రెండు దేశాల సరిహద్దు రాష్ట్రాలలో వినాశకర బెదిరింపులకు ఉభయ దేశాలూ పాల్పడ్డాయని అన్నారు.మే 10న సాయంత్రం 5 గంటల నుండి కాల్పుల విరమణ అమలులోకి వచ్చిందని,అయితే, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తొలుత కాల్పుల విరమణచేశాడని, ఈప్రకటన మోడీ ప్రభుత్వ లొంగుబాటును బహిర్గత పరిచిందని అన్నారు. మోడీ నేతృత్వంలోని ఆరెస్సెస్-బిజెపి ప్రభుత్వం సామ్రాజ్యవాదానికి విధేయులుగా ఉండే ఆరెస్సెస్ గత సంప్రదాయాన్ని ఇప్పటికీ ప్రభుత్వం పాటిస్తోందని నిరూపణయిందని వారు అన్నారు.ఈ దాడుల ప్రారంభం, జరిగినతీరు, కాల్పుల విరమణ ఒప్పందం, వీటిలో



సామ్రాజ్యవాద శక్తుల పాత్రతో సహా దేశ అన్నింటినీ బహిర్గత పరచాలన్నారు. విదేశీ శక్తులు ముఖ్యంగా అమెరికా పాత్రతో సహా అన్నింటినీ బహిరంగ పరచాలని డిమాండ్ చేశారు.పహల్గామ్ హత్యలపై పూర్తి స్థాయి, ఉన్నత స్థాయి విచారణ జరపాలనీ "ఆపరేషన్ సింధూర్" కు సంబంధించిన అన్ని వాస్తవాలనూ బహిర్గతం చేయాలని ఐలయ్య,వెంకన్నలు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో.పార్టీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న, పార్టీ డివిజన్ నాయకులు ఇరుగు నాగయ్యలు ప్రసంగించారు. ఈకార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు నక్క యాకయ్య, ఇరుగు అనిల్,నాగవెల్లి శ్రీను,ఎడ్ల మల్లయ్య, జక్కుల యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సేవలో మంత్రి పొన్నం ప్రభాకర్ ,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



వేములవాడ, మే,20, తెలంగాణ పత్రిక. దక్షిణ కాశీగా ప్రసిద్ధిగాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారిని మంగళవారం మంత్రి పొన్నం ప్రభాకర్ ,స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ,కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ,రాజన్న సిరిసిల్ల జిల్లా గ్రంథాలయం చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్ తో కలసి స్వామివారిని దర్శించుకొనేందుకు ఆలయంలోకి చేరుకున్న వీరికి ఆలయ అర్చకులు స్వస్తి వేద మంత్రాలతో స్వాగతం పలికినారుస్వామివారిని దర్శనానంతరం అర్చకులు వారిని ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేయగా..ఈవో వినోద్ శేష వస్త్రాలు కప్పి లడ్డు ప్రసాదాలు అందజేశారు.

# మల్బరీ సాగుకు అవసరమైన చర్యలు తీసుకోవాలి

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**
**- కోళ్లమద్దిలో పట్టుపురుగుల కేంద్రం పరిశీలన**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 20మల్బరీ సాగుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఉద్యానవన శాఖ అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. గంభీరావుపేట మండలం కోళ్లమద్ది గ్రామంలోని పట్టు పురుగుల పెంపకం కేంద్రంలోని ఆవరణ, మొక్కలు, బిల్డింగ్ మొత్తం మంగళవారం పరిశీలించారు ఈసందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడుతూ కోళ్లమద్ది గ్రామంలోని పట్టు పురుగుల పెంపకం కేంద్రం వినియోగంలోకి వచ్చేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ భూమి



మరియు చెట్లు అన్యాక్రానంతం కాకుండా చూడాలని సూచించారు ముందుగా నీటి సౌకర్యం కోసం బోర్ వేయించాలని పేర్కొన్నారు. పట్టు పురుగుల పెంపకం కోసం సన్నద్ధం కావాలని, రైతులకు ఉపయోగపడేలా



ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి లత, అధికారులు లోకేష్, జగన్, సత్యం తదితరులు పాల్గొన్నారు

# ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు కు పకడ్బందీ ఏర్పాట్లు

**-5840 విద్యార్థి విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరు**
**-సెల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు నిషేధం**
**-కలెక్టర్ రాహుల్ రాజ్**



మెదక్ జిల్లా ప్రతినిధి 19 మే (తెలంగాణ పత్రిక) ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు, నిర్వహణకుపకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆయా శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు, నిర్వహణ పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని అధికారులతో కలెక్టర్ సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు పరీక్ష కేంద్రాలను శుభ్రం చేయించాలని, తాగునీటి వసతి కల్పించాలని, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. వైద్య సిబ్బంది వద్ద మాత్రలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా పెట్టుకోవాలని, పరీక్షలు నిర్వహించే రోజుల్లో ఆర్టీసీ వారు సమయానుకూలంగా నడిపించాలని, ఎలక్ట్రిసిటీ అధికారులు విద్యుత్ కోతలు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. పరీక్ష పత్రాలు పోలీస్ బందోబస్తు మధ్య తరలించాలని, చీఫ్ సూపరింటెండెంట్ గదిలో సీసీ కెమెరా లు ఉండాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఉదయం మధ్యాహ్నం వేళల్లో ఇంటర్ పరీక్షలు ఉంటాయన్నారు.జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలకు చెందిన విద్యార్థులు ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు ఫస్ట్ ఇయర్ పరీక్షలకు 3,626మంది, సెకండ్ ఇయర్ పరీక్షలకు 2,214మంది విద్యార్థులు హాజరుకానున్నారు. మొత్తం 5840 మంది విద్యార్థి విద్యార్థులు ఇంటర్మీడియట్ పరీక్షలు రాయనున్నారని తెలిపారు.ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు ఈ నెల 22 వ తేదీ నుంచి వచ్చే నెల (జూన్ 1 వ తేదీ) దాకా ఉంటాయన్నారు. ఫస్ట్ ఇయర్ వారికి పరీక్షలు ఉదయం 9 గంటలకు మొదలై పగలు 12 గంటల దాకా, సెకండ్ ఇయర్ వారికి 2.30 గంటలకు మొదలై 5.30 గంటల దాకాచేపట్టనున్నారు. జిల్లాలో మొత్తం 22 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి అదనపు కలెక్టర్ భుజంగరావు,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి మాధవి, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, అదనపు ఎస్పీ మహేందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం కార్మికుల శ్రమ దోపిడీ చేసే విధంగా చట్టాలను మార్పు చేసిందని...

**- నూతనంగా తీసుకువచ్చిన లేబర్ కోడ్ లను రద్దు చేయాలని**
**- సిపిఎం ఆధ్వర్యంలో కార్మికుల నిరసన**



వెల్దుర్తి, మే 20, (తెలంగాణ పత్రిక):కేంద్ర ప్రభుత్వం కార్మికుల శ్రమ దోపిడీ చేసే విధంగా చట్టాలను మార్పు చేసిందని, నూతనంగా తీసుకువచ్చిన లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో కార్మికులు నిరసన కార్యక్రమం చేపట్టారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్లకార్డులు పట్టుకొని నిరసన కార్యక్రమం చేపట్టారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల చట్టాలను కాలరాస్తుందని ఆరోపించారు. కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26 వేలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పోరాడి సాధించుకున్న కార్మికుల చట్టాలను కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు గౌరీ లచ్చయ్య, ఎల్కపల్లి యాదగిరి, ఉప్పల యాదగిరి, సాయిలు, తదితరులు పాల్గొన్నారు

# కార్మిక చట్టాలను అమలు చేయాలి...

**- అధికారులకు ఏఐటీయూసీ వినతి**



మే 20 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం శతాబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను యధా విధంగా అమలు చేయాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు సుతారి రాములు, ప్రధాన కార్యదర్శి ఎండి ముక్రం డిమాండ్ చేశారు.మంగళవారం ఏఐటీయూసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా చేపట్టి అనంతరం వినతిపత్రం కలెక్టరెట్ లో అధికారులకు అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత బ్రిటిష్ పాలనలో స్వతంత్ర పోరాటమునకు ముందు నుంచి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడలుగా విభజించి పెట్టుబడిదారులకు కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ఉండే విధంగా అమలు చేయటానికి తీవ్రంగా ప్రయత్నిస్తుందని ఆరోపించారు.నాలుగు లేబర్ కోడ్స్ వల్ల ఎనిమిది గంటల పనికి బదులు 12 గంటలు కార్మికులు ఉద్యోగులు పనిచేయవలసి ఉంటుందన్నారు.అసంఘటిత రంగ కార్మికులైన బీడీ, అంగన్వాడి,ఆశ,హమాలి,మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు కనీస వేతనాలు అమలు లేవని సమాన పనికి సమాన వేతనం లేదని కేంద్ర ప్రభుత్వం వీరిని స్కీం వర్కర్లు గా గుర్తించడం లేదని సుప్రీంకోర్టు తీర్పును కూడా అమలు చేయడం లేదని విమర్శించారు.సమస్యలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంఘాలు, ఆల్ ట్రేడ్ యూనియన్ ల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మె మే 20న తలపెట్టినట్టు వారు తెలిపారు.కాశ్మీర్లో టూరిస్టులపై, అమాయక ప్రజలను ఉగ్రవాదులు దాడి చేసి చంపడం వలన మన సైనిక దళాలు యుద్ధ వాతావరణం బార్డర్లో నెలకొన్న దృష్ట్యా శాంతి వాతావరణం చర్చలు జరుగుతున్న సమయంలో కేంద్రంలోని కార్మిక సంఘాలు చర్చించి ఈ సమ్మె తిరిగి జూలై 9న చేపడతామని నిర్ణయించినట్లు తెలిపారు.అప్పటివరకు కేంద్ర ప్రభుత్వం కార్మిక సంఘాలతో చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని రాములు, ముక్రంలు డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం తరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నేతలు ఇరుగురాల భూమేశ్వర్, వెన్న మహేష్, రామిల్ల రాంబాబు, మునుగూరు హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# ఆధారాలు లేకుండా ఆరోపణలా??

**- బిజెపి నేతకు కౌంటర్ ఇచ్చిన ఆర్.పి.ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెడ్డి మల్ల శ్రీనివాస్**




సిరిసిల్ల టౌన్ మే 20 (తెలంగాణ పత్రిక)సిరిసిల్ల పట్టణం విద్యానగర్లోని సర్వే నంబర్ 525లో 121 చదరపు గజాల స్థలంపై బిజెపి పట్టణ మాజీ అధ్యక్షులు, సిరిసిల్ల మున్సిపల్ మాజీ చైర్పర్సన్ కుటుంబం పై చేసిన ఆరోపణలను ఆర్ పి ఐ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ రెడ్డి మల్ల శ్రీనివాస్, బీ ఆర్ ఎస్ నేత కత్తెర వరుణ్ తిప్పి కొట్టారు. సిరిసిల్లలో మంగళవారం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో శ్రీనివాస్ , వరుణ్ లు సుంకపాక మనోజ్ కుమార్, మునీర్, కూర శ్రీధర్, కాసర్ల పవన్, పంగ మధు, జిందం మహేందర్, వేముల గంగాధర్, రాహుల్, ఆడిచర్ల సాయి కృష్ణ తో కలిసి మాట్లాడారు. చెన్నారెడ్డి ప్రభుత్వ హయాంలో కూరగాయల మార్కెట్ స్థలం కోసం తమ పట్టా భూమిని మున్సిపల్ తీసుకుందని, దీనికి బదులుగా మునిసిపల్ 121 గజాల భూమిని తమకు ఇచ్చిందని శ్రీనివాస్ తెలిపారు. హైకోర్టు ఆదేశానుసారం మున్సిపల్ తమకు ప్రొసిడింగ్ ఇచ్చిందని వెల్లడించారు. దీనిపై ఎలాంటి ఆధారం లేకుండా నాగుల శ్రీనివాస్ అనే వ్యక్తి ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. సదరు భూమికి సంబంధించి పూర్తి ఆధారాలు డాక్యుమెంట్స్ ఎవిడెన్స్ తో సహా తమ వద్ద ఉన్నాయని తెలిపారు. ఇంకా ఎలాంటి ఆధారాలు కావాలన్నా తమ వద్దకు వస్తే చూపిస్తామని తెలిపారు. ప్రజలకు ఉపయోగకరమని భావించి తాము ఆ భూమిని ఇచ్చామని, తాము 9 గంటల భూమి మాత్రమే ఇవ్వగా నష్టపోవడం జరిగిందని పేర్కొన్నారు. 121 గజాల భూమిని తామే విక్రయించామని, దీనిపై ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయడం సరైనది కాదని అన్నారు. రాజకీయం చేయాలనుకుంటే ఇది పద్ధతి కాదని సూచించారు.

# అంగన్వాడి కేంద్రాలలో చదువు ప్రీస్కూల్ పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు...

**- హుజురాబాద్ ప్రాజెక్టు సిడిపిఓ సుగుణ..**



వీణవంక ప్రతినిధి, మే 20( తెలంగాణ పత్రిక) వీణవంక మండల కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో మంగళవారం హుజురాబాద్ ప్రాజెక్ట్ సిడిపిఓ ముఖ్య అతిథిగా హాజరై, అంగన్వాడి బడి బాటను, ఇంటింటి తిరుగుతూ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అంగన్వాడి కేంద్రాలు ప్రీస్కూల్ పిల్లలకు, తల్లులకు వరాలుగా మారాయని, అంగన్వాడీ కేంద్రాల్లో చదువు ప్రీస్కూల్ పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తల్లిదండ్రులకు వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా శిశు సంరక్షణలో భాగంగా అంగన్వాడీ కేంద్రాలను మరింత పటిష్టం చేసిందని, లబ్ధిదారులకు పౌష్టికాహారమైన పాలు, గ్రుడ్లు, బాలామృతం, కురుకురే ల వంటి నాణ్యమైన పదార్థాలను అందిస్తూ, రెండున్నర సంవత్సరాల వయసు కలిగిన పిల్లల నుండి ఆరు సంవత్సరాలు కలిగిన పిల్లలకు ఆటపాటలతో కూడిన, చదువును నేర్పిస్తూ, అలనా పాలన కేంద్రాలుగా వర్ధిల్లుతూ, ప్రశంసలు పొందుతున్న అంగన్వాడి కేంద్రాలకు పంపించి జ్ఞానవంతులుగా తయారు చేయడానికి తల్లిదండ్రులుగా మీ వంతు పాత్ర పోషించాలన్నారు. ఈ అంగన్వాడి బడిబాటలో వీణవంక సెక్టర్ సూపర్వైజర్ రమాదేవి, అంగన్వాడి టీచర్లు అన్నపూర్ణ, వినోద, శ్రావణి, ప్రీ స్కూల్ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆలయానికి నిధులు మంజూరు చేయాలని బండి సంజయ్‌కి వినతి

**- కొత్తపల్లి శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ కమిటీ సభ్యులు**



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మే 20 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామంలోని శ్రీ వేణు గోపాల స్వామి ఆలయ చైర్మన్ కమిటీ సభ్యులు మంగళవారం రోజున కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిశారు అనంతరం బండి సంజయ్ కుమార్ కి ఆలయ చైర్మన్ కమిటీ సభ్యులు గుడి ఫంక్షన్ హాల్ నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు దీనిపై సానుకూలంగా స్పందించిన బండి సంజయ్ కుమార్ రానున్న బడ్జెట్ లో నిధులు కేటాయించడానికి కృషి చేస్తానని తెలిపారు అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ అడగగానే ఆలయానికి నిధులు మంజూరు చేస్తానన్న బండి సంజయ్ కుమార్ కి ఆలయ కమిటీ సభ్యులతో పాటు గ్రామస్తుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కమిటీ సభ్యులతో పాటు బీజేపీ నాయకులు పెదురి పర్శగౌడ్,బీనమైన శ్రావణ్ యాదవ్, నవీన్ యాదవ్, మన్మోహన్ రెడ్డి, అఖిలేష్ యాదవ్ గ్రామస్థులు పవన్ గౌడ్ ఒన్నాల మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# ఉపాధ్యాయులు బోధన నైపుణ్యాలు మెరుగుపర్చుకోవాలి

**- మండల విద్యాధికారి గాయపు లింగారెడ్డి**



వర్ధన్నపేట, మే 20 (తెలంగాణ పత్రిక)మారుతున్న కాలానికి అనుగుణంగా ఉపాధ్యాయులు తమ బోధన నైపుణ్యాలను ఎప్పటికప్పుడు మెరుగుపరుచుకోవాలని పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి గాయపు లింగారెడ్డి అన్నారు. ఈరోజు నుండి ఐదు రోజులపాటు పర్వతగిరి మండలంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయని తెలిపారు పర్వతగిరి ఉన్నత పాఠశాలలో ప్రారంభమైన ఈ శిక్షణ శిబిరంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఐదు రోజులపాటు జరగనున్న ఈ శిక్షణ కార్యక్రమాలను ఉపాధ్యాయులందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎనిమిది మంది జిల్లా స్థాయిలో శిక్షణ పొందిన ఆర్పి ( రిసోర్స్ పర్సన్స్) లు మండల స్థాయిలో ఐదు సబ్జెక్టుల బోధన పైన శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంకపాక కాంప్లెక్స్ హెడ్మాస్టర్ ఏ బిక్షపతి, పర్వతగిరి కాంప్లెక్స్ హెడ్మాస్టర్ పాక రమేశ్ బాబు స్టేట్ ఆర్ పి శ్రీధర్, తెలుగు సబ్జెక్ట్ ఆర్ పి లు కిషోర్ నాగేశ్వర్ రావు ఇంగ్లీష్ సబ్జెక్ట్ ఆర్ పి లు వీరేందర్ , శ్రీధర్ మ్యాథ్స్ ఆర్ పి లు అరవింద్ కుమార్, పి ప్రసాద్, పరిసరాల విజ్ఞానం ఆర్ పి లు వి. సంపత్, బి. రాజు సీ ఆర్ పి లు, ఎమ్మార్సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీత లక్ష్మణ హనుమత్ సమేత ఆలయ పునరుద్ధరణ



మందమర్రి టౌన్ మే 20 (తెలంగాణ పత్రిక )ఊరు మందమర్రిలో 60 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీరామచంద్రస్వామి ఆలయం గ్రామ ప్రజలందరి సహకారంతో పునర్ నిర్మింపబడి ఈ నెల 19వ తేదీ నుండి 23వ తేదీ వరకు మహా కుంభ సంప్రోక్షణ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలు ప్రత్యేక పూజలు నిర్వహించబడతాయని ఆలయ గౌరవ అధ్యక్షులు కల్వకుంట్ల రామ్మోహన్రావు అర్చకులు తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ గౌరవాధ్యక్షులు రామ్మోహన్రావు మరియు ఆలయ పూజారి మాట్లాడుతూ ఊరు మందమరిలో 60 ఏళ్ల చరిత్ర కలిగిన శిథిలావస్థలో ఉన్నటువంటి సీతారామచంద్రస్వామి ఆలయాన్ని పునర్నిర్మించుకొని తిరిగి పూర్వ వైభవంతో ఈనెల 19వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చిన్న జీయర్ స్వామి చేతుల మీదుగా విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలు కల్యాణ మహోత్సవాలు మహాకుంభ అభిషేకం యజ్ఞాలు నిర్వహించబడతాయని తెలిపారు. ఐదు రోజుల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక పూజల్లో గ్రామ ప్రజలతో పాటు ఇతరులు పాల్గొని శ్రీరామచంద్రమూర్తి కృపకు పాత్రులు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవాధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు రాఘవేంద్రరావు అధ్యక్షులు పెద్ద లక్ష్మణ్ ప్రధాన కార్యదర్శి ఉప్పులోష శంకర్ లింగం కోశాధికారి పెద్ద సత్తయ్య లింగం రాజయ్య చంద్రయ్య నాగోల్ నారాయణ తదితరులు పాల్గొన్నారు

# ఐదు జిల్లాల గిరిజన శివ శక్తుల సమావేశం



సత్తుపల్లి, మే 20 (తెలంగాణ పత్రిక)విశ్వ హిందూ మహాసంఘ్ ఆధ్వర్యంలో మంగళవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం సరోజనపురం గ్రామంలో ఐదు జిల్లాల గిరిజన శివ శక్తుల సమావేశం విశ్వ హిందూ మహాసంఘ్ దక్షిణాది రాష్ట్రాల ఇంచార్జ్ మద్దిశెట్టి సామేలు ఆధ్వర్యంలోజరిగింది. ఈ సమావేశంలో కొన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గత ఆరు సంవత్సరాలుగా ఎండోమెంట్ కార్యాలయం నుండి దీప దూప నైవేద్య పథకం ద్వారా నెలసరి వేతనాలు ఇచ్చే విషయంలో జాప్యం జరుగుతుందని, కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, రాందాస్ అథవాలే, భారత ప్రభుత్వ మాజీ సలహాదారు రామ్ కుమార్ వాలియా, జాతీయ ఎస్టీ కమిషన్ నుండి ఎన్ని ఆదేశాలు వచ్చినా ఎండోమెంట్ డిపార్ట్మెంట్ జాప్యం చేస్తుందని, వచ్చే నెలలో గిరిజన పూజారుల సమస్యలపై హైదరాబాద్ మహానగరంలో ఎండోమెంట్ కార్యాలయం ముందు శాంతియుత నిరసన తెలుపుతామని విశ్వ హిందూ మహాసంఘ్ దక్షిణాది రాష్ట్రాల ఇంచార్జ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలగాని శ్రీనివాసరావు, పుట్ట బంతి హరిబాబు, రాజులపాటి ఐలయ్య, పొణక రాందాస్, సూరే సీతారాములు, ఊకే వెంకన్న, ఓరుగంటి రమేష్, భూక్యా రవి, ఈసం నాగలక్ష్మి, బొర్రా నాగమణి, కిన్నెర రామకృష్ణ, ధనసరి సారమ్మ, పూనెం సూరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పశువుల అక్రమ రవాణాకు... చెక్.!

- నియంత్రణకు జిల్లా సరిహద్దులో ఏడు చెక్ పోస్టులు ఏర్పాటు
- పశువుల రవాణా విషయంలో వెటర్నరీ డాక్టర్ నిబంధనలు పాటించాలి
- నిబంధనలను ఉల్లంఘిస్తే చట్ట ప్రకారం చర్యలు ప్పవు
- పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ

సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, మే20 (తెలంగాణ పత్రిక):సిద్ధిపేట పోలీస్ కమిషనరేట్ పరిధిలో పశువుల అక్రమ రవాణాను అరికట్టడానికి జిల్లా, సరిహద్దులో ఏడు చెక్ పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 24/7 నిరంతర పర్యవేక్షణలో వుండేవిధంగా ప్రత్యేక చెక్ పోస్టులలో పోలీసు, పశుసంవర్ధక శాఖ సిబ్బందితో షిఫ్ట్ ల వారిగా సమన్వయంతో విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ కోసం ముందస్తు చర్యలలో భాగంగా పశువుల రవాణా విషయంలో వివాదాలు తలెత్తకుండా ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా జంతువుల అక్రమ రవాణా, గోవధ విషయంలో నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పదని హెచ్చరించారు. ప్రధానంగా బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల రవాణా విషయంలో అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని, చట్టవిరుద్ధంగా ఆవులు, దూడలను రవాణా చేసేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. పశువులను రవాణాచేసే ప్రతి వాహనానికి తగు నిర్ధారిత ప్రమాణిక పత్రాలు (వాలిడ్ డాక్యుమెంట్స్) ఉండాలని స్పష్టం చేశారు. సరిహద్దు రాష్ట్రాల నుండి రవాణా అయ్యే పశువుల విషయంలోనూ నియమ, నిబంధనలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. సరైన పత్రాలు వారి వెంట ఉన్నాయనే విషయాన్ని పరిశీలించి అనుమతించాలని, అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకోవాలని చెప్పారు. పండుగల సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో సామాజిక మాధ్యమాల ద్వారా మత సామరస్యానికి భంగం కలిగించే విధంగా విద్వేషాలు, రెచ్చగొట్టే, అసభ్యకర పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు సోషల్ మీడియా మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా మతపెద్దలతో శాంతి సమీక్షా సమావేశాలు నిర్వహించి, భద్రతా పరంగా ఎలాంటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా, మత సామరస్యంతో జరుపుకునేలా అవసరమైన చోట్ల ముందస్తుగా పటిష్టమైన పోలీసు బందోబస్తు, కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా అక్రమ రవాణా



నియంత్రించేందుకు నిఘా విభాగం అప్రమత్తంగా వుంటుందని, చెక్ పోస్టుల తనిఖీలే కాకుండా జిల్లా కేంద్రంలో సైతం ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తారని అన్నారు. ఎవరైనా అక్రమ రవాణా చేస్తూ పట్టుబడితే వారి వాహనాలు సీజ్ సీజ్ చేస్తామన్నారు. జిల్లాలోని రంగదాంపల్లి ఎక్స్ రోడ్ , సిద్దిపేట రూరల్ పిఎస్, అనంతసాగర్ , అక్బర్ పేట ఎక్స్ రోడ్ , అనభేరి చెక్పోస్ట్ హుస్నాబాద్ , గుర్జకుంట క్రాస్ రోడ్ , వంటిమామిడి చౌరస్తా వద్ద చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్టు సీపీ అనురాధ తెలిపారు.

## మృతి చెందిన కుటుంబానికి ఆర్ధిక సహాయం



తెలంగాణ పత్రిక మే 20 దండేపల్లి దండేపల్లి మండలంలోని చెల్కగూడా గ్రామపంచాయతీలోని ఇప్పలగూడెం గ్రామానికి చెందిన తుమరం రామస్వామి ఇట్టావలి ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ 03-05-2025 శనివారం రోజున మరణించడం జరిగింది. ఇతనికి భార్య, నలుగురు చిన్నపిల్లలు ఉన్నారు. వీరికి సహాయార్థం తిప్పర్తి తిరుపతి , కొట్టె సత్తయ్య 25 కేజీల బియ్యం, పత్తిపాక శ్రీనివాస్ మరియు దాతల సహాయం నుండి వచ్చిన అమౌంట్ తో రెండు నెలలు సరిపడా నిత్యవసర సరుకులు వారి కుటుంబానికి మంగళవారం అందజేయడం జరిగినది. ఇలాంటివి మరెన్నో కార్యక్రమాలు చేయాలని ప్రజలు కోరుతున్నారు,,

## జీలుగు విత్తనాలు పంపిణి చేసిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్



సత్తుపల్లి, మే 20 (తెలంగాణ పత్రిక)సత్తుపల్లి మండలం, కాకర్లపల్లి గ్రామం లో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యం లో మంగళవారం సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ రైతన్నలకు జీలుగు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాగమయి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతీ ప్రభుత్వం అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు సంక్షేమ ప్రభుత్వం అని తెలిపారు. దేశం లో ఎక్కడ లేని విదంగా ఒక్క తెలంగాణ రాష్ట్ర%శీ% లోనే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి , రాష్ట్ర మంత్రి బట్టి , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల, పొంగులేటి, రాష్ట్ర మంత్రులు ఆధ్వర్యంలో రైతు సోదరులకు అద్భుతమైన పథకాలు అందిస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, అగ్రికల్చర్ ఏడి, సొసైటీ అధ్యక్షులు శివరాం ప్రసాద్, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, మాజీ ఎంపీపీ చల్లారి వెంకటేశ్వరరావు, కిలారి వెంకటేశ్వరరావు, కంచర్ల రమేష్, పువళ్ళ ఉమా, బేతిని బాబు, దొడ్డా సత్యం, పొదిలి మరేశ్వరరావు, పొదిలి శ్రీను, సొసైటీ కూరపాటి నాని, ఏవో, ఏఈవో, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతు సోదరులు, గ్రామస్తులు పాల్గొన్నారు

# ఆర్ అండ్ బి శాఖ నిర్లక్ష్యం రోజుకో ప్రమాదం !

- ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోని వైనం ?
- కాంట్రాక్టర్ల వత్తాసు పలుకుతున్న ఆర్ అండ్ బి శాఖ !
-లాభాల కోసం పోశారా! ప్రాణాలు తీయడానికి పోశారంటూ ? విమర్శలు



భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి మే 20 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం లోని అన్నపురెడ్డిపల్లి మండలంలో అబ్బుగూడెం నుండి సీతాయిగూడెం వరకు ఆర్ అండ్ బి శాఖ కొత్తగా నిర్మించిన బీటీ రోడ్లు కుంగిపోవటంతో నెలలో 10 యాక్సిడెంట్లు జరగటం నియోజకవర్గం లో సంచలనం సృష్టిస్తుంది. అబ్బుగూడెం పరిధిలోని మంగళవారం నాడు దమ్మపేట మండలంలోని ముష్టిబండ గ్రామానికి చెందిన రాసూరి నాగలక్ష్మి భర్త రాజులు కలిసి కొత్తగూడెం హాస్పటల్ కి వెళ్లే క్రమంలో ఇటువంటి ప్రమాదం జరిగిందని ప్రత్యక్ష సాక్షులు మీడియా ముఖంగా తెలిపారు. ఆర్ అండ్ బి శాఖ నిర్లక్ష్యనికి రోజుకో ప్రమాదం జరుగుతున్న పట్టించుకునే పరిస్థితి లేదని కాంట్రాక్టర్లకు వత్తాసు పలుకుటకే అధికార యంత్రాంగం పనిచేస్తుందని లాభాల కోసమా! ప్రాణాలు తీయడం కోసమా! బీటీ రోడ్లు నిర్మాణం జరుగుతున్నాయంటూ గ్రామంలో భారీ స్థాయిలో విమర్శలు కొనసాగుతున్నాయి. మండలంలోని ఓ రాజకీయ నాయకుడు అండతో నాశిరకం బీటీ రోడ్డు నిర్మాణం చేసిన కాంట్రాక్టర్ కు అధికారులు అన్ని రకాల సహకారం అందిస్తున్నారని నీటి ప్రవాహం ప్రదేశాలలో రోడ్డుకి భారీ స్థాయిలో సిమెంటు తూరలు( నీరు వెళ్లే



మార్గాలు) ఏర్పాట్లు చేసిన ప్రదేశంలో బీటీ రోడ్డు కుంగి పోవడంతో గుంతలు పడినట్లుగా ద్విచక్ర వాహనదారులకు గాని పాదచారులకు గాని తెలియటం లేదని అందువల్లనే ఇటువంటి ప్రమాదాలు తరచుగా చోటు చేసుకుంటున్నయని ఎన్ని వార్తల రాసిన అధికార యంత్రాంగం స్పందించే పరిస్థితి కనిపించడం లేదని ప్రాణాలు పోతే గాని పట్టించుకోరా అంటూ విమర్శలు బొగ్గ మంటున్నాయి.

### ప్రాణాలు తీయడం కోసమే రోడ్డు నిర్మాణాలు ?...

మండల పరిధిలోని అబ్బుగూడెం నుండి సీతాయిగూడెం వరకు కేంద్ర ప్రభుత్వం నిధులతో నిర్మించిన బిటి రోడ్డు నిర్మాణం సామాన్యుడు ప్రాణాలు తీయడం కోసమే బీటి రోడ్డు నిర్మాణం కొనసాగిందని అధికారులు సైతం అంగీకరిస్తున్నారని తరచుగా ప్రమాదాల జరిగినప్పటికీ స్పందించకపోవడం గల కారణం అదే అంటూ ఒప్పుకుంటున్న సందర్భాలు అనేకంగా ఉన్నాయని ఇటువంటి అధికారులను తక్షణమే విధుల నుండి బహిష్కరించాలని గ్రామాలలో భారీ స్థాయిలో ప్రచారాలు కొనసాగుతున్నాయి.

### కాంట్రాక్టర్లకు వత్తాసు పలుకుతున్న అధికార యంత్రం...

బీటు రోడ్డు నిర్మాణం నాశీరకం నిర్మించినప్పటికీ అధికారులు మాత్రం మా పరిధి కాదు. క్వాలిటీ కంట్రోల్ వారు చూసుకుంటారని మాట దాట వేయటం సర్వసాధారణమైంది. నిజానికి నిర్మాణం జరిగే




సందర్భంలో అధికార యంత్రాంగం తప్పనిసరిగా విధులు నిర్వహించాలని అటువంటి ప్రదేశంలో వర్కు సంబంధించిన అధికార యంత్రాంగం పనిచేయాలని రోడ్డు నిర్మాణం జరిగే సందర్భంలో అధికారులు లేకపోవడంతో కాంట్రాక్టర్ నాశిరకంగా నిర్మించి తూతూ మంత్రంగా పనులు చేపట్టి చేతులు దులుపుకోవడం జరిగిందని అందువల్లనే తరచుగా ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని అధికార యంత్రాంగం పై మండిపడుతున్నారు.

### ఎన్ని వార్తలు రాసిన మాకేంటి అంటూ ధీమా వ్యక్తం ?...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం లోని అన్నపురెడ్డిపల్లి మండలంలోని అబ్బుగూడెం నుండి సీతాయిగూడెం రహదారిపై అనేక కథనాలు తెలంగాణ పత్రిక ప్రచురించినప్పటికీ మాకు ఏమీ కాదులే ! మా పై అధికారులు మాకు అండగా ఉన్నారు. మమ్మల్ని ఎవరు ఏమి చేయలేరు ? ఎవరు ప్రాణాలు పోతే మాకేంటి మాకు జీతభత్యాలు వస్తున్నాయి కదా ! ఎవరికీ సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు . మేము ఇంతే ! మా పని ఇంతే ! అన్న ధీమాతో ఆర్ అండ్ బి శాఖ అధికారులు విధులను నిర్వహిస్తున్నట్లు స్పష్టత కనిపిస్తుంది. ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ పై, అధికార యంత్రాంగం పై చర్యలు తీసుకోవాలని వీరిని పూర్తిగా విధుల నుండి బహిష్కరించాలని మండల ప్రజలు కోరుకుంటున్నారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమం లో పాల్గొన్న ఎమ్మెల్యే మట్టా



సత్తుపల్లి, మే 20 (తెలంగాణ పత్రిక) సత్తుపల్లి మండల పరిధి సిద్దారం గ్రామంలో పెద్దలు గుత్త వసంత రావు, సుజాత ల నూతన గృహప్రవేశ కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సిద్దారం గ్రామ కాంగ్రెస్ నాయకులు, మట్టా చెన్నారావు, రామారావు, మధు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భక్తి ప్రపత్తులతో సంక్షేప రామాయణ హవనం

మందమర్రి టౌన్ మే 20 (తెలంగాణ పత్రిక ) అట్టహాసంగా మన్యుసూక్త అభిషేకం శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి రజతోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం భక్తి ప్రపత్తులతో సంక్షేప రామాయణ హవనం నిర్వహించడం జరిగింది. మిథిలా ప్రాంగణంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి పర్యవేక్షణలో సంక్షేప రామాయణ హవనం జరిగింది. ఈ సందర్భంగా జీయర్ స్వామి ప్రవచనాలు అందిస్తూ. బ్రహ్మ కోరిక మేరకు వాల్మీకి రామాయణం రాశారని చెప్పారు. 16 రకాల సద్గుణాలు కలిగిన మహాపురుషుడు శ్రీ రాముడు అయిన సందర్భంగా రామాయణం గ్రంథం రూపంలో లిఖించబడిందని జీయర్ స్వామి స్పష్టం చేశారు. యాగశాలలో శ్రీ మద్ రామాయణ మహా యాగం ప్రతి రోజూ నిర్వహిస్తున్నందున.. మిథిలా ప్రాంగణంలో ఉన్న దంపతుల కోసం ప్రత్యేకంగా సంక్షేప రామాయణ హవనం నిర్వహించడం జరుగుతుందని వివరించారు. 101 శ్లోకాలను వేద పండితులు సంక్షేపంగా పారాయణం చేస్తారని ఉద్బోధించారు. ఏడు కాండాలు. 24 వేల శ్లోకాలతో నిబిడీకృతమైన రామాయణంలో 5 వందల సర్గలు ఉంటాయని జీయర్ స్వామి వివరించారు. అనంతరం పంచామృతాలు, ఫలాలతో ఆంజనేయ స్వామికి అభిషేకం.. శ్రీ హనుమత్ కవచ హోమం జరిపారు.కార్యక్రమంలో యాజ్ఞికులు సముద్రాల శ్రీనివాస చార్యులు, అనంతచారీ, కుమారాచార్యులు, డింగరి కృష్ణ చైతన్య చార్యులు, శ్రీకాంతా చార్యులు, నవీన్ చార్యులు, నరసింహ చార్యులు, క్యాతన్ పల్లి మునిసిపల్ కమిషనర్ గద్దె రాజు, ఆలయ ధర్మకర్త దివంగత సురేందర్ రావు సతీమణి లక్ష్మి, కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.







## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కోటగిరి తెలంగాణ పత్రిక మే 20. కోటగిరి మండల పరిధిలోని కొత్తపల్లి,దేవుని గుట్ట గ్రామాలకు చెందిన కేతావత్ సూక్య నాయక్ 31వేయిల రూపాయలు, రేణి సాయికుమార్ 24 వేల రూపాయల చెక్కులను రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి స్వగృహంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.... అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి సీఎం రిలీఫ్ ఫండ్ పథకం కింద దరఖాస్తు చేసుకున్న వారికి చెక్కులను ఇవ్వడం జరిగిందన్నారు. చెక్కులు అందుకున్న లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డికి, రాష్ట్ర వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డికి రాష్ట్ర అగ్ర చైర్మన్ కాసుల బాలరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హంగర్గ మాజీ సర్పంచ్ ఏజాజ్ ఖాన్, ఎఎంసి మాజీ డైరెక్టర్ కోటగిరి సుదర్శన్ మండల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జీవన్ రెడ్డి పై ఎంఎల్ఏ సంజయ్ ఘాటు వ్యాఖ్యలు

- జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రెస్ మీట్

మే 20 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం జీవన్ రెడ్డి ఐదు సార్లు ఎమ్మెల్యే మూడు సార్లు ఎంపీ గా ఓటమికాంగ్రెస్ పార్టీ లో అత్యధికంగా ఓటమి పాలైనది జీవన్ రెడ్డి.గాంధీ భవన్ లో కూర్చొని ఇండిపెండెంట్ అంటున్నాడుజగిత్యాల అంటేనే నేను అంటే గతం లో పని చేసిన ఎమ్మెల్యేలు నేను ఏమి చేయలేదా.రాష్ట్రం లో ఎక్కడ లేని విధంగా డబుల్ బెడ్ రూం ఇండ్లు మంజూరు చేయించాను.ఎక్కడ లిఫ్ట్ ఇరిగేషన్ చెరువులను నింపే ప్రయత్నం చేయలేదు భూస్వాములు అని సంబోధిస్తున్నారు మేం ఏ అరాచకాలు చేయలేదు మమ్మల్ని ఎవరూ చంపలేదు మేం ఊరు విడిచి వెళ్ళలేదు మీడియా ముఖంగా శ్రీనన్న కొడుకు బిజెపి అభ్యర్థి అరవింద్ కు ఓటు వేయాలని చెప్పలేదా 2014 లో నైతికంగా గెలుపు నాదే ఏ నాడు అధికారం కోసం పాకులడలేదు.ఇదే చివరి సారి అని చేపితే గెలిపించారు.2018 లో ప్రజలు నన్ను కుటుంబ సభ్యుడిగా అనుకుని భారీ మెజార్టీ తో గెలిపించారు.జెఎన్టీయూ నాచుపల్లి గుట్టలో న్యాక్ టిఆర్ నగర్ గుట్టల్లో పెట్టిండ్లు.సరైన రోడ్లు కూడా లేవు నేను కాపాడిన అని చెబుతున్నారు భూములు ఏం కాపాడారో చెప్పాలి సేవ చేసే కుటుంబం నుండి వచ్చాను.ఎవరు ఏ అభివృద్ధి చేశారో జగిత్యాల ప్రజలు చూసే జీవన్ రెడ్డిని ఓడగొట్టారు నన్ను గెలిపించారు.జీవన్ రెడ్డి అనుచరులు సోషల్ మీడియా లో అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు నేను అలాంటివి సహించను సహనం కోల్పోయి జీవన్ రెడ్డి మాట్లాడుతున్నారు. ప్రజలు ఒప్పుకోరు.ఎమ్మెల్యే గా ఓడిపోయిన కూడా ఎంపీ



ఎన్నికల్లో ఓటమి పాలైనారురాష్ట్ర, దేశ అభివృద్ధికి సలహాలు ఇవ్వండి హుందా తనం కోల్పోవద్దు.ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల పట్టణంలో అస్తవ్యస్తంగా

# డ్రైనేజీ వ్యవస్థ...

**పందుల సంచారం.. దోమల బెడద... తీవ్ర ఇబ్బందులు పడుతున్న 16 వార్డ్ ప్రజలు..**



మురికి కాలవలో పందులు



నీటి నిల్వలో పందుల వీరవిహారం



డ్రైనేజీని పూడ్చేసిన కాంట్రాక్టర్

జగిత్యాల పట్టణం(తెలంగాణ పత్రిక) జగిత్యాలపట్టణ కేంద్రంలో డ్రైనేజీ అస్తవ్యస్తంగా మారింది. జగిత్యాల పట్టణ పరిధిలోని 16వ వార్డులో గల పాత ధర్మపురి రోడ్డులో ఉన్న నల్ల పోచమ్మ టెంపుల్ దగ్గర ఉన్న డ్రైనేజీనికొందరు కాంట్రాక్టర్లు వాళ్లఅవసరాల కోసం డ్రైనేజీని ఇష్టాను సారంగా పూడ్చడం వల్ల మురికి నీరంతా బయటకు వెళ్లే మార్గం లేకపోవడంతో మురికి నీరంతా అక్కడే నిలిచి దుర్గంధం వెదజల్లుతుంది. దీంతోనివాస సముదాయాల మధ్య డ్రైనేజీ నీరు చేరి మురికి కూపంలా మారింది. దీంతో దుర్గంధం, దుర్వాసనలతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ మురుగునీటిలో పందులు సంచరిస్తుండటంతో దుర్గంధం వెదజల్లుతుంది. దోమలు కుప్పలు కుప్పలుగా పెరుగుతున్నాయి. దీంతో అనారోగ్యం బారిన ఎక్కడ పడతామోనని వార్డు ప్రజలు భయపడుతున్నారు.

అలాగే డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని అధికారులకు, ప్రజా ప్రతినిధులకు అనేక సార్లు విన్నవించుకున్నా పట్టించుకోవడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. మున్సిపల్ అధికారులు వార్డు ప్రజలు అనారోగ్యం బారిన పడక ముందే ఈ డ్రైనేజీని క్లీన్ చేసి మురికి నీరు వెళ్లేలా క్లియర్ చేయాలని వార్డు ప్రజలు కోరుతున్నారు.

# కొండగట్టు లో వైభవంగా ప్రారంభమైన పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు..





**మల్యాల20 మే తెలంగాణ పత్రిక:** జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేటలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమైయ్యాయి. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాలకు మొదటి రోజు భద్రాచలం శ్రీసీతారాముల తలంబ్రాలు పటువస్త్రాలు హనుమాన్ జయంతి శోభాయాత్ర వై జంక్షన్ నుంచి స్వామివారి ఆలయం వరకు కన్నుల పండుగగా సాగింది. భద్రాచలం నుంచి వచ్చిన పట్టు వస్త్రాలు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అంజన్నకు భద్రాద్రి ప్రధాన అర్చకులు పూజలు చేసి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా మూడు రోజుల పాటు యాగశాలలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు అర్చకులు తెలిపారు.

గురువారం జరిగే పెద్ద జయంతి ఉత్సవాలకు స్వామి వారికి చందన అలంకంరణ,పల పంచామృతాభిషేకం, పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. దీక్ష విరమణ కోసం హనుమాన్ మాలధారులు భారీగా కొండపైకి తరలి వస్తున్నారు. కొండంతా రామనామస్మరణతో మారు మోగుతోంది. వివిధశాఖల అధికారులు, సిబ్బంది నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. పోలీస్‌సిబ్బంది బందో బస్తు నిర్వహిస్తున్నారు. ప్రత్యేకక్యూ లైన్ల ద్వారా కళ్యాణకట్ట, కోనేరు,ఆలయంలోకి భక్తులు వెళ్ళి స్వామి వారిని దర్శిం చుకోవడానికి అన్నిఏర్పాట్లు చేశారు. మూడు రోజులపాటు సంస్కృతిక కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ శ్రీకాంత్ రావు,భద్రాచలం సీతారామచంద్ర ఆలయం ఈవో రమాదేవిఅర్చకులు జితేంద్రప్రసాద్‌చిరంజీవి, కపిందర్, అధికారులు సునీల్,ఉమామహేశ్వర్, శ్రీనివాస్, చంద్రశేఖర్, కాంగ్రెస్ నాయకులు ఏఎంసి చైర్మన్ బత్తినిమల్లేశ్వరిశ్రీనివాస్,ముత్యం శంకర్, దారం ఆదిరెడ్డి, వెల్మ లక్ష్మారెడ్డి, రాజా నర్సింగ్‌రావు, మ్యాక లక్ష్మణ్, శనిగారపు తిరుపతి, నేరెళ్ళ సతీష్ రెడ్డినక్క అనిల్, కటకం వినయ్, కోరేపు వెంక టేష్, కంటే అరుణ్, బండి రవి తదితరులు పాల్గొన్నారు.

# వేగంగా హై స్పీడ్ ట్రైన్స్...



గాంధీనగర్, : గత కొన్నేళ్లుగా భారత రైల్వే వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. వందే భారత్, హై స్పీడ్ రైల్, మెట్రో వంటి అత్యాధునిక రైళ్లు ఒక్కొక్కటిగా పట్టాలపైకి ఎక్కి ప్రయాణికులకు సౌకర్యవంతమైందే కాకుండా వేగవంతమైన ప్రయాణాన్ని అందిస్తున్నాయి. ఢిల్లీ నుండి వారణాసి దూరం 840 కి.మీ. ప్రస్తుతం ఈ మార్గంలో రైలులో ప్రయాణించడానికి దాదాపు 12 గంటలు పడుతుంది. ఢిల్లీ–వారణాసి హై స్పీడ్ రైలు కారిడార్ పనులు 2029 నాటికి పూర్తవుతాయి. దీని మొత్తం వ్యయం రూ.43 వేల కోట్లుగా అంచనా వేస్తున్నారు. అయితే వారణాసి నగరం వరకు ఈ మార్గంలో పనులు పూర్తయిన తర్వాత, ఈ మార్గంలో ప్రతిరోజూ 18 రైళ్లు నడుస్తాయని తెలుస్తోంది. ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల మధ్య ప్రతి 47 నిమిషాలకు ఒక బుల్లెట్ రైలు నడుస్తుంది. ఢిల్లీ నుండి వారణాసితో సహా ఉత్తరప్రదేశ్‌లోని అనేక నగరాలకు చేరుకోవడం సులభం అవుతుంది. అంతేకాకుండా దేశవ్యాప్తంగా ప్రధాన రైల్వే స్టేషన్లను ఎయిర్‌పోర్టుల తరహాలో అభివృద్ధి చేస్తోంది కేంద్ర ప్రభుత్వం. ఈ నేపథ్యంలోనే దేశంలో బుల్లెట్ రైళ్లు పరుగులు తీయనున్నాయి. ముందుగా ముంబై- అహ్మదాబాద్ మధ్య బుల్లెట్ రైల్వే కారిడార్ శరవేగంగా రూపుదిద్దుకుంటోంది. ఈ క్రమంలోనే భారతదేశ తొలి హైస్పీడ్ రైలు తయారీకి రంగం సిద్ధం అయింది. ఈ క్రమంలోనే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పార్లమె ంటరీ నియోజకవర్గం వారణాసి నుండి రాజధాని న్యూఢిల్లీకి బుల్లెట్ రైలును నడపడానికి భారత ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఢిల్లీ నుండి దాదాపు 840 కి.మీ దూరంలో ఉన్న వారణాసికి ప్రయాణం అంత సులభం కాదు. రైలు అయినా, బస్సు ప్రయాణం అయినా, రోడ్డు ప్రయాణం అయినా, వారణాసి చేరుకోవడం అలసిపోయేలా చేస్తోంది. విమాన ఛార్జీలు ఖరీదైనవి కాబట్టి, అందరూ దీనిని ఉపయోగించుకోలేరు. ఇప్పుడు బుల్లెట్ రైలులో కేవలం మూడున్నర గంటల్లోనే ప్రయాణాన్ని పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. బుల్లెట్ రైలు ఉత్తరప్రదేశ్‌కు ఒక వరం లాంటిది. మీడియా కథనాల ప్రకారం, ఢిల్లీ నుండి వారణాసి వరకు బుల్లెట్ రైలు త్వరలో పరుగులు పెట్టనున్నట్లు తెలుస్తోంది. అయితే ఢిల్లీ–వారణాసి మధ్య ప్రయాణాన్ని కేవలం మూడున్నర గంటల్లో పూర్తి చేయవచ్చు. రెండు నగరాల మధ్య 12 స్టేషన్లు ఉంటాయి. ఈ రైలు ఢిల్లీలోని హజ్రత్ నిజాముద్దీన్ స్టేషన్ నుండి ప్రారంభమై నోయిడా సెక్టార్ 146, జెవార్ విమానాశ్రయం, మధుర, ఆగ్రా, ఎటావా, కన్నౌజ్, లక్నో, రాయ్ బరేలి, ప్రతాప్‌గఢ్, ప్రయాగ్‌రాజ్, భడోహి మీదుగా వారణాసిలోని మండుదిహ్ స్టేషన్‌కు వెళ్తుంది. బుల్లెట్ రైలు కోసం ఢిల్లీలోని సరాయ్ కాలే ఖాన్‌లో కొత్త భూగర్భ స్టేషన్‌ను నిర్మిస్తున్నారు. దీని కోసం 15 కి.మీ సొరంగం సిద్ధం చేస్తున్నారు. అదే సమయంలో, యూపీ రాజధాని లక్నోలోని బుల్లెట్ రైలు స్టేషన్ అవధ్ క్రాసింగ్ సమీపంలో ఉంటుంది.

# ఓల్డ్ సిటీ మెట్రో పరిహారం కోసం 212 కోట్లు



హైదరాబాద్, : ఓల్డ్ సిటీ ప్రజల చిరకాల స్వప్నం సాకారం కాబోతోంది. మెట్రో రైలు పరుగులు పెట్టేందుకు మార్గం సుగమం అవుతోంది. ఎంజీబీఎస్ నుండి చంద్రాయణగుట్ట వరకు 7.5 కిలోమీటర్ల మార్గంలో మెట్రో రైలు విస్తరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్ మెట్రో లిమిటెడ్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి విస్తరణ పనుల పురోగతిని సమీక్షించి, స్థల సేకరణ వేగంగా సాగుతోందని వెల్లడించారు. మొత్తం ఈ మార్గంలో 1100 ప్రభావిత ఆస్తులు ఉండగా, ఇప్పటి వరకు 205 ఆస్తులకు చెక్కుల పంపిణీ జరిగిందని, ఆయా ఆస్తులకు సంబంధించిన రూ. 212 కోట్ల నష్టపరిహారం ఇప్పటికే చెల్లించడం జరిగిందని ఎన్వీఎస్ రెడ్డి వెల్లడించారు. ప్రభావిత ఆస్తుల యజమానులు స్వచ్ఛందంగా స్పందించి ప్రభుత్వం నిర్ణయించిన నష్టపరిహారాన్ని ఆమోదించి ముందుకు వచ్చి తమ ఆస్తులను మెట్రో మార్గం కోసం ఇచ్చారని ఆయన తెలిపారు. ప్రజల సహకారం లేకుండా ఈ ప్రాజెక్టు ముందుకు సాగడం కష్టమని ఆయన అన్నారు. ఈ మార్గంలో ఇరువైపులా చిక్కుముడులుగా ఉన్న కొన్ని క్లిష్టమైన విద్యుత్, టెలిఫోన్ కేబుళ్లను అత్యంత అప్రమత్తంగా తొలగించి తమ ఇంజినీరింగ్ సిబ్బంది మార్గాన్ని సుగమం చేసారని మెట్రో ఎండీ వెల్లడించారు. మెట్రో అధికారులతో పాటు, రెవిన్యూ, పోలీస్ పర్యవేక్షణలో మెట్రో మార్గం విస్తరణ పనులు చురుకుగా సాగుతున్నాయి. ఇప్పటికే రోడ్డు విస్తరణ కోసం పలు భవనాలు, కట్టడాలను కూల్చివేసి, అవశేషాలను తొలగించడం జరిగిందని చెప్పారు. ఈ మార్గంలో ట్రాఫిక్ సమస్యను తగ్గించడానికి రోడ్డు విస్తరణ ఎంతో అవసరమని అధికారులు తెలిపారు. సున్నితమైన కట్టడాలకు ఎటువంటి ముప్పు కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఎన్వీఎస్ రెడ్డి స్పష్టం చేశారు. రంజాన్ సందర్భంగా విస్తరణ పనుల వేగం కొంత తగ్గినప్పటికీ, ఇప్పుడు అవి మళ్ళీ పుంజుకుని సజావుగా సాగుతున్నాయని ఆయన తెలిపారు. పాతనగరంలోని చారిత్రాత్మక కట్టడాలకు ఎటువంటి నష్టం జరగకుండా, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి మెట్రో పిల్లర్ల నిర్మాణం చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు.

# రంగస్థల నటరాజు 'గోపరాజు'



రంగస్థలంలో రాణించి బుల్లితెర.. ఆపై వెండితెరపై అలరిస్తున్న క్యారెక్టర్ ఆర్టిస్టులు చాలామంది ఉన్నారు. 65 సినిమాల్లో నటించినా నేటికీ నాటకరంగ ప్రస్థానాన్ని వదలకుండా వెండితెరపై తన మార్కు నటన ప్రదర్శిస్తున్న నటులు గోపరాజు రమణ. గంభీరమైన కంఠం.. నిండైన విగ్రహం.. ఆజానుబాహుడైన ఆయన్ను చూడగానే 'మిడిల్‌క్లాస్' సమాజం కనబడుతుంది. టాలీవుడ్ హీరోలకు తండ్రిగా ఆయన తన నట ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు. మాటలో స్పష్టత, వాచకంలో విభిన్నత, అహర్యంలో జీవించేతత్వం.. మాటలో మాధుర్యం.. నటనలో వైవిధ్యంతో టాలీవుడ్‌లో ఫాదర్ రోల్‌కు కేరాఫ్‌గా ఆయన నిలుస్తున్నారు.

73 ఏళ్ల వయస్సులోనూ ఆయన తనకు వచ్చిన పాత్రల్లో నటిస్తూ నటనలో సరికొత్త వైవిధ్యాన్ని ప్రదర్శిస్తూ ముందుకు సాగుతున్నారు. ఆయన నటించిన సినిమాలు సింహభాగం బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచినవే. గుంటూరు జిల్లా తెనాలి మండలం కొలకలూరు గ్రామాని కి చెందిన గోపరాజు యజ్ఞేశ్వర వెంకట రమణమూర్తి (గోపరాజు రమణ). రంగస్థల, బుల్లితెర, వెండితెర నటుడిగా తెలుగు రాష్ట్రాల ప్రజలకు ఆయన సుపరిచితులు. ఆయన గ్రహణం (2004)లో వచ్చిన సినిమాతో క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా రంగ ప్రవేశం చేశారు. ఆయన జీవితాన్ని మలుపు తిప్పిన చిత్రం మిడిల్‌క్లాస్ మెలోడీస్ (2020).

ఈ చిత్రం ఆయనకు మంచి పేరు తెచ్చిపెట్టింది. 'అశోక వనంలో అర్జున కళ్యాణం' సినిమాలో నటన కూడా బాగా మెప్పించింది. సినిమాల్లో నటించక ముందు అనేక నాటకాల్లో నటించారు.

**మిడిల్‌క్లాస్ మెలోడీస్‌తో సరికొత్త గుర్తింపు:** మిడిల్‌క్లాస్ మెలోడీస్ సినిమాలో ఆనంద్ దేవరకొండ తండ్రిగా కొండలరావు పాత్ర అదరగొట్టేశారు. అద్భుత నటనతో మధ్య తరగతి ప్రజల వెతలను జొప్పించారు. 1996లోనే ఇండస్ట్రీలోకి వచ్చి చాలా సినిమాల్లో నటించారు. కానీ తనకు తగ్గ పాత్ర రాలేదు. మిడిల్ క్లాస్ మెలోడీస్ మాత్రం ఆయన దశను, దిశను మార్చేసింది. ఆ సినిమా నుంచి ఆయన బాగా బిజీ అయిపోయారు. 73 సంవత్సరాల వయస్సులోనూ ఆయన నటుడిగా బిజీగా ఉన్నారు. పాఠశాల విద్య స్థాయిలోనే తన కెరీర్‌ను నటుడిగా నాటక రంగంలో ప్రారంభించారు. తెలుగు మాస్టారు పిన్నక వెంకటేశ్వరరావు ప్రోత్సహించటంతో.. పాఠశాలలో లోయర్, హయ్యర్ విభాగాల్లో పోటీలు జరిగేవి. తొలి ప్రదర్శనతోనే రమణ బహుమతిని అందుకోవటంతో మాస్టారు మరింతగా ప్రోత్సహించారు. ఆ తర్వాత ఆవుల సాంబశివరావు రాసిన 'మానవుని అడుగుజాడల్లో' నాటకంలో 'విష్ణుమూర్తి'గా నటించి మెప్పించారు. ఇందులో నటనకు ఆయన ఉత్తమ బహుమతి కూడా లభించింది. 1967లో బాలానంద సంఘం నల్లకుంట అనే నాటక సంస్థలో చేరి అక్కడ సక్కుబాయి, స్ట్రైక్, పాలిష్ భయ్యా వంటి నాటకాల్లో నటించారు. ఆ తర్వాత కాలంలో ఆలిండియా రేడియోలో అనేక నాటకాల్లో కూడా పాల్గొన్నారు. 1994 నుంచి టెలివిజన్ రంగంలో నటించడం ప్రారంభించారు. బామ్మ గారి మరచెంబుతో ప్రారంభించి పద్మవ్యూహం, ముద్దమందారం, మహాలక్ష్మి, చిన్న కోడలు %ొ% ఇలా పలు సీరియల్లలో తనదైన ప్రత్యేక ముద్ర వేసుకున్న క్యారెక్టర్ నటుడు గోపరాజు రమణ.

**ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూనే..:** %రమణ కుటుంబం తాతముత్తాతల నుంచి కరణీకం చేసేవారు. ఇదే వారసత్వాన్ని ఆయన కూడా అందుకున్నారు. రెండో అక్క తెలుగు పండితురాలు కావటంతో ఆమె కూడా నాటకాలను ప్రోత్సహించేవారు. అంబి, పురుషోత్తముడు, నేరస్తుడు ఎవడు? వంటి ఏకాంకిక నాటికలను మూడో అక్కయ్య, అన్నయ్యతోపాటుగా ఆయనతోపాటుగా చదువుకునే మరికొందరు మొత్తంగా 10 మందికిపైగా ఒక బృందంగా ఏర్పడి నాటకలు, నాటిక ప్రదర్శనలు మూడేళ్లపాటు చేశారు. ఆ తర్వాత అక్క హైదరాబాద్‌కు ఉద్యోగం రీత్యా వెళ్లిపోయారు. ఆయన చదువుకు ఆటంకం ఏర్పాటుతుందని భావించి తనతోపాటు హైదరాబాద్ తీసుకెళ్లారు. 1964లో నల్లకుంట బాలానంద సంఘంలో చేర్పించారు. అక్కడ జమ్మలమడక పూర్ణచంద్రరావు (సెక్రటరీగా) నిరంతరం నాటకాలు వేస్తుండేవారు. దసరా, ఇతర పండుగల సమయంలో నాటక ప్రదర్శనలు బాగా జరిగేవి. దసరా కాంపిటేషన్‌లో 'పాలిష్‌బయ్య' నాటిక ప్రదర్శించగా ఆయనకు ఉత్తమ విలన్ అవార్డుకు ఎంపికయ్యారు. రేడియో అక్కయ్య, అన్నయ్య గారి ఇంటి వద్ద కాంపిటేషన్స్ జరిగేవి. టాం షాయర్ ఇంగ్లీష్ నాటకం తెలుగు ధారావాహిక, సక్కుబాయి వంటి వాటిలో నటించారు. ఆ తర్వాత 1969లో కొలకలూరు తిరిగి వచ్చేశారు. 1970లో కరణికం పరీక్ష రాయగా రెవెన్యూ విభాగంలో గ్రామాధికారిగా ఉద్యోగం వచ్చింది. ఉద్యోగం చేస్తూనే, తోటి మిత్రులు, గ్రామ ప్రజలు ప్రోత్సాహంతో మళ్లీ నాటక ప్రదర్శనలు ప్రారంభించారు. అప్పట్లో ఏడాదికి మూడు నుంచి నాలుగు వరకూ ప్రదర్శనలు ఇచ్చేవారు. 1984 ప్రాంతంలో శివరాత్రి, ఇతర పండుగల సమయంలో నాటక ప్రదర్శనలు చేసేవారు. అప్పట్లో తలో కొంత చందాలు వేసుకుని వీటిని నిర్వహించేవారు. ఒక్కోసారి మిగతా కళాకారులకు ఇవ్వాల్సిన మొత్తాల కోసం ఉంగరాలు తాకట్టు పెట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి. **'శ్రీ సాయి ఆర్ట్స్ కొలకలూరు'తో..:** అనంతరం 'శ్రీ సాయి ఆర్ట్స్ కొలకలూరు' కళాపరిషత్‌ను రమణ 1990లోనే ఏర్పాటు చేశారు. ఆరిశెట్టి శివన్నారాయణ నాటక రచనలు చేస్తే వీరి దర్శకత్వంలో తన రెండో కుమారుడు విజరు, మరి కొంతమంది కళాకారులతో 2008 వరకు వందలాది ప్రదర్శనలు ప్రదర్శించారు. ఆ తర్వాత నుంచి విజరు సంస్థ బాధ్యతలను నిర్వహిస్తున్నారు. విజరు దర్శకత్వంలో 15 నాటికలు, ఆరు నాటకాల్లో ఆర్టిస్ట్‌గా రాణించి ఉత్తమ నటుడు నంది కైవసం చేసుకున్నారు. **వెండితెరపై 'మిడిల్‌క్లాస్'కు ప్రతిరూపం:** వెండితెరపైకి వచ్చి 'గ్రహణం' 'మాయాబజార్', 'గోల్కొండ హైస్కూల్', 'అష్టాచెమ్మా', 'గౌతమీపుత్ర శాతకర్ణి' వంటి సినిమాల్లో చిన్న చిన్న పాత్రల్లో కనిపించారు. ఆ పాత్రలు ఆయన ఆశించినంత ఫలితాన్ని అందించలేకపోయాయి. 'మిడిల్‌క్లాస్ మెలొడీస్' సినిమాలోని కొండలరావు పాత్ర ఆ లోటు భర్తీ చేసి, ఆయన గురించి అటు చిత్ర పరిశ్రమ– ఇటు ప్రేక్షకులు చర్చించుకునేలా చేసింది. దాని తర్వాత వరుస అవకాశాలు అందుకున్నారు. 'ఎఫ్ 3' 'బెదురులంక 2012' రంగబలి, జనక అయితే గనక, స్వాగ్, కమిటీ కుర్రాళ్ళు, ఇలా ఎన్నో చిత్రాల్లో విభిన్న పాత్రలతో సందడి చేశారు.



## హీరో హీరోయిన్ మధ్య పారితోషికాల్లో ఎందుకంత వ్యత్యాసం..?

'ఏమాయ చేశావే' చిత్రంతో ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చి మొదటి సినిమాతోనే ప్రేక్షకులను మాయ చేసింది సమంత. ఆ తర్వాత వరుస సినిమాలతో అనతికాలంలోనే అగ్ర కథానాయికగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. తెలుగు, తమిళం భాషల్లో వరుసగా సినిమాలు చేస్తూ బిజీ బిజీగా మారిపోయింది. అయితే, నాగచైతన్యతో విడాకులు, మయోసైటిస్ కారణంగా కాస్త సినిమాలకు బ్రేక్ ఇచ్చిన సామ్.. ఇప్పుడిప్పుడే మళ్లీ ఫామ్‌లోకి వచ్చింది. వరుస ప్రాజెక్టులతో బిజీగా మారిపోయింది. టాలీవుడ్‌లో సమంత సినిమా వచ్చి రెండేళ్లవుతోంది. చివరిసారిగా విజయ్ దేవరకొండతో కలిసి 'ఖుషి' చిత్రంతో పలకరించిన ఈ బ్యూటీ ప్రస్తుతం 'మా ఇంటి బంగారం' అనే మూవీ చేస్తోంది. అలాగే నెట్‌ఫ్లిక్స్‌లో 'రక్త్ బ్రహ్మాండ్' అనే ప్రాజెక్ట్‌లోనూ భాగమైంది. ఇవి కాకుండా 'శుభం' అనే సినిమా నిర్మిస్తోంది. తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌కు హాజరైన సామ్.. హీరో హీరోయిన్ల మధ్య పారితోషికం వ్యత్యాసంపై పెదవి విప్పింది. ఈ విషయంలో హీరోయిన్స్ ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నట్లు చెప్పింది. హీరోలు, హీరోయిన్లు ఒకేలా కష్టపడుతున్నప్పటికీ పారితోషికాల్లో మాత్రం ఎందుకు ఇంత వ్యత్యాసం..? అని ప్రశ్నించింది. 'నేను చాలా సినిమాల్లో నటించాను. హీరోలతో సమానంగా వర్క్ చేశాను. కానీ, మాకిచ్చే రెమ్యునరేషన్ మాత్రం ఒకేలా ఉండేది కాదు. కొన్ని పెద్ద సినిమాల్లో హీరో పాత్ర కీలకంగా ఉంటుంది. పైగా తనే జనాల్ని థియేటర్‌కు రప్పించగలడు. అలాంటి వాటిని నేను అర్థం చేసుకోగలను.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8341110 143

## ఘనంగా భానోత్ శంకర్ నాయక్ 58వ, జన్మదిన వేడుకలు



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మే 20. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో మహబూబాబాద్ మాజీ శాసన సభ్యులు బానోత్ శంకర్ నాయక్ 58 వ, జన్మదిన వేడుకలు ఘనంగా భారత రాష్ట్ర సమితి మండల పార్టీ ఆధ్వర్యంలో నూతనోత్సవంతో, పార్టీ కార్యకర్తల సందడి, కేరింతల, మధ్యన మహా ఆనందోత్సవాలతో నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, తదుపరి 10 కేజీల కేక్ కట్ చేసి, వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే భానోత్ శంకర్ నాయక్ పాల్గొనగా, వారితోపాటు మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, మండల వైస్ ఎంపీపీ, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్ లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఖాజాపూర్ గ్రామంలో విషాదం



చిన్న శంకరంపేట మే 20 (తెలంగాణ పత్రిక ) చిన్న శంకరం పేట మండలం ఖాజాపూర్ గ్రామానికి చెందిన ప్రవీణ్ గౌడ్ (27) సంవత్సరాలు తనకు రెండు సంవత్సరాల కుమారుడు ఉన్నాడు ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు ఎప్పటిలాగే సోమవారం ఉదయం ఆటో తీసుకుని రామయంపేట్ కు వెళ్లాడు రాత్రి కూడా తిరిగి రాకపోవడంతో మంగళవారం ఉదయం కుటుంబ సభ్యులు వెతకగా రామయంపేట్ మల్లన్న గుట్ట దగ్గర రోడ్డుపై ఆటోలో ప్రాణాలు కోల్పోయి జీవచ్ఛంగా పడి ఉన్నాడు పోలీసులు కేసు ఫైల్ చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం ఏరియా హాస్పిటల్ కి తరలించారు కుటుంబ సభ్యుల రోదనలతో గ్రామంలోవిషాద ఛాయలు నెలకొన్నాయి కళ్ళముందే కొడుకును కోల్పోయిన తండ్రి ఆవేదన చూసి గ్రామస్తులు కంటతడి పెట్టారు ఉండడానికి ఇల్లు లేదు కొడుకు సంపాదనతో బతుకుతున్న ఈ కుటుంబం రోడ్డున పడ్డదని ప్రభుత్వం కానీ ఎవరైనా దాతలు ముందుకు వచ్చి ఈ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు

## మృతుని కుటుంబానికి చేయూత అందించిన నరేష్



మంగపేట,మే 20(తెలంగాణ పత్రిక)రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకుమంగళవారం మంగపేట మండలంలోని వాగుడ్డుగూడెం గ్రామానికి చెందిన బుడుగుల రమేష్ తండ్రి బుడుగుల పిచ్చయ్య కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ కుంజ సూర్య చొరవతో జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు ఎడ్ల నరేష్ వారి కుటుంబానికి 25 కేజీల బియ్యం కొంత ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో మండల యూత్ గౌరవ అధ్యక్షులు జంగం భానుచంధర్ ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు బోడ జయరాజు మద్దెల ప్రవీణ్ బూర్గుల సతీష్ గద్దల సాయి బిల్లాటి నరేష్ మూగల చంటి బందు రాము గద్దల మురళి భూక్యా కుమార్ కంగాల నాగ చైతన్య బోడ రామచంద్రం పాల్గొన్నారు.

## మల్లూరు నరసింహుడి హుండీల లెక్కింపు పూర్తి

మంగపేట మే 20 (తెలంగాణ పత్రిక)మండలంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన మల్లూరు శ్రీ హేమాచల శ్రీ లక్ష్మీనృసింహస్వామి 2025 స్వామివారి బ్రహ్మోత్సవాలు భాగంగా స్వామి వారికి భక్తులు సమర్పించిన కానుకలు మొక్కుబడులు హుండీలు 2025.3.27 నుండి 2025.5.19 వరకు అనగా 57 రోజులు మంగళవారం మొత్తం హుండీలు 15 లెక్కింపు చేయగా 10.26.410/- అక్షరాల-పదిలక్షల ఇరవై ఆరువేల నాలుగు వందల పది రూపాయలు ఆదాయం ఆలయానికి సమకూరింది అని తెలిపారు ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి శ్రావణపు సత్యనారాయణ పరీశీలకులుగా దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ కార్యాలయం నుండి యు శేఖర్ దేవస్థానం అర్చకులు సిబ్బంది మణుగూరు పాల్వంచ కొత్తగూడెం నుండి శ్రీవారి సేవ బృందం వారు గ్రామస్తులు భక్తులు పాల్గొన్నారు.



## మూడు కోట్లతో చేపట్టిన బ్రిడ్జి పనులు వెంటనే పూర్తి చేయాలి

ఎల్లారెడ్డి, మే 20,(తెలంగాణ పత్రిక ) :కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే సురేందర్ నిధులు మంజూరు చేసి ప్రారంభించిన బ్రిడ్జి పనులను వెంటనే పూర్తి చేయించాలి అని రామారెడ్డి మండల మాజీ ఎంపీపీ దశరథ్ రెడ్డి మంగళవారం విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు రామారెడ్డి మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో రామారెడ్డి మాజీ ఎంపీపీ దశరథ్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పడిగేలా శ్రీనివాస్ తో కలిసి మాట్లాడడం జరిగింది గత ప్రభుత్వంలో రామారెడ్డి మండల కేంద్రంలో గంగమ్మ వాగు బ్రిడ్జి నిర్మాణం మూడు కోట్ల 8 లక్షలతో మాజీ ఎమ్మెల్యే సురేందర్ అన్న భూమి పూజ చేయడం జరిగింది పనులను ప్రారంభించడం జరిగినది కానీ కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు అయినా ఇంకా పనులను పూర్తి చేయక ప్రజలు రైతులు అందరూ కూడా ఇబ్బందులను ఎదుర్కోవడం జరుగుతుంది కావున కాంగ్రెస్ ప్రభుత్వము అధికారులు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు గారు వెంటనే స్పందించి వచ్చే వర్షాకాలపు లోపల బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తేవాలని కోరడం జరిగింది లేనిపక్షంలో అఖిలపక్షం ఏర్పాటు చేసి అన్ని



రాజకీయ పార్టీలతో ప్రజలతో రైతులతో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం వంటావార్పు రాస్తారోక చేయడం జరుగుతుందని హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాలభైరవ స్వామి టెంపుల్ మాజీ చైర్మన్ గంజి సతీష్ కన్నాపూర్ మాజీ సర్పంచ్ రాజనర్సు ఇసనపల్లి బిఆర్ఎఫ్ అధ్యక్షులు గంగాధర్ శంకర్ గొల్లపల్లి మాజీ వార్డ్ మెంబర్ మల్లేష్ యాదవ్ డాక్టర్ సుధాకర్ బిఆర్ సీనియర్ నాయకులు జంగం లింగం లు పాల్గొన్నారు

## సిఎంపీఎఫ్ రీజనల్ కమిషనర్ మట్టా కనకమ్మ ని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించిన తుడుందెబ్బ నాయకులు



కొత్తగూడెం ఆర్సి మే 20 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.కొత్తగూడెం లో గల సింగరేణి లో సీఎంపీఎఫ్ ( కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ) రీజనల్ కమిషనర్ మట్టా కనకమ్మ ని మర్యాద పూర్వకంగా కలిసి వారిని సన్మానించారు. సనప కోటేశ్వర రావు తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు ఈ సందర్భంగా మాట్లాడుతూ వారిని కలవటం వారు ఒక ఆదివాసీ బిడ్డగా ఈ స్థాయికి రావడం ఆనందం వ్యక్తం చేశారు. వారు స్టెనో స్థాయి నుండి అంచలు అంచలుగా రీజనల్ కమిషనర్ స్థాయికి రావటం ఒక ఆదివాసీలు ఆనందించ దగ్గ విషయం అని ,ఆదివాసీలకు ఒక ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఇప్పుడు ఉన్న ఆదివాసీ యువత ,మహిళలు వారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు పొందాలని, ఆదివాసీ మహిళలు చాలా వెనుక బడి ఉన్నారని తను ఒక మహిళ ఐన కూడా ఈ స్థాయిలో ఉండటం ఆనందించ దగ్గ విషయం అని అన్నారు. ఈ కార్యక్రంలో కొత్తగూడెం తుడుందెబ్బ డివిజెన్ అధ్యక్షులు పాయం లక్ష్మీనర్సు, వర్స నరసింహ రావు, చించుపల్లి మండల అధ్యక్షులు, కోరెం కృష్ణయ్య, చుంచుపల్లి మండల అధ్యక్షులు, తాటి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు..

## మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య సతీమణి. త్రివేణి. భౌతిక గాయాన్ని కి నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు,శ్రీ వనమా రాఘవేంద్రరావు.

కొత్తగూడెం ఆర్ సి మే 20 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలోని. నాయకులగూడెం గ్రామంలోని. మాజీ ఆత్మ కమిటీ చైర్మన్. బత్తుల వేరయ్య సతీమణి. త్రివేణి భౌతిక గాయానికి, పూలమాలవేసి నివాళులర్పించిన. బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు. వనమా రాఘవేంద్రరావు , వారి వెంట పాల్గొన్న నాయకులు. మాజీ మాజీ ఉర్దూగర్ చైర్మన్ ఎస్.కె. అన్వర్ భాష, కొత్వాల సత్యం, ముత్యాల రమణమూర్తి, చుంచుపల్లి ఎక్స్ ఎంపీపీ బాదావత్ శాంతి, కొత్త మాజీ కొత్తగూడెం మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, లక్ష్మీదేవిపల్లి మండలం టిఆర్ఎస్. అధ్యక్షులు కొట్టి వెంకటేశ్వర్లు, టిఆర్ఎస్వి. జిల్లా అధ్యక్షుడు సంకుబాపన అనుదీప్, మండల బిఆర్ఎస్, పార్టీ అధ్యక్షులు తులసి రెడ్డి సుజాతర్ మండల కార్యదర్శి సత్యనారాయణ,వినోద్,ఏనుగుల శ్రీను, ఎండీ,గౌస్,సురేందర్, తమ్మిశెట్టి అశోక్,ఎండి మజీద్ రెడ్డి, బ్రదర్స్ పోకల నాగేష్, రమేష్, కొయ్యడ శీను, పెయింటర్ రాజేష్, కరాటి శ్రీనివాస్ యాదవ్, రాజేందర్, హుస్సేన్,సురేందర్, సయ్యద్ హైమత్, బొందుగుల శ్రీధర్, నారకట్ల శేఖర్,పాల్వంచ మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పూసల విశ్వనాథం



తుం పూరి ప్రసాద్,ఆవునూరి చంద్రయ్య సుజాతనగర్ మండల మహిళా టిఆర్ఎస్ పార్టీ నాయకురాలు కనుకుంట్ల నిర్మల గడ్డం వెంకటేశ్వర్లు, ఎగ్బాల్ బి ఆర్ ఎస్, నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొని ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు.

## కలిసికట్టుగా పోరాడి హక్కులు సాధించుకోవాలి

**- టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు- ఎం. సత్యనారాయణ, ఎం సైదులు -సంఘం బలోపేతానికి కృషి చేయాలి - యూనియన్ - నేతలు గణేష్, సురేష్, చంద్రశేఖర్ - టీ డబ్ల్యూ జె ఎఫ్ రాజేంద్రనగర్ నూతన కమిటీ ఎన్నిక - అధ్యక్ష కార్యదర్శులుగా ఎ. గోపాల్, ఇ. బుచ్చన్న**

రాజేంద్రనగర్ ప్రతినిధి, మే 20, తెలంగాణ పత్రిక.. జర్నలిస్టులందరూ ఐక్యంగా పోరాడి హక్కులు సాధించుకోవాలని రంగారెడ్డి జిల్లా టి డబ్ల్యూ జె ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు ఎం. సత్యనారాయణ ఎం. సైదులు పిలుపునిచ్చారు. మంగళవారం శంషాబాద్ లోని పద్మావతి గార్డెన్ ఫంక్షన్ హాల్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ విస్తృత స్థాయి సమావేశం నేషనల్ కమిటీ సభ్యులు బి. దేవేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులతో పాటు జిల్లా యూనియన్ సీనియర్ నాయకులు గణేష్ , సురేష్ కుమార్, చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈనెల 12 వ తేదీన మరణించిన ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ అధ్యక్షులు విక్రమ్ రావుకు నివాళులు అర్పించారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు సత్యనారాయణ, సైదులు మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా జర్నలిస్టుల పరిస్థితి ఏమి మారలేదన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో జర్నలిస్టుల పరిస్థితి దినదిన గండంగా మారిందన్నారు. హక్కులు సాదించుకోవడం కోసం యూనియన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఐక్యంగా పోరాడాలని సూచించారు. సీనియర్ నాయకులు గణేష్, సురేష్, చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మరింత బలోపేతంగా ఎదగడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కొత్తగా ఎన్నికైన కమిటీ నిబద్ధత అంకితభావంతో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం పనిచేయాలన్నారు. యూనియన్ నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు. సమస్యల సాధన కోసం కార్యచరణ తో ముందుకు వెళ్లాలన్నారు. అక్రిడిడేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, విద్యలో రాయితీ, ఇళ్ల స్థలాలు సాధించడం కోసం పోరాటాలు



నిర్వహించాలన్నారు. జిల్లా నూతన కమిటీ సభ్యులుగా బి. దేవేందర్, కే. సుదర్శన్ గౌడ్, ఎం. శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ యూనియన్ నాయకులు నర్సింహా రెడ్డి , సీనియర్ జర్నలిస్టులు పి. విక్రమ్ కుమార్ , జాన్ తదితరులు పాల్గొన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం టి డబ్ల్యూ జేఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఏ. గోపాల్ , ఇ. బుచ్చన్న , ఉపాధ్యక్షులుగా ఇ. ప్రభాకర్, పి. నర్సింహ యాదవ్ , పి. మాధవ చారి, కోశాధికారిగా ఎ . భానుమూర్తి, సహాయ కార్యదర్శులుగా కె. సతీష్ బాబు, పి. యాదగిరి, మద్దూర్ శ్రీనివాస్, సలహాదారు కోళ్ల యాదయ్య, ప్రచార కార్యదర్శిగా ఆర్. జ్ఞానేశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు తొందరగా నిర్మించుకునేలా ప్రోత్సహించాలి

### కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి, మే 20,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా నిర్మించుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని వార్డ్ నెంబర్ 19 సాయిలన్ బాబా కాలనీ లో జరీనా బేగం నకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మార్కవట్ ఇవ్వడం జరిగిందని, ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం నుండి దశలవారీగా నిర్దిష్ట సమయంలో చెల్లింపులు చేయడం జరుగుతుందని తెలిపారు. త్వరగా ఇంటి నిర్మాణం చేసుకోవాలని లబ్ధిదారులకు కలెక్టర్ తెలిపారు అదేవిధంగా పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరగా నిర్మించుకునే విధంగా అధికారులు ప్రోత్సహించాలని తెలిపారు. అనంతరం ఇండ్ల నిర్మాణం



పత్రాన్ని కలెక్టర్ లబ్ధిదారురాలికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రాజేందర్ రెడ్డి, వార్డ్ ఆఫీసర్, ఏ ఈ, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## హుజురాబాద్ లో కాంగ్రెస్ పార్టీ టిపిసిసి పరిశీలకుల పర్యటన..



హుజురాబాద్ మే 20 (తెలంగాణ పత్రిక)కాంగ్రెస్ పార్టీనీ సంస్థాగతంగా బలోపేతం చేయడానికి సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశాలు ఉపయోగపడతాయని కరీంనగర్ జిల్లా పీసీసీ పరిశీలకులు,టీపీసీసీ జనరల్ సెక్రెటరీ నమిండ్ల శ్రీనివాస్,పిన్నింటి రఘునాథ్ రెడ్డి తెలిపారు. మంగళవారం రోజున హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అధ్యక్షతన హుజురాబాద్,వీణవంక,జమ్మికుంట,ఇళ్ళందకుంట మండలాల పరిధిలో సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో వారు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి కొండత బలమని,ఐక్యతతో పని చేసి విజయతీరాలకు చేరాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి మీనాక్షి నటరాజన్,పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సూచనల మేరకు ప్రతి మండలాల్లో బ్లాక్ కాంగ్రెస్,మండల,పట్టణ,గ్రామ శాఖ అధ్యక్షుల కొరకు అభ్యర్థనలు తీసుకున్నామని,కిందిస్థాయిలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తామని తెలిపారు. అన్ని మండలాల, పట్టణ,అధ్యక్షులు,మహిళా అధ్యక్షురాలు,యూత్ కాంగ్రెస్,బ్లాక్ కాంగ్రెస్,అనుబంధ సంఘాల నాయకులు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేరం చేసిన ప్రతి ఒక్కరూ జైల్లో ఉండాల్సిందే

### కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర



కామారెడ్డి ,మే 20 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) :మహిళను హత్య చేసిన ఒకరికి జీవిత ఖైదుతో పాటు రూ. 2వేల జరిమానా విధిస్తూ కామారెడ్డి జిల్లా జడ్జి వరప్రసాద్ మంగళవారం తీర్పు వెల్లడించినట్లు కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్రతెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన వసీముద్దీన్ అలియాస్ టిల్లు వసీమా బేగం ఇంటి గోడకు ఆనుకుని రేకుల షెడ్ నిర్మించాడు. షెడ్డు తొలగించే విషయమై పెద్దల సమక్షంలో పంచాయతీ జరిగినా ఫలితం లేకపోవడంతో వసీమా మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసింది. దీంతో మున్సిపల్ అధికారులు రేకుల షెడ్డును తొలగించారు. అది మనసులో పెట్టుకున్న టిల్లు వసీమాను చంపుతానని పలుమార్లు బెదిరించాడు. 2022 మే 10న తన ఇంటి ముందు అరుగుపై కూర్చున్న వసీమాను తలపై పలుమార్లు రాడ్డుతో బలంగా కొట్టడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టిన పోలీసులు కోర్టుకు వివరాలు అందజేశారు. దీంతో ముద్దాయికి జీవిత ఖైదుతో పాటు రూ. 2 వేల జరిమానా విధిస్తూ కోర్టు తీర్పునిచ్చిందని ఎస్పీ వివరించారు.

## పేదలకు భరోసాగా శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్



మంగపేట,మే 20 (తెలంగాణ పత్రిక) మంగపేట మండల పరిసర ప్రాంత ప్రజలకు కష్టం వస్తే ఓ చుట్టంగా మేంమున్నము అంటూ ఆర్థిక సహాయాన్ని అందిస్తూ మనోధైర్యాన్ని కల్పిస్తూ అందరికీ అయిన వారిలా కష్టాలో ఉన్నవారి సహాయం చేయడం తమ బాధ్యతగా తేల్చి ఎన్నో వందల కుటుంబాలకు సహాయం అందిస్తున్న శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్ సేవలను ప్రజలు ప్రసంశిస్తున్నారు.. శ్రీ లక్ష్మీనరసింహ దత్త సేన సేవా ట్రస్ట్ సేవలలో భాగంగా ఇటీవల అనారోగ్యంతో మరణించిన శానం అచ్చయ్య కుటుంబానికి సహాయంగా 50 కేజీల బియ్యం దశదిశ కర్మలకు సహాయంగా అందించారుఇటీవల వడదెబ్బ వల్ల మరణించిన బుడుగుల పిచ్చయ్య కుటుంబానికి 50 కేజీల బియ్యం దశదిశ కర్మలకు సహాయంగా అందజేశారు.

## రేణుక దేవి ఆలయంలో పూజలు చేసి కళ్యాణం లో పాల్గొన్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్

మే 20 (తెలంగాణ పత్రిక ),చిన్నశంకరంపేట:రేణుకా దేవి దయవల్ల గ్రామంలోని ప్రజలు సుఖశాంతులతో కలిగి ఉండాలని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ అన్నారు. మంగళవారం చిన్నశంకరంపేట మండలం అంబాజీపేట లో నూతనంగా నిర్మించిన రేణుక మాత దేవాలయంలో నాలుగు రోజుల నుండి రేణుకాదేవి ఉత్సవాలు జరుగుతుండగా, మంగళవారం ఎల్లమ్మ దేవి కళ్యాణోత్సవం జరుగగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ కళ్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఆలయం పక్కన అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సాన సత్యనారాయణ, సుబ్రపాతరావు, గ్రామ సర్పంచ్ సాన సాయిలు, మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, జీవన్, రమేష్ గౌడ్ రవి గౌడ్ చంద్ర గౌడ్ నారా గౌడ్ పోచ గౌడ్, లింగా గౌడ్, శేఖర్ గౌడ్ మాజీ ఎంపీటీసీ శివకుమార్ గౌడ సంఘం సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# భ్రూణ హత్యలు జరగకుండా అన్ని శాఖలవారు ప్రజల్లో అవగాహన కల్పించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ జిల్లా మే 20 (తెలంగాణ పత్రిక): జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాలులో మంగళ వారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన గర్భస్థ పిండ లింగ నిర్ధారణ స్కానింగ్ సెంటర్ల పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమీక్ష సమావేశానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ జి.సంధ్య రాణి, జిల్లా వైద్యాధికారి సాంబశివరావు పాల్గొని జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షలు నేరమని కమిటీ సభ్యులు తరచూ తనిఖీలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ గర్భస్థ పిండలింగ నిర్ధారణ చేయు స్కానిం గ్ సెంటర్ల పై దృష్టి సారించాలని,అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి జిల్లాలో లింగ నిర్ధారణ పరీక్షలు చేయకుండా భ్రూణ హత్యలు జరగకుండా ప్రజలలో అవగాహన కల్పించుటకు జిల్లా పౌర సంబంధాల అధికారి ఆధ్వర్యంలో ఉన్న కళా జత బృందాల చే అవగాహన కల్పించాలని ఆదేశించారు.జిల్లాలో కొన్ని మండలాలలో లింగ నిర్ధారణ చేయడం వలన బాలికల నిష్పత్తి చాలా వ్యత్యాసముగా ఉంటుందని, ఇట్టి వ్యత్యాసం వలన భవిష్యత్తు తరాలకు సమస్యలు ఎదురవుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. పిసిపి ఎన్డిటి ఆక్ట్ అమలులో కఠిన చర్యలు తీసుకోవాలని ప్రత్యేకించి గర్భస్థ శిశు వు లింగ నిర్ధారణ పక్షుల నిర్వహణ సెంటర్లపై అనుమానం ఉన్న ప్రతి సెంటర్ పై పర్యవేక్షణ చేసి కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు.జిల్లా కోర్టు చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కోట్ల రాధాదేవి మాట్లాడుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలు చేయు వారి



పైన కఠిన చర్యలతో పాటు వారిని శిక్షించడానికి కోర్టులు సహకరిస్తాయని తెలిపినారు. ఈ సందర్భంగా వరంగల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ అంకిత్ కుమార్ సంక్వాలే మాట్లాడుతూ పోలీస్ శాఖ నిరంతరము పర్య వేక్షణ లో ఉంటుందని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి సహాయం అందించడానికి సిద్ధంగాఉన్నామని వారు తెలిపినారు. మండల పరశురాములు అభ్యుదయ సేవా సమితి అధ్యక్షులు మాట్లాడుతూ గర్భస్థ పిండలింగ నిర్ధారణ చేయకుండా ఉండాలంటే ప్రజలలో అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ ఏసిపి నందిరాం నాయక్, మామునూరు ఏసిపి తిరుపతి, నర్సంపేట ఏసిపి రవీందర్ రెడ్డి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ సంతోషి, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆచార్య, డిప్యూటీ డెమో అనిల్ కుమార్ , సర్కిల్ఇన్స్పెక్టర్ వెంకన్న, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ఎస్ఎస్సిలో ఉత్తమ ఫలితాలు సాధించిన శివాని, శివలక్ష్మిలకు బహుమతి ప్రధానం




వనపర్తి జిల్లా పెబ్బేరు మే 20 తెలంగాణ పత్రిక: పెబ్బేరు మండలం యాపర్ల జడ్పీ హై స్కూల్ లో జరిగిన పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల బహుమతి ప్రధాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖాధికారి అబ్దుల్'గని హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డిఇఒ మాట్లాడుతూ నేడు ప్రభుత్వ%శీ% విద్యను అన్ని వర్గాల, అన్ని ప్రాంతాల వారికి చేరువ చేసిందని, గ్రామీణ పాఠశాలలో చదువుకునే విద్యార్థులు అన్ని రంగాలలో పోటీ తత్వాన్ని పెంపొందించుకోవాలని, ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోని పోటీ పడుతూ పలితాలు సాధించాలని కోరారు. పాఠశాలకు భౌతిక వనరులు సమకూర్చడంలో యాపర్ల గ్రామస్తుల ఆర్థిక సహకారం జిల్లాకు స్ఫూర్తి వంతంగా నిలిచిందని పది లక్షల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు చేపట్టడం అభినందనీయం అని పేర్కొన్నారు. ఈ పాఠశాల స్థాయిలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన శివాని, శివలక్ష్మి అను విద్యార్థులకు గ్రామ ఎన్నారై సూదిరెడ్డి శ్రీహరి రెడ్డి ఒక్కొక్కరికి దాదాపు నలభై వేల రూపాయల విలువ చేసే రెండు గ్రాముల బంగారు నాణాలు అందజేయడం ప్రశంసనీయమని డిఇఒ అబ్దుల్ గని కొనియాడారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ పలుస శంకర్ గౌడ్, పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను గూర్చి వివరించారు. పాఠశాల ప్రాంగణంలో నిర్మించిన విద్యార్థుల చైతన్య కళా వేదికను డిఈఓ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిఈబి సెక్రటరీ సూర చంద్ర శేఖర్, ఎఎంఒ మహానంది, గ్రామ పెద్దలు నరేందర్ రెడ్డి, స్వరాజ్యం బాబు రెడ్డి, ఉపాధ్యాయులు మైనొద్దీన్ ఈశ్వర్ రెడ్డి వెంకటేశ్వర్లు విద్యార్థుల తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాల పునరుద్ధరణకై ఏఐటియుసి పోరాటం

### జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు

శంషాబాద్ ప్రతినిధి, మే 20, తెలంగాణ పత్రిక.. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేసే వరకు ఏఐపియుసి ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు తెలిపారు. మే 20న నిర్వహించాల్సిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె వాయిదా పడిన నేపథ్యంలో ఈరోజు శంషాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించారు. నర్రగిరి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పర్వతాలు హాజరై కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. పహాల్గాం ఉగ్రవాదుల దాడి ఘటన నేపథ్యంలో పాకిస్తాన్ తో నెలకొన్న యుద్ధ వాతావరణం కారణంగా జాతీయ సమ్మెను జూలై 9కి వాయిదా వేయడం జరిగిందని పర్వతాలు తెలిపారు. ఈరోజు నుండి జూలై 9 వరకు దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తూ నరేంద్ర మోడీ తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల రద్దు 26 కార్మిక చట్టాల పునరుద్ధరణకై కార్మిక సంఘాలు పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మిక లేబర్ అడ్డాల దగ్గర మౌలిక సదుపాయాలు కల్పించాలని పదేపదే అధికారులకు చెప్పిన మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు గోరంగా విఫలం అవుతున్నారని ఆయన విమర్శించారు.



మున్సిపల్ కార్మికుల సమస్యలు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు ఇతర అసంఘటిత రంగ సమస్యల పరిష్కారం కోసం రాబోయే కాలంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు టంగుటూరి నరసింహారెడ్డి ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కే చందు యాదవ్ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కోశాధికారి కన్య గారి నరసింహారెడ్డి గ్రామపంచాయతీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రామచంద్రయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర సభ్యుడు నర్రగిరి జిల్లా కార్యవర్గ సభ్యులు బాబురావు మహాదేవ్, నరేష్, శ్రీను,రమేష్ భవన నిర్మాణ కార్మికులు గ్రామపంచాయతీ కార్మికులు మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

# జనభేరి బహిరంగ సభను విజయవంతం చేయండి

### జనబేరి పోస్టర్ విడుదల చేసిన రాచాల

వనపర్తి జిల్లా మే 20 తెలంగాణ పత్రిక: వనపర్తి జిల్లాలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్న సమస్యల పరిష్కారం, హక్కుల సాధనకై ఈనెల 28న వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించ తలపెట్టిన జనభేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం శ్రీరంగాపూర్ రంగనాయక స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం జనభేరి బహిరంగ సభ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ గత 15 ఏళ్లుగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నామని, గత ప్రభుత్వంలో ఎన్నో అక్రమ కేసులు పెట్టినా కూడా వాటిని ధైర్యంగా ఎదుర్కొని అనేక ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేశామన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ఇటీవల వనపర్తి జిల్లాలో చేపట్టిన మార్నింగ్ వాక్ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. వనపర్తి జిల్లాలోని అన్ని మండలాల్లో నెలకొన్న ప్రధాన సమస్యలు జనభేరి సభలో ప్రస్తావిస్తామన్నారు. సమగ్ర కుల గణన చేపట్టి, బీసీ రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేసి, కేంద్రానికి పంపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి జనభేరి సభలో కృతజ్ఞతలు తెలుపుతామన్నారు. జనభేరి సభలో ప్రముఖ జానపద కళాకారులు జంగిరెడ్డి, జానులిరి ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కావున పార్టీలు, మతాలు, కులాలకతీతంగా ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా హాజరై బహిరంగ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, మండల అధ్యక్షులు ధర్మేంద్ర సాగర్, ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్, రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్,రవి నాయుడు, బాలచంద్రయ్య, రవి సాగర్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వం కార్మికుల పట్ల కక్ష సాధింపు చర్య మానుకోవాలి

శంషాబాద్ ప్రతినిధి, మే 20, తెలంగాణ పత్రిక.. జూన్ 9న జరగబోయే సార్వత్రిక సమ్మెలో భాగంగా మంగళవారం నాడు శంషాబాద్ మున్సిపాలిటీ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమంలో భాగంగా శంషాబాద్ మండల కేంద్రంలో సభ ఏర్పాటు చేసి నిరసన కార్యక్రమం తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు శంషాబాద్ మండల నాయకుడు జె సామెల్ యువజన సంఘం మండల అధ్యక్షుడు ఏపూరి పవన్ కుమార్ శంషాబాద్ మున్సిపాలిటీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు ప్రవీణ్ లు పాల్గొని మాట్లాడుతూ జూన్ 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని అన్నారు.దేశంలో వివిధ కార్మిక సంఘాల సంయుక్తంగా ఏక కంఠంతో కార్మికులకు జరిగే అన్యాయం కేంద్ర ప్రభుత్వం నాలుగు కోడ్ లను తెచ్చారు వీటి ఉద్దేశం కార్మికులకు ఉన్నటువంటి కనీసం ఇతను అడగవద్దు ఈఎస్ఐ పిఎఫ్ లను రద్దు చేయవచ్చు యూనియన్ పెట్టు పెట్టకుండా ఉంటుంది వేతన ఒప్పందాలు జరగకుండా ఉంటుంది ఈ విధంగా కార్మికులకు అనుకూలంగా 44 రకాల చట్టాలను మొత్తం రద్దు చేసి నాలుగు కోడ్ లను తెచ్చి భారతదేశంలో ఉన్నటువంటి వివిధ రకాల కంపెనీ కార్మికులుగానే ప్రభుత్వ రంగంలో పనిచేసే కార్మికులు గాని ఇతర సంస్థల కాంట్రాక్టు తదితర కార్మికులందరికీ అన్యాయం జరుగుతుందని అన్నారు. ఈ విధంగా బిజెపి ప్రభుత్వం కార్మికుల పట్ల కక్ష సాధింపుగా ఎటువంటి కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను తెచ్చి మతం



పేరుతో హిందూ అనే ప్రచారం చేస్తూ దేశంలో ఉన్న పేద ప్రజల గోడు పట్టించుకోకుండా ఉన్నాడని అన్నారు ఇటువంటి దుర్మార్గమైన విధానాలను అవలంబిస్తే కార్మికులు ప్రజలు ఊరుకోరని ఆయన మండిపడ్డారు. ఇటువంటి కార్మిక వ్యతిరేక కోడులను రద్దు చేయాలని అన్నారు లేదంటే దేశంలో కార్మికులు ఉధృత పోరాటం చేస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కార్మిక సంఘం జిల్లా నాయకుడు జయేందర్ ఆ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి డి నాగేష్ మండల నాయకులు నర్సింగ్ రావు, సత్తయ్య గోపాల్,యాదమ్మ ఇందిర, రావేలా సుజాత, సునీత,తదితర కార్మికులందరూ పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

### -సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పి బ్రహ్మయ్య,మండల కన్వీనర్ ఎస్ చందు నాయక్

### --జులై 9 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మికులు సిద్ధం కావాలని పిలుపు

యాచారం మే 20 (తెలంగాణ పత్రిక):-కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పి బ్రహ్మయ్య,మండల కన్వీనర్ ఎస్ చందు నాయక్ అన్నారు.యాచారం మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పి బ్రహ్మయ్య, సిఐటియు మండల కన్వీనర్ ఎస్ చందు నాయక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా కార్మిక వర్గాన్ని సంఘటితం చేసి దీర్ఘకాల ఉద్యమానికి సిద్ధం అవుతున్నట్లు తెలిపారు.బడా పెట్టుబడి దారులు కార్పోరేట్ శక్తులకు లక్షల కోట్ల కార్మిక వర్గ సంపదని రాయితీల రూపంలో రద్దు చేయడం,కార్మికులకు మాత్రం కనీస వేతనాలు ఇవ్వకుండా భద్రత కల్పించకుండా వారి హక్కులను కాలరాసే విధానాలను కొనసాగించడం ఇదేనా దేశభక్తి అని ప్రశ్నించారు.పార్లమెంట్ లో పూర్తి మెజార్టీ లేకపోయినా బూర్జువా పార్టీల సహాయంతో లేబర్ కోడ్ లను ఆమోదించుకుందని విమర్శించారు.ఒకవైపు దేశంలో నిత్యవ సర వస్తువుల ధరలను పెంచుతూ మరోవైపు నిరోద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా లక్షల కోట్ల ప్రజా ధనాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించే బిజెపికి దేశభక్తి గురించి మాట్లాడే కనీస అర్హత లేదని అన్నారు.దేశంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో జరగాల్సిన సమ్మెను జూలై 9కి వాయిదా వేసామని అన్నారు.లేబర్ కోడ్ లను రద్దు చేసి 8 గంటల పని దినాలు అమలు



చేయాలని,కనీస వేతనాల అమలుకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తదితర కార్మిక వర్గ డిమాండ్లతో జులై 9 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కు కార్మికులు వారికి అండగా కర్షకులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ యొక్క కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు అండాలు,బోడ కృష్ణ,రాములు,కార్మికులు సలోమి,వినోద,విమల,అంజమ్మ,నాగమణి,శోభ,సరిత,శేఖర్, మల్లేష్,సుజాత,లక్ష్మమ్మ, పోశయ్య,సాలయ్య, యాదయ్య,శివుడు,శ్రీకాంత్,రాములు ,రవి, శివకుమార్, తిరుమలమ్మ, యాదమ్మ,యశోద,విజయ రాణి,లక్ష్మమ్మ, సుజాత,నర్సమ్మ,పోచమ్మ,జంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వహాబ్ స్మారక ఉమ్మడి జిల్లా క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ఊరుకొండ మే 20 (తెలంగాణ పత్రిక) నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండల పరిధిలోని ఊర్కొండపేట జెడ్పీహెచ్ఎస్ క్రీడా మైదానంలో అబ్దుల్ వహాబ్ స్మారక ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నీ మంగళవారం ప్రారంభమైంది.మొదటి బహుమతి ప్రదాత ఆర్టీసీ జబ్బార్. ఈ కార్యక్రమానికి నాయకులు వహిదొద్దిన్,శ్రీనివాసులు,మాజీ సర్పంచ్ కృష్ణ గౌడ్, ముఖ్యఅతిథులుగా హాజరై క్రీడాకారులను పరిచయ కార్యక్రమం చేసి టోర్నమెంట్ ప్రారంభంభించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడల్లో రాణించాలని అన్నారు.క్రీడల్లో రాణిస్తే ఉన్నత భవిష్యత్తు లభిస్తుందని ఈ సందర్భంగా వారు సూచించారు.అలాగే క్రీడాకారులు ఈ టోర్నమెంట్లో పాల్గొనడానికి ఆర్గనైజర్స్ షబ్బీర్, గులాం



రసూల్, జహంగీర్ ఇబ్రహీం లు ఉన్నారని, మరిన్ని వివరాలకు 7799088832 నంబర్ కు సంప్రదించాలని ఆర్గనైజర్లు కోరారు.

# ఆరోగ్య కేంద్రంలో జూనియర్ ఎన్టీఆర్ 42వ జన్మదిన వేడుకలు

### - పేషెంట్లకు బ్రెడ్ ప్యాకెట్లు అరటి పండ్లు స్వీట్స్ పంపిణీ-పెబ్బేరు మండల ఎన్టీఆర్ ఫ్యాన్స్

వనపర్తి జిల్లా మే 20 తెలంగాణ పత్రిక: పెబ్బేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రముఖ సినీ నటుడు జూ.ఎన్టీఆర్ జన్మదిన వేడుకలు, ఎన్టీఆర్ 42వ పుట్టినరోజు సందర్భంగా అభిమానులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు అలాగే కేక్ కటింగ్, పేషెంట్లకు బ్రెడ్ ప్యాకెట్లు అరటి పండ్లు స్వీట్స్ పంచడం జరిగింది.ఈ కార్యక్రమంలో పెబ్బేరు మండల ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల ఫ్యాన్స్ మాట్లాడుతూ ఎన్టీఆర్ యాక్టింగ్, డ్యాన్స్, డైలాగులు, ఎవరెస్టు శిఖరం ఎదిగిన తారక రాముడు ఈ తరం నటుల్లో తనను కొట్టే వారే లేరని నిరూపించుకున్నాడు నునూగు మీసాల వయసులోని స్టూడెంట్ నెంబర్ వన్, ఆది,సింహాద్రి సినిమాల్లో రికార్డులు కొల్లగొట్టాడు మధ్యలో ఫ్లాప్స్ వచ్చినా టెంపర్ మూవీతో టాలీవుడ్



టెంపర్ లేపాడు త్రిబుల్ ఆర్ సినిమాతో గ్లోబల్ స్టార్ దేశవ్యాప్తంగా బెస్ట్ యాక్టర్'గా పేరు తెచ్చుకున్నాడు అని మాట్లాడాడు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు టిఎన్ ఎల్లారెడ్డి, మండల అధ్యక్షులు బలపాల సుధాకర్,భాస్కర్ గౌడ్, బలపాల రమేష్, పెద్దిరమేష్, ఎవిఎం రాజు, మహేష్, వెంకటేశ్వర గౌడ్, కాశీం, రాముడు, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలి

### ఉమ్మడి మండలాల కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే వాకిడి శ్రీహరి

తెలంగాణ పత్రిక మే 20: జరగబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ బలోపేతానికి కార్యకర్తల కృషి చేయాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిడి శ్రీహరి అన్నారు. ఈ సందర్భంగా అమరచింత ఆత్మకూర్ పట్టణంలో మంగళవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ అధ్యక్షత వహించారు. సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే వాకిడి శ్రీహరి మాట్లాడుతూ సర్పంచులు జడ్పిటిసిలు మున్సిపల్ కౌన్సిలర్ల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారెంటీ లతో పాటు పేద ప్రజల సంక్షేమానికి ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. పది సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు పనిచేసిన కార్యకర్తలకు పార్టీ పదవులు అప్పగిస్తామని తెలిపారు.అండగా ఉంటానని హామీ ఇచ్చారు. గ్రూపు రాజకీయాలు చేయవద్దని ప్రతి ఒక్కరు ఐక్యతతో పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అమరచింత ఆత్మకూరు మండలాల



## ఎన్నికల హామీలు నెరవేర్చాలి



గుండాల, తెలంగాణ పత్రిక: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుసుమని హరిచంద్ర అన్నారు. మంగళవారం మండల కౌన్సిల్ సమావేశం గుర్రం మోహన్ రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేయగా సమావేశ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర%శీ% ప్రతి ఏటా కోటి ఉద్యోగాలు, బ్యాంకులో నల్లధనాన్ని ప్రతి కుటుంబానికి 15 లక్షలు ఇస్తానన్న మాట సంవత్సరాలు గడుస్తున్నా ఊసే లేదని కేంద్రప్రభుత్వ%శీ% మతోన్మాదాన్ని రెచ్చగొడుతుందని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్ గ్యారంటీలో భాగంగా రైతులకు పూర్తిస్థాయి రుణమాఫీ, గ్యాస్ సబ్సిడీ చేయలేదని గ్రామ సభల ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఎంపిక చేయాలని ప్రతి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, సహాయ కార్యదర్శి పడకంటి సత్యనారాయణ కార్యవర్గ సభ్యులు కొమురయ్య శ్రీను, గోడకు వెంకటయ్య, బిక్షం, యాదయ్య, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహిత మహిళా మృతదేహం లభ్యం



చిన్నశంకరంపేట: మే 20 (తెలంగాణ పత్రిక )చిన్నశంకరంపేట మండలం సూరారం అడవి ప్రాంతంలో మంగళవారం మహిళా మృతదేహం లభించిందని చిన్న శంకరంపేట ఎస్సై నారాయణ తెలిపారు. ఎస్సై వివరాలు.. గత మార్చి నెలలో నిజాంపేట మండలం చెందిన వజ్జా బాల మల్లవ్వ( 54). చిన్న శంకరంపేట మండలం బాగిర్తి పల్లి గ్రామంలో మార్చి నెలలో బీరప్ప జాతరకు వచ్చి తప్పిపోయారు. వారి కుటుంబ సభ్యులు చిన్న శంకరంపేటలో 13- 3- 2025 రోజున దరఖాస్తు ఇవ్వగా మిస్సింగ్ కేసు కింద 14- 3- 2025 నమోదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నారాయణ తెలిపారు

## మిల్స్ కాలనీ సీఐ జె వెంకటరత్నం సస్పెండ్




వరంగల్ జిల్లా మే 20 (తెలంగాణ పత్రిక) మీల్స్ కాలనీ ఇన్స్ స్పెక్టర్ జె. వెంకట రత్నం ను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఉత్తర్వులు జారీ చేశారు...ఓ భూ వివాదం కేసులో బాధితులకు న్యాయం చేయకుండా, తప్పుడు కేసును నమోదు చేయడమే కాకుండా ఈ కేసులో మరణించిన వ్యక్తి పేరును కూడా నమోదు చేసి నిందితులకు సహకరించినందుకు. అలాగే మరో కేసులో మహిళ నిందితురాలిని పోలీస్ స్టేషన్ ఆవరణలో లైంగిక వేధింపులకు గురి చేసిట్లుగా విచారణలో నిర్ధారణ కావడంతో మీల్స్ కాలనీ ఇన్స్ స్పెక్టర్ జె వెంకటరత్నం ను సస్పెండ్ చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. పోలీసు వ్యవస్థ పై ప్రజల విశ్వాసాన్ని నిలుపుకోవాలన్న ఉద్దేశంతో ఈ చర్య తీసుకున్నట్లు పోలీస్ అధికారులు వెల్లడించారు

## వలిగొండ తహసిల్దారిగా జి దశరథ బాధ్యతలు స్వీకరణ.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మే 20. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం నూతన తహసిల్దారిగా జి దశరథ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు, బదిలీలో భాగంగా చండూరు నుండి వలిగొండ కు వచ్చారు,ఈ సందర్భంగా డిప్యూటీ తహసిల్దారు పల్లవి సీనియర్ అసిస్టెంట్ మనోహర్ ఆర్ ఐ కరుణాకర్ రెడ్డి జూనియర్ అసిస్టెంట్ శివాజీ కార్యాలయం సిబ్బంది వారికి పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికినారు,నూతన తాసిల్దారు మీడియాతో మాట్లాడుతూ మండల ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటానని సహాయ సహకారాలు అందిస్తానని మెరుగైన సేవలు అందిస్తానని మాట్లాడినారు.



## కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణానికి ఇది ఒక మైలురాయి

### డిసిసి అధ్యక్షులు పోదాం వీరయ్య .



కొత్తగూడెం ఆర్ సి మే 20 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పినపాక నియోజకవర్గానికి చెందిన మణుగూరు పట్టణంలోని కిన్నెరా ఫంక్షన్ హాల్‌లో 20 మే 2025 మంగళవారం నాడు,కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణానికి సంబంధించిన కీలక సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన వారు శ్రీ పొదెం వీరయ్య జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. మరియు తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, ఈ కార్యక్రమానికి,ముఖ్య అతిథులుగా గౌరవ పినపాక శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అలాగే టిపిసిసి ఆధ్వర్యంలో నియమితులైన జిల్లా అబ్జర్వర్లు: 1టిపిసిసి ఉపాధ్యక్షులు డా. శ్రవణ్ కుమార్ రెడ్డి. 2.టిపిసిసి జనరల్ సెక్రటరీ శ్రీ ప్రమోద్ కుమార్, ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మణుగూరు మండలం, టౌన్, బూర్గంపహాడ్ మండలం సారపాక టౌన్, అశ్వాపురం, పినపాక, కరకాగూడెం, గుండాల, మరియు ఆళ్లపల్లి మండలాల స్థాయి కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ ప్రక్రియలో భాగంగా, మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు మరియు ఏ-బ్లాక్, బీ-బ్లాక్ అధ్యక్ష పదవులకు ఆసక్తి ఉన్న ఆశావహుల నుండి అధికారికంగా దరఖాస్తులను స్వీకరించడం జరిగింది. అభ్యర్థులందరూ,తమ దరఖాస్తులను పార్టీ గైడ్‌లైన్స్ ప్రకారం సక్రమంగా సమర్పించారు. పార్టీ బలోపేతానికి, కార్యకర్తల అభిప్రాయాలను గౌరవిస్తూ, ఈ దరఖాస్తులను అబ్జర్వర్లకు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో నియోజకవర్గం లోని అన్ని కోణాలనుండి వచ్చిన పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. పార్టీ పరిపాలనా పద్ధతులకు అనుగుణంగా, విజయవంతంగా ముగిసింది.ఇలాంటి కార్యక్రమా ల ద్వారా పార్టీ పునర్నిర్మాణం పటిష్టంగా జరుగుతుందని, అం దరితో కలసి నడిచే నాయకత్వం బలపడుతుందని నాయకులు ఆకాంక్షించారు. పొదెం వీరయ్య, అధ్యక్షులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.

## కార్మిక, వ్యతిరేక లేబర్ కోడ్స్‌ని రద్దు చేయాలి

### - మండల కేంద్రంలోలో కార్మిక సంఘాల రాస్తారోకోలి- జూన్ 9న జరుగుహో హో సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి - కార్మికలోకాని ప్రజా సంఘాల నాయకుల పిలుపు



వనపర్తి జిల్లా ఆత్మకూర్ మే 20 : వనపర్తి జిల్లా అమరచింత మండల కేంద్రంలో CITU, TUCI, AITUC, వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘంల ఆధ్వర్యంలో అమరచింత మండల్ కేంద్రంలోని బస్టాండ్ దగ్గర రాస్తారోకో చేయడం జరిగింది.ఈ కార్యక్రమనికి అధ్యక్షతగా CITU నాయకులు ప్రభాకర్ వహించారు. ఈ సందర్భంగా CITU జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ ఎన్ రమేష్,TUCI జిల్లా కోశాధికారి రాజు, AITUC జిల్లా నాయకులు భాస్కర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ అజయ్,రైతు సంఘం జిల్లా కోశాధికారి బి వెంకటేష్, అఖిల రైతు కూలీ సంఘ జిల్లా నాయకులు రాజన్న, AITUC జిల్లా నాయకులు శ్యామ్సుందర్ మాట్లాడుతూ 8 గంటల పని దినాన్ని కార్మికులు పోరాటం నిర్వహించి తెచ్చుకుంటే, నరేంద్ర మోడీ ప్రభుత్వం 12 గంటలు పని చేయాలని నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావడం కార్మిక లోకాన్నికి తీవ్ర అన్యాయం చేసినట్లేనని విమర్శించారు. కార్మికులకి కనీస అవసరాలని కల్పించకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వారి జీవితాలతో చెలగాటమాడుతున్నాయని, అంగన్వాడి, ఆశ, మున్సిపల్, గ్రామపంచాయతీ,RP లు, ఉద్యోగ భద్రత కల్పించాలని స్వతంత్రం వచ్చి 77 ఏళ్లు గడిచిన నేటికీ పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం లేకపోవడం కనీస వేతనాలు అమలు కాకపోవడం చాలా విడ్డూరంగా ఉందని ఇది నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని వారి యొక్క అభివృద్ధికి నిదర్శనం అని అన్నారు. అసంఘటితరంగా కార్మికులకు నేటికీ ఫుట్ బోర్డులు ఏర్పాటు చేయకపోవడం దుర్మార్గమైన చర్య అని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని ఎద్దేవ చేశారు. భవన నిర్మాణ కార్మికులకు ఒకటే ఫుట్ బోర్డు ఉందని హమాలీ, ఆటో డ్రైవర్, నేటికి ఫుట్ బోర్డుహోహోఏర్పాటు చేయకపోవడం సరైనది కాదని అన్నారు. వ్యవసాయ కార్మిక కూలీలకి కేరళ రాష్ట్రంలో రోజువారి కూలీ 800 రూపాయలు ఇస్తున్న దేశంలో ఎక్కడ కూడా ఏ రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలు అమలు చేయడంలో విఫలమైనాయి. వ్యవసాయ కూలీలకి కనీస వేతనాలు అమలు చేయాలని ఉపాధి కూలీలకి 200 పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. CITU నాయకులు ప్రేమ్ కుమార్, నర్సింహా,చిన్న,కాకి శ్రీను, TUCI నాయకులు శ్యామెల్,కుర్మన్న,విజయ్,AITUC నాయకులు ఇజరాయిల్, సౌల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర చారిత్రాత్మకం



సూర్యాపేట జిల్లా బ్యూరో మే 20,(తెలంగాణ పత్రిక) : టీజేఎఫ్ 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా, 31న హైదరాబాద్ జలవిహార్ లో నిర్వహించే రజతోత్సవ ఉత్సవాలకు యూనియన్లకు అతీతంగా జర్నలిస్టులు పాల్గొని విజయవంతం చేయాలని టీయూజేఎఫ్ హెచ్ - 143 జిల్లా అధ్యక్షుడు వజ్జే వీరయ్య, టీజేఎఫ్ వ్యవస్థాపక డివిజన్ కన్వీనర్ గుండా శ్రీనివాస్ గుప్తా పిలుపునిచ్చారు. మంగళవారం జిల్లా కేంద్రంలో తెలంగాణ జర్నలిస్టు ఫోరం గోడ పత్రికను యూనియన్ నాయకులతో కలసి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో జర్నలిస్టులు పోషించిన పాత్ర అత్యంత కీలకమైనదని, చారిత్రాత్మకమైనదని ఉద్యమ తొలి రోజుల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కోసం జర్నలిస్టులు చేసిన సాహసం మరువలేనిదన్నారు. ఈ ఇరవై ఐదు ఏళ్ల ప్రయాణంలో టీజేఎఫ్ రాష్ట్ర సాధన కోసం చేసిన పోరాటాలు, పార్టీలను, నాయకులను, సంస్థలను, సంఘాలను సమన్వయం చేసింది అని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో అప్పటి ప్రభుత్వాలు సభలు, సమావేశాల నిర్వహణకు అనుమతులు ఇవ్వనప్పుడు జర్నలిస్టులే ముందుండి సమావేశాలు, సభలను నడిపించారన్నారు. అల్లం నారాయణ, మారుతి సాగర్, నేతృత్వంలో జరిగే కార్యక్రమం ఈనెల 31 న హైదరాబాదులో జరిగే తెలంగాణ జర్నలిస్టు ఫోరం రజతోత్సవాల కార్యక్రమానికి పెద్ద ఎత్తున సూర్యాపేట జిల్లా నుంచి జర్నలిస్టులు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలకు అందరూ అర్హులే ప్రభుత్వంపై దుష్ప్రచారాన్ని మానుకోవాలి

### - సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాన్ని నమ్మొద్దు.- ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్

కల్లూరు మే 20 (తెలంగాణ పత్రిక) : కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమపథకాలకు అందరూ అర్హులేనని సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు కోటి పది లక్షలు రేషన్ కార్డులు ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వం పథకాలు అమలు చేయడం లేదా? అని ప్రశ్నించారు. ఆసరా పింఛన్లు, కళ్యాణ లక్ష్మి,సీఎం రిలీఫ్ ఫండ్ ,రేషన్ కార్డులున్న అన్ని వర్గాల ప్రజలకు పార్టీలకతీతంగా సన్న బియ్యం పంపిణీ చేయడం లేదా? కొంతమంది ప్రత్యర్థి పార్టీ అభ్యర్థులు అవగాహన లేని కార్యకర్తలు సోషల్ మీడియా ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేసిన రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి పథకాలు పార్టీలకతీతంగా అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు.రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికి వివక్ష లేకుండా ప్రభుత్వ పథకాలు అందజేయడంలో తారతమ్యాల కుతావు లేకుండా అమలు చేస్తున్నామని అన్నారు. అవగాహన లేని కొంతమంది సోషల్ మీడియా మాధ్యమాలే వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలపై పనిగట్టుకొని అసత్య ప్రచారాలు చేస్తున్న వారికి ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. ప్రజాస్వామ్యం లో ప్రజల తరపున పోరాడాల్సిన ప్రతిపక్ష పార్టీ నాయకులు ప్రజలకి ప్రభుత్వ పథకాల ద్వారా అన్ని వర్గాలకు మేలు జరుగుతుంటే ఓర్వలేక అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు.



## ముస్లిం మైనారిటీ పాఠశాల, కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం

### పాఠశాల ప్రిన్సిపాల్ సునీత

కొత్తగూడెం ఆర్ సి మే 20 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లో అశ్వరావుపేట మండలంలోని మైనార్టీ పిల్లల విద్యనభ్యసించేందుకు, రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల, కళాశాల నిర్మించారని పాఠశాల ప్రిన్సిపాల్ టి సునీత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీ పిల్లలకు ఎంతో ప్రతిష్టాత్మకంగా కట్టించారని అడ్మిషన్లు ప్రారంభం కానున్నాయని మైనార్టీ పిల్లలు ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని తెలియజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులు మీ యొక్క పిల్లలను తీసుకువచ్చి చేర్పించాలని, యొక్క కళాశాలలో విద్యనభ్యసించే పిల్లలకు ఎటువంటి సమస్యలు రాకుండా చదువుతోపాటు విద్యార్థులకు క్రీడలు కూడా ఉంటాయని, ఈ పాఠశాల లో చదువుతున్నటువంటి మొన్న పాస్ అయినటువంటి 10వ తరగతి పిల్లలు పై చదువుల కోసం వెళ్తున్నారని, కార్పొరేట్ విద్య కన్నా ముస్లిం మైనార్టీ పాఠశాలలో మెరుగైన విద్య నేర్పించడం జరుగుతుందని తెలిపారు విద్యార్థులకు ఎలాంటి లోటు లేకుండా చూసుకునేందుకు సిబ్బంది సరిపడా ఉన్నారని, అలాగే రుచికరమైన వంటలతో పాటు విద్యార్థులకు మెరుగైన భోజనం ఉంటుందని, స్కూల్ తో పాటు ఇక్కడే కళాశాల కూడా నిర్మించడం చేయడం జరిగిందని తెలియజేశారు. ఈ అవకాశాన్ని ముస్లిం మైనార్టీ పిల్లలు సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు...7396045715, ,955071787 నంబర్లకు ఫోన్ చేసి నేరుగా తెలుసుకోగలరు.



## గ్రామంలో ప్రజా ప్రతినిధులు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించి పురాతన బురుజుపై ఉన్న చెట్ల పొదలను తొలగించారు





వెల్దుర్తి, మే 20, (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం మంగల్ పర్తి గ్రామంలో ప్రజా ప్రతినిధులు స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని పురాతన బురుజు వద్ద చెట్లు పెరిగిపోయి, చెత్తాచెదారంతో బురుజు దర్శనమిస్తుండడంతో మంగళవారం మాజీ సర్పంచ్ బాలయ్య రామకృష్ణారావు, షఫీ ఆధ్వర్యంలో చెట్ల పొదలను, చెత్తాచెదారాన్ని తొలగించారు. గ్రామంలోని బురుజు పై ఉన్న చెట్ల కొమ్మలు తొలగించడంతో బురుజు అందంగా కనిపిస్తుంది. పురాతన కట్టడాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## రాజీవ్ యువవికాసం యూనిట్స్ లలో యస్.సి. వర్గీకరణ అమలు చేసినందుకు ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు

### మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ : మోదుగు జోగారావు.



కొత్తగూడెం ఆర్ సి మే 20 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మున్సిపాలిటీ పరిధిలోని. కూలి లైన్, ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కూలి లైన్ లో, ముఖ్యనాయకుల సమావేశంలో మాదిగ జే.ఏ. సి. రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రాజీవ్ యువవికాసం యూనిట్స్ లో యస్.సి. వర్గీకరణ చేయాలని ఎవ్వరి గ్రూప్ ప్రకారం వారికి యూనిట్స్ మంజూరు చేయాలని మాదిగ జే.ఏ.సి. ఇచ్చిన వినతిపత్రానికి వెంటనే స్పందించి, రాజీవ్ యువవికాసం యూనిట్స్ లను యస్.సి.వర్గీకరణ ప్రకారం అమలుచెస్తామని ప్రభుత్వం ప్రకటించాన్ని, ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపినారు. ల్యాండ్ సర్వేయర్ సెలెక్షన్స్ లలో కూడా యస్.సి. యస్. సి. వర్గీకరణ అమలు చేయాలని కోరినారు. ప్రభుత్వం వెంటనే బ్యాక్ లాంగ్ పోస్టులు విడుదల చేసి,ఆ నియమాకాలలో యస్.సి. వర్గీకరణ అమలుచేయాలని ప్రభుత్వాన్ని కోరి,డిమాండ్ చేసినారు.ఈ కార్యక్రమంలో ఐ.శ్రీను,వి.సుధాకర్,గోపి, కుమార్,నరేష్ తదితరులు పాలుగోన్నారు.


## ప్రతి స్కూల్ బస్సుకు ఫిట్నెస్ తప్పనిసరి



కొత్తగూడెం ఆర్సి మే 20 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. మంగళవారం నాడు జిల్లా రవాణా కార్యాలయంలో వివిధ స్కూల్ బస్సుల డ్రైవర్లకు బస్సు ఫిట్నెస్, రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి డ్రైవర్ వాహనం నడిపే ముందు ఫిట్నెస్ చెక్ చేసిన తర్వాతనే పిల్లలను బస్సులలో ఆహ్వానించాలని, ప్రతి వాహనానికి అటెండెంట్ ఉండాలని, ప్రతి నెల డ్రైవరు తమ ఆరోగ్యం చెక్ అప్ చేసుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదని,చట్ట ప్రకారం నడుచుకోవాలని, స్కూల్ యాజమాన్యాలు, డ్రైవర్లు బాధ్యతగా ఉండాలని కోరారు. ఈ సందర్భంగా స్కూల్ బస్సు పాటించవలసిన నియమాల గురించి కరపత్రాలు విడుదల చేశారు.

## భూక్య భీమా కుటుంబాన్ని పరామర్శించిన.సీపీఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎస్.కె..సాబీర్ పాషా





కొత్తగూడెం ఆర్ సి మే 20 (తెలంగాణ పత్రిక )భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ మండలం, కోమటిపల్లి గ్రామపంచాయతీ, మర్రి తండా వాస్తవ్యులు, సీపీఐ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ మూడ్ గణేష్, మామయ్య భూక్య భీమా, అనారోగ్య కారణంగా చనిపోవడం జరిగింది, వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో సీపీఐ నాయకులు, కార్యకర్తలు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు వారం రోజుల్లో పూర్తి చేస్తాం:తూప్రాన్ ఆర్డిఓ జయచంద్ర రెడ్డి



వెల్దుర్తి, ఏప్రిల్ 20, (తెలంగాణ పత్రిక): ధాన్యం కొనుగోళ్లు వారం రోజుల్లో పూర్తి చేస్తామని తూప్రాన్ ఆర్డిఓ జయచంద్ర రెడ్డి తెలిపారు. వెల్దుర్తి మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు, కొనుగోలు తీరును అడిగి తెలుసుకున్నారు. పలువురు రైస్ మిల్ యజమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. హమాలీలు, లారీల కొరత లేకుండా ధాన్యం కొనుగోలు వేగవంతంగా పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. రైతులకు ఇబ్బంది కలగకుండా దాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బాల లక్ష్మి, సొసైటీ చైర్మన్ అనంత రెడ్డి, డిప్యూటీ ఎమ్మార్వో విజయలక్ష్మి, ఆర్ఐ నర్సింగ్ యాదవ్, భైరవదాస్ తదితరులు పాల్గొన్నారు

## సింధు కళాకారులకు ఆర్థిక సహాయం అందజేసిన తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి



కామారెడ్డి మే 20,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా బీబీపేట మండలం జనగామ గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త తిమ్మయ్య గారి సుభాష్ రెడ్డి ఎస్ ఆర్ ఫౌండేషన్ ద్వారా మంగళవారం సింధు కళాకారుల బృందానికి 11 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు ఏదో ఒక రకంగా పేదలకు సహాయాన్ని అందిస్తూ ఈ ప్రాంతంలోనే ఆదర్శంగా సుభాష్ రెడ్డి నిలుస్తున్నారు సింధు కళాకారుల బృందం మంగళవారం ఆయన ఇంటి వద్ద కలవగా తమ కళా ప్రదర్శనకు కొన్ని సామాగ్రి తీసుకోవాలని తెలుపగా వెంటనే ఆర్థిక సహాయాన్ని అందజేశారు కళాకారులను ప్రోత్సహించాలని యువకులకు ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో ఎస్సార్ ఫౌండేషన్ సభ్యులు సాయిబాబా బాబు కిషన్ రావు సింధు కళాకారులు పాల్గొన్నారు

## భీమదేవరపల్లి మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

భీమదేవరపల్లి మండల ప్రతినిధి: మే 20, (తెలంగాణ పత్రిక) భీమదేవరపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గ్రామ శాఖ అధ్యక్షుడు ఇందిరమ్మ కమిటీ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి మరియు రవాణా బీసీ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గారి సహకారాలతో భీమదేవరపల్లి గ్రామంలో పోలు ఐలయ్య 42000 ముడిదొడ్డి కావేరి 35000 గుండేటి సునీత 13000 గుండేటి వికాస్ 14000 ఈరోజు భీమదేవరపల్లి గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు కాంగ్రెస్ నాయకులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చిట్టెంపెల్లి ఐలయ్య గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపల్లి సదానందం ఇందిరమ్మ కమిటీ మెంబర్లు డబ్బా శంకర్ మాచర్ల సదానందం చాగంటి వెంకటేశ్వర్లు ఎలుక పెల్లి ప్రేమలత మార్పాటి సింధు మారుపాటి శ్రీనివాస్ రెడ్డి మాచర్ల కుమారస్వామి పచునూరి కర్ణాకర్ ఎలుక పెల్లి శ్రీనివాస్ ఎలుక పెల్లి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద స్థలాన్ని పరిశీలించిన మాజీ ఎంపీపీ తుల. శ్రీనివాస్..

తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ–మే 20 :–సోనాల మండల కేంద్రంలో రెంజల్ల. సుదర్శన్, రమణ లకు సంబంధించిన వ్యవసాయ మరియు పశువుల ఇంటికి అగ్నిప్రమాదం జరగడంతో దాదాపు పది లక్షల నష్టం జరిగినట్టు ఎంపీపీ తుల శ్రీనివాస్ సంబంధిత అధికారులతో, అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సహకారంతో ప్రభుత్వం ద్వారా న్యాయం జరిగేలా చూస్తాం అన్నారు. కుటుంబాలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, బోథ్ లేదా సోనాల మండలం కేంద్రాల్లో అగ్నిమాప కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. అగ్ని తర్వాత స్థలానికి అనుకొని ఉన్నటువంటి కాండ్లి అభిలాష్ ఇంటిని కూడా పరిశీలించి ప్రభుత్వం ద్వారా సహాయం అందాల చూస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సోనాల బిఆర్ఎస్ యువ నాయకులు సుధీర్ రెడ్డి, అభిలాష్, సోషల్ మీడియా కన్వీనర్ భీంరావ్ పాటిల్, గ్రామ అధ్యక్షుడు మనేశ్వర్ సోమన్న, నాయకులు చిలుకూరు నరేందర్. పాల్గొన్నారు.



# రైతుల గోస ఎవరికీ పట్టడం లేదు

**- కొనుగోలు కేంద్రాలలో రంగు మారి మొలకెత్తుతున్న వరి ధాన్యం- ట్రాన్స్ పోర్టు కాంట్రాక్ట్ పద్ధతే పెద్ద కుంభకోణం- లారీలు లేకున్నా పైరవీలతో కాంటాక్ట్ పొందారు-నెలలు గడుస్తున్న తరలించని వరి ధాన్యం- బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**



వనపర్తి జిల్లా మే 20 తెలంగాణ పత్రిక: శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో ఆరుగాలం శ్రమించి పండించిన పంట కళ్ళముందే రంగు మారి మొలకెత్తుతుంటే రైతులు పడుతున్న గోస ఎవరికి పట్టడం లేదని బిసి పొలిటికల్ జేఏసీ స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం జిల్లాలోని శ్రీరంగాపురం మండలంలో గల వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి వరి ధాన్యం రాశులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో అధికారులు ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతులు పడుతున్న ఇబ్బందులను కళ్ళు తెరిచి చూడాలని అన్నారు. నెల రోజులకు పైగా కొనుగోలు కేంద్రానికి రైతులు తీసుకొచ్చిన వరి ధాన్యాన్ని తరలించకపోవడం వల్ల ధాన్యం రంగు మారి మొలకెత్తుతుందని అన్నారు. ట్రాన్స్ పోర్టు కాంట్రాక్ట్ పద్ధతిలో లారీలు పంపిణీ చేయడం కోసం అనుమతి పొందిన వ్యక్తులతో నిజంగా లారీలు ఉంటే ఎందుకు ధాన్యం తరలించడం లేదని ప్రశ్నించారు. కేవలం తమకు ఉన్న పలుకుబడితో పైరవీలు చేసి ట్రాన్స్ పోర్టు కాంట్రాక్ట్ పొందడం వల్ల నేడు ఈ పరిస్థితి ఉత్పన్నమవుతుందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. రైతుల దీనస్థితి ఏ పార్టీ నాయకుడికి పట్టడం లేదని, రైతులను కేవలం ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంటున్నారని రైతులు పండించిన ధాన్యం మొలకెత్తుతుంటే ప్రతిపక్ష పార్టీల నాయకులు కళ్ళు మూసుకున్నారా అంటూ ప్రశ్నించారు. మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి జిల్లా అధికార యంత్రాంగంతో చేసిన సమీక్ష సమావేశం కేవలం నీటి మీద బుడగ లాగే మారిందన్నారు. మంత్రి సొంత నియోజకవర్గంలోనే తరుగు పేరుతో రైతులను నిలువు దోపిడీ చేస్తుంటే పట్టించుకునే నాధుడే లేకపోవడం దురదృష్టకరమన్నారు. ఇకనైనా సివిల్ సప్లయ్ అధికారులు మొద్దునిద్ర వీడి రైతులు పడుతున్న గోసను వెంటనే తీర్చాలని, లేదంటే బీసీ పొలిటికల్ జేఏసీ తరఫున రైతులను సమీకరించి ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఏసి రాష్ట్ర కార్యదర్శి వివి గౌడ్ జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్, మండల అధ్యక్షులు ధర్మేంద్ర సాగర్ ప్రధాన కార్యదర్శి అస్కని రమేష్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, రవి నాయుడు, బాలచంద్రయ్య, రవి సాగర్,రాధాకృష్ణ మరియు రైతులు పాల్గొన్నారు

## భాష ,గణిత మౌలిక సామర్థ్యాల సాధన పై నేటినుండి 5 రోజుల పాటు ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు


నిర్మల్ జిల్లా:– ప్రతినిధి మే 20 తెలంగాణ పత్రిక :స్థలం: వద్యాల్ జెడ్ పి ఎస్ ఎస్ లక్ష్మణచందా మండల ,మండల విద్యాధికారి ఆర్ అశోక్ వర్మ ఈ మండల స్థాయి శిక్షణ తరగతులను సందర్శించిన జిల్లా రిసోర్స్ పర్సన్స్ షేక్.ఫాజిల్, ప్రవీణ్ లు పాల్గొని ఆంగ్ల భాషలో ఎదుర్కొంటున్న సమస్యల్ని నివారించేందుకు తగు సలహాలు ,సూచనలు ఇవ్వడంతో పాటు ఉపాధ్యాయులు తరగతి గదులలో విద్యార్థులను సంసిద్ధత చేయాలని కోరడం జరిగింది జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల వద్యాల్ లో మండల స్థాయి ఉపాధ్యాయుల శిక్షణ తరగతులు నేటి శిక్షణ లో భాగంగా ,ఆంగ్ల భాష నేర్చుకోవడంలో పిల్లలకు గల ఇబ్బందులు వాటిని అధిగమించేందుకు తీసుకోవలసిన మెలుకువలు ఆంగ్ల భాష ఉపాధ్యాయుడు ఎలా ఉండాల 1వ, 2వ తరగతుల విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ , ఆంగ్ల భాష విద్యా విధానంలో ఎలా విద్యార్థులను సంసిద్ధం చేయాలో పలు కృత్యాలను ,ఉపాధ్యాయులు స్వయంగా పాఠ్యాంశాలపై పలు కృత్యాలు చేయించడం జరిగింది టీచింగ్ లెర్నింగ్ ప్రాసెస్ సపోర్టింగ్ టీచర్స్ టు బ్రిడ్జ్ గ్యాప్ అని అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు %ూ×% ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను విద్యా బోధనలో ఏకీకృతం చేయడం ఆన్లైన్ ,డిజిటల్ సాధనాల ద్వారా బోధన విధానాలను మెరుగుపరచడం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం, వారిలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం ఉపాధ్యాయులు ఆధునిక బోధన పద్ధతులలో అవలంబించడం, విద్యార్థులలో విమర్శనాత్మకమైన ఆలోచన, సృజనాత్మకమైన నైపుణ్యాలను పెంపొందించడం ఈ శిక్షణ యొక్క ప్రధాన ఉద్దేశం ముఖ్యంగా ఉపాధ్యాయులు పాఠశాలల బలోపేతం, సమగ్ర అభివృద్ధిని సాధించడం కూడా ఈ శిక్షణ కార్యక్రమం లక్ష్యంగా పెట్టుకుంది ఈ శిక్షణ తరగతులను మండల రిసోర్స్ పర్సన్స్ మోహన్, గంగాధర్,అర్చన, తేజ, చంద్రమోహన్, మారుతిల సమక్షంలో 5రోజులపాటు ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడతాయని మండల విద్యాశాఖ అధికారి ఆర్ అశోక్ వర్మ తెలిపారు. కార్యక్రమంలో మండల సుధాకర్ ,మహేందర్, మండల ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి



సంగారెడ్డి మే 20 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి..సంగారెడ్డి జిల్లాలో ఈ నెల 22 నుంచి 28వ తేదీ వరకు జరిగే ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆ శాఖ జిల్లా అధికారి గోవిందరావు తెలిపారు. సంగారెడ్డిలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు మొత్తం 28 పరీక్ష కేంద్రాల్లో 14,000 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు ప్రథమ సంవత్సరం పరీక్ష ఉంటుందని తెలిపారు, మధ్యాహ్నం 2. 30 నుంచి 5:30 వరకు ద్వితీయ సంవత్సరం పరీక్ష ఉంటుందని ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం లాగే పరీక్షలు రాయడం ఉదయం ప్రథమ సంవత్సరం మధ్యాహ్నం ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరుగుతాయని పేర్కొనడం జరిగినది ఇలాంటి అప్పుడు విద్యార్థులందరూ చదువుకొని రావాలని అలాగే సిసి ఫుటేజ్ ద్వారా ప్రశ్న పత్రం తెరవడం జరుగుతుందని ఆయన తెలిపారు. అలాగే ఈ పరీక్షకు 400 నుంచి 500 మంది ఉపాధ్యాయులు స్పెషల్ స్క్వాయిడ్స్ ఉంటారని ఆయన తెలిపారు. జిల్లాలో అధిక శాతం ఉత్తీర్ణశాతం పెంచేందుకు విద్యార్థులు ఒకటి రెండు సబ్జెక్టులు పోయిన వారు మంచిగా చదువుకొని పూర్తిస్థాయిలో హాజరు అయ్యి పర్సంటేజ్ పెంచేందుకు కష్టపడాలని ఆయన తెలిపారు. సండే అని పరీక్ష లేదనుకోవద్దు 25 సండే రోజు కూడా ఎగ్జామ్ ఉంటుందని ఆయన తెలపడం జరిగింది. ఇలాంటి అప్పుడు విద్యార్థులు ఆయా తల్లిదండ్రులు కూడా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అధిక శాతం ఉత్తీర్ణతకు అందరూ సహకరించాలని అలాగే పత్రిక మిత్రులు కూడా సహకరించాలని ఆయన కోరడం జరిగినది.

## భాష ,గణిత మౌలిక సామర్థ్యాల సాధన పై నేటినుండి 5 రోజుల పాటు ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు



నిర్మల్ జిల్లా:– ప్రతినిధిమే 20 తెలంగాణ పత్రిక:స్థలం: వద్యాల్ జెడ్ పి ఎస్ ఎస్ లక్ష్మణచందా మండల ,మండల విద్యాధికారి ఆర్ అశోక్ వర్మ ఈ మండల స్థాయి శిక్షణ తరగతులను సందర్శించిన జిల్లా రిసోర్స్ పర్సన్స్ షేక్.ఫాజిల్, ప్రవీణ్ లు పాల్గొని ఆంగ్ల భాషలో ఎదుర్కొంటున్న సమస్యల్ని నివారించేందుకు తగు సలహాలు ,సూచనలు ఇవ్వడంతో పాటు ఉపాధ్యాయులు తరగతి గదులలో విద్యార్థులను సంసిద్ధత చేయాలని కోరడం జరిగిందిజిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల వద్యాల్ లో మండల స్థాయి ఉపాధ్యాయుల శిక్షణ తరగతులు నేటి శిక్షణ లో భాగంగా ,ఆంగ్ల భాష నేర్చుకోవడంలో పిల్లలకు గల ఇబ్బందులు వాటిని అధిగమించేందుకు తీసుకోవలసిన మెలుకువలు ఆంగ్ల భాష ఉపాధ్యాయుడు ఎలా ఉండాల1వ, 2వ తరగతుల విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ , ఆంగ్ల భాష విద్యా విధానంలో ఎలా విద్యార్థులను సంసిద్ధం చేయాలో పలు కృత్యాలను ,ఉపాధ్యాయులు స్వయంగా పాఠ్యాంశాలపై పలు కృత్యాలు చేయించడం జరిగింది టీచింగ్ లెర్నింగ్ ప్రాసెస్ సపోర్టింగ్ టీచర్స్ టు బ్రిడ్జ్ గ్యాప్ అని అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు ఏఐ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను విద్యా బోధనలో ఏకీకృతం చేయడంఆన్లైన్ ,డిజిటల్ సాధనాల ద్వారా బోధన విధానాలను మెరుగుపరచడం విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం, వారిలో నాయకత్వ లక్షణాలు పెంపొందించడం ఉపాధ్యాయులు ఆధునిక బోధన పద్ధతులలో అవలంబించడం, విద్యార్థులలో విమర్శనాత్మకమైన ఆలోచన, సృజనాత్మకమైన నైపుణ్యాలను పెంపొందించడం ఈ శిక్షణ యొక్క ప్రధాన ఉద్దేశం ముఖ్యంగా ఉపాధ్యాయులు పాఠశాలల బలోపేతం, సమగ్ర అభివృద్ధిని సాధించడం కూడా ఈ శిక్షణ కార్యక్రమం లక్ష్యంగా పెట్టుకుందిఈ శిక్షణ తరగతులను మండల రిసోర్స్ పర్సన్స్ మోహన్, గంగాధర్,అర్చన, తేజ, చంద్రమోహన్, మారుతి ల సమక్షంలో 5రోజులపాటు ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించబడతాయని మండల విద్యాశాఖ అధికారి ఆర్ అశోక్ వర్మ తెలిపారు.కార్యక్రమంలో మండల సీఆర్పీలు లు సుధాకర్ ,మహేందర్, మండల ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి



ఇల్లంతకుంట మే 20 తెలంగాణ పత్రిక ఇల్లంతకుంట మండలం పొత్తూర్ గ్రామంలో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని మంగళవారం రైతులు ధర్నా చేయగా మాజీ జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సిద్ధం వేణు మాట్లాడుతూ ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు సాగడం లేదని, గన్నీ సంచుల కొరత ఉందని, లారీలు సక్రమంగా రావడం లేదన్నారు. ఒకపక్క గాలివాన రాళ్ళ వానలు పడుతున్న సందర్భంలో రైతులు బిక్కుబిక్కు అంటూ కాలం వెళ్లదీసే దుస్థితి వచ్చిందన్నారు .వర్షాలు కురిస్తే ధాన్యం మొలకెత్తే అవకాశం ఉందని,స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ స్పందించి ధాన్యం కొనుగోళు వేగవంతం చేయాలని అన్నారు. లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. మాజీ సర్పంచ్ సిద్ధం శ్రీనివాస్ మాజీ ఎంపీటీసీ పట్నం అశ్విని శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కదురు శేఖర్తు రైతులు చెరుకు రాజు, రోండ్ల నారాయణరెడ్డి, రోండ్ల మల్లారెడ్డి, కొలుపుల రాజయ్య, సిద్ధం నరసయ్య, వడియాల గోవర్ధన్ రెడ్డి, బొంపల్లి సాంబశివరెడ్డి, వడియాల మోహన్ రెడ్డి. శ్రీనివాస్, పోలే శివ, ఒట్టే తిరుపతి, తోడేటి సతీష్, గుంటి నాగార్జున ఒట్టే అజయ్, బండారి అనిల్, గుంటి తిరుమల్, మామిడి శంకర్, శనిగరపు మల్లేశం. గుంటి మధు తదితర రైతులు పాల్గొన్నారు

## బహుజన్ సమాజ్ పార్టీ (బీ ఎస్ పీ) బలోపేతానికే పదవిలో మార్పు



చర్ల మే 20(తెలంగాణ పత్రిక):చర్ల మండల బీ ఎస్ పీ కార్యాలయంలో బహుజన్ సమాజ్ పార్టీ ముఖ్య నాయకుల అత్యవసర సమావేశం మంగళవారం ఏర్పాటు చేసారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బహుజన్ సమాజ్ పార్టీ భద్రాచలం నియోజకవర్గం అధ్యక్షులు కుమ్మరి రాంబాబు హాజరై మాట్లాడుతూ పార్టీ ఉద్యమ అవసరాల రిత్యా చర్ల మండల బీఎస్పీ అధ్యక్షులుగా కొండా చరణ్ న్నీ నియమించడం జరిగిందని, చర్ల మండలాన్ని వచ్చే ఎన్నికల్లో బహుజన సమాజ్ పార్టీ ప్రతిష్టంగా తీసుకుందని, బహుజన్ సమాజ్ పార్టీ చర్లలో గెలిచే అవకాశం ఎక్కువగా ఉందన్నారు. చర్ల మండలంలో పార్టీని మరింత బలం పెంచే రీతిలో చర్ల మండలంలో బీఎస్పి రాజ్యాధికారంలోకి తీసుకురావడం కోసం బీఎస్పీ తీవ్రంగా పని చేస్తుందని, అందులో భాగంగానే జిల్లా నాయకుడుగా ఉన్న కొండా చరణ్ న్ని చర్ల మండలంలో తిరిగి నియమించడం జరిగిందన్నారు. కచ్చితంగా కొండా చరణ్ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందని, పార్టీ నాయకత్వం నిరంతరం ప్రజలకు మరింత అందుబాటులో ఉంటుందని అందుకోసమే ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా బహుజన ప్రజానీకం పార్టీని ఆదరించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో భద్రాచలం నియోజకవర్గ ఇన్చార్జి సామల ప్రవీణ్, భద్రాచలం నియోజకవర్గం కార్యదర్శి చర్ల మండల ఇన్చార్జి చల్లగుండ్ల సతీష్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా కూసుమంచి లో కేక్ కటింగ్ వేడుక





(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మే 20):– ఎన్టీఆర్ అభిమానులు కేక్ కటింగ్.తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు , మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ, నందమూరి తారక రామారావు మనుమడు జూనియర్ ఎన్టీఆర్ జన్మదిన సందర్భంగా పాలేరు నియోజకవర్గం కూసుమంచి గ్రామం లో జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా ఎన్టీఆర్ అభిమానులు అందరూ కలిసి 30 కిలోల కేక్ అలాగే 50 కిలోల పులిహోర పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షుడు అయితగాని నవీన్, అడపా శివమునగంటి, సాయి, అరవ పెల్లి ఉదయ్, నాగరాజు, శ్రీకాంత్, మలాకి, నరేష్, కె వి బి, భాస్కర్, తుళ్లూరు భాస్కరరావు, బానోత్ మధు, కొండ సతీష్, కూసుమంచి మండల జూనియర్ ఎన్టీఆర్ అభిమానులు వందల సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ట్రాక్టర్ బోల్తా..... డ్రైవర్ మృతి

తెలంగాణ పత్రిక–బోథ్ ఆర్సీ– మే 20 :– ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలో ట్రాక్టర్ బోల్తా పడి ఒకరు మృతి చెందారు. ఎస్ ఐ తెలిపిన వివరాలప్రకారం... తలమడుగు మండలంలోని బరంపూర్ గ్రామానికి చెందిన లింగ రెడ్డి అనే వ్యక్తి వద్ద ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేస్తున్న కొలాంగూడ గ్రామానికి చెందిన రవి బరంపూర్ నుంచి పల్లి ( బి) గ్రామానికి వెళుతున్న క్రమంలో అతివేగంగా ప్రయాణించడంతో ట్రాక్టర్ బోల్తా పడి సిడం రవి అనే ట్రాక్టర్ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. అతనితో పాటు ఉన్న మరో వ్యక్తి కి గాయాలు కాగా అతని ఆదిలాబాద్ రిమ్స్ హాస్పిటల్ కు తరలించారు.

